శ్రీహయగ్రీవాయనమః.

శ్రీమద్బొబ్బిలి పురవరనిలయ శ్రీ వేణుగోపాల చరణకమలసేవాసమాసాదిత [illegible] కవిత్వవిద్యావైశారద్యులు.

శ్రీమన్మహారాజరాజశ్రీ శ్రీ రాజా వేంకటశ్వేతాచలపతి రంగారావు బహదర్ మహారాజావారి

మాన్యాశ్రితులనగు

శ్రీమాన్, చిలకమర్తి వేంకటరామానుజాచార్యుల వారిచే రచియింపంబడిన.

వి[illegible]విలాసనాటకము.

అనర్గళగంభీరము రాజాస్థాన కవిశ్రేష్ఠులగు బ్రహ్మశ్రీ మండపాక, పార్వతీశ్వర శాస్త్రులు గారిచే [illegible] స్థానపండితులగు బ్రహ్మశ్రీ [illegible], [illegible] శాస్త్రులు గారిచే పరిష్కరింపబడి, ముద్రింపంబడినది.

 దీనివెల అణా లు.

BOBBILI
SRI RANGARAYA VILASA PRESS.
Printd by K Padmanabha Patnayak. 1889

ప్రకటన.

ఈ గ్రంథము కావలయువారు శ్రీ బొబ్బిలి రాజధానియందలి పాతకోటలో నుండు శ్రీ రంగారాయ విలాస ముద్రాక్షరశాలకు వ్రాసి దీనివెల, రు. ౦-౮-౦ లున్న పోస్టువార్డరు ౦-౧-౦ యున్న పోస్టుద్వారా పంపునెడల పుస్తకములు పంపబడును. ౧౦ పుస్తకములు తీయువారలకు ౧-పుస్తకము ప్రెజంటుగా నివ్వబడును.

—()*()—

శ్రీ విజయవిలాస నాటకమందలి,

వేషముల సంఖ్య.

౧—ద్వారపాలకుడు-
౨—ధర్మరాజు.
౩—అర్జునుడు.
౪—[illegible]
౫—[illegible]
౬—[illegible]
౭—[illegible]
౮—[illegible]
౯—[illegible] ౪ గురు.
౧౦—[illegible] నాగకన్య.
౧౧—[illegible]

౧౨—చెలికత్తెలు, ౪ గురు.
౧౩—చిత్రవాహనుడు.
౧౪—శ్రీకృష్ణమూర్తివారు.
౧౫—మాయాయతీశ్వరుడు.
౧౬—బలరామస్వామి.
౧౭—సుభద్రాదేవి.
౧౮—రుక్మిణీదేవి మొదలగు శ్రీస్వామివారి భార్యలు ౮ గురు.
౧౯—దేవకీదేవి.
౨౦—సేనానాయకులు ౧౦ మంది. మొత్తము ౪౨

గ్రంధకర్త[illegible] విజయవిలాస నాటకోత్పత్తికి
కారణమును తెలియజేసెడు-

రాజసభాపర్వనాంతర్గత సీసమాలిక.

౧


శ్రీమద్రమామానినీ మనోహరధామమగు బొబ్బిలీపురి కధిపుడయిన। ఘనరాయడప్ప రంగారాయనరపతి కాత్మజుడగుచు శ్రీహరిసుభక్తి। పరుడగు స్వేతాద్రిపతి రంగరాయధరాధిపునకు సూనుడగుచుభూమి। నేలుశీతారామకృష్ణ రాయతన రంగారాయప్రభుని కుమారుడగు[illegible] ౧౦

వేంకటశ్వేతాచలపతి రంగారాయరాజవరుఁడు మోదంబు తోడుత మూర్ధాభిషిక్తుఁడై తననీతిచాతురి ధరణిమెఱయ। దీనార్తులుగోలంగ దెలివొందలోకము కవులకుమిగుల సత్కారమబ్బ। విద్వరంబులడంగ వెదకినజారులు గానరాకుండ తస్కరులుదొలగవర్ణ ధర్మాశ్రమవర్తనులగుచును జనులు శ్రీగోపాలచరణకమలయుగళిని భజియింపుచుండగా నాత్మీయపారమార్థికవృత్తిపరత వెలయ।నచ్చటచ్చటధరయందురాజిలు దివ్య దేశముల్వీక్షింపదీక్షబూని। తిరుపతియును వరపురుషోత్తమ క్షేత్రమెన్నంగదగిన రామేశ్వరంబు। కాంచి।శ్రీరంగంబు। కాశీపురంబును। మొదలైన సుక్షేత్రపదములెల్ల। గాంచుచు గంగయు కావేరిమొదలగు। నదులలోని యతిస్నానములొనరి। పితృదేవతలకెల్ల పెనుపండువునొనరి।సుకృతినైయెకీర్తిగాంచుటయెగాక।తనవ్యవహారశక్తత చాలగనుపింప తిరుచుగా చెన్నపట్టణముగనుచు। కొనరాదిగగల్లుఘనులైన దొరలెల్ల తనచాతురికిమెచ్చి తగినబిరుదు।లు ముదంబుతోనిడగ మహాద్యుతిగొంచుమరల నైజపురంబుమాన్యరీతి। వెలయవచ్చుచు నిండు వేడుకతోడనుస్ఫురదాత్మ మందిరంబునకుజేరి। శ్రీమదయోధ్యాపురి। మథురాపురీవరములనుండి శుభంబుమీర। సుత్సవయుతముగ హొయలుడెప్పించితనకోటనొకరసౌధంబునందు। శుభలగ్నమునప్రజల్ జూచి తన్మెచ్చగచెన్నుమీరగ ప్రతిష్ఠించినట్టి శ్రీరామకృష్ణుల చారుకాంచన పాదవనజంబులకు పూజలను దినంబుదప్పక సేయుచు నొప్పుగా పిమ్మట సరసాన్నములను భోజనముసలిపి। సముచితాభరణాంబరముల నుధరియించిహితులు మంత్రులు పురోహితులుశ్రితులు। పండితకవివరుల్ పౌరాణికోత్తముల్ వైణికుల్ నర్తకుల్భరతవిదులు। గాయక పరిహాస కనికాయములు బహు మాదంగికులువంది మాగధులును వేశ్యాంగనలు పరివేష్టించియుండంగ కంచుకుల్ హెచ్చరికలనుదెలపి గొల్వగాతనకొల్వుకూటం


బులోకజోచ్ఛ్రయసూపమ కనకసింహాసనమున। విబుధసంచయ
పరివేష్టితుండగుటను దేవేంద్రుభంగి నుద్దీప్తుడగుచు శ్రీరాజి
తుండయి నారాయణునిబోలిన కుమారుడయి శంభుసామ్య
మూనిసు మనోనువృత్తి కల్పమహీజసముడౌచు రమణీయవా
ణిరమైనస్రష్టబోలి। సత్కళా పూర్ణుడై చంద్రోపమనుగాం
చి సత్యాయుగతికృష్ణ సదృశుడగుచు। ప్రియమలరారంగజేరో
లగంబుండు తరినొక్కనాడు నాధరణివిభుని కనులకానందం
బు గలుగగాం చిత దీయవిభవంబునకు చాల వేడ్కనొంది। మ
త్పోషకుడగు నీమనుజేంద్రుమతుష్టికై గానరూపకమగు గ్రంథ
మొకటి విరచించినట్టిచో వెలయు నామకవిత్వమంచు। మరల
నాగృహంబు జేరి రసవత్తమము శుభప్రదముగా సచ్చరిత్రం
బెద్దియంచు చింతనముసేయు। చుండగానంతలో కౌండిన్య
గోత్రసంభవుడును। శ్రీహరిభక్తియుతుడు సంగీతవిద్యావిశా
రదుండును మదాప్తుండు రాజకటాక్షపూర్ణుడగుచు। వెలగ
కుమ్మరగుంట్ల శ్రీశింగరాచార్య వర్యుడేతెంచినా వజ్జనిలచి
యేమివిశేషము లెరిగింపుమా యననాయూహ దెల్పగా నన్ను
గనుచు వేంకటరామార్యవిఖ్యాత వరచర్యధరణీంద్ర మోద
కృతికవనధుర్య బాలుండవైన నప్పద్మపత్రాక్షుని కరుణచేస
వొంమకవిత్వమైన. మాధుర్యగాంభీర్యమార్దవాదిగుణాళి రా
జిల్లగా మనరాజధాని దీపించు శ్రీవేణుగోపాలతిలకుని తచ్చ
రమూర్తియై దనరుచున్న మనరంగరాయ నామనరేంద్రుని
రునియు నభిధానముల చేత నంకితమ్ముగ నవరస భరితం
బు నరుని చరిత్రంబు నాటకంబుగ నీవొనర్పుమార్య యను
చు నాతండిటు । లానతిచ్చుచు తనయింటికి నేగ నేనెలమిలో
డ। శ్రీహయగ్రీవమూర్తి పదారవిందయుగ్మము భక్తినాడు చి
త్తమునసలిపి। స్వాచార్యు వేదాంతిభట్టార్యముఖ్యులౌ నుత్తరా
చార్యుల నొగిదలంచి। యకలంక రామానుజాచార్య సత్పరాం
కుశదాసయామునగురుల వేడి। శ్రీరామమిశ్రుని శ్రీపుండరీకా

తుఁ శ్రీనాథమునివర్యు శ్రీశఠారి। సూత్రవతీనాథు శుభములొ
సెంగెడు నంబుధిసుతను శ్రీహరిని గొల్చి। శ్రీమహారామాను
జీయభాష్యగ్రంథ కృతపరిచయు నహంకృతిరహితుని। కావ్య
నాటకతర్క ఘనతరాలంకార శాస్త్రవిదుఁడు వైష్ణవరే
ణ్యు। వరగౌతమసగోత్ర వార్ధిపూర్ణశశాంకు సదభివృద్ధి
నిగోరు మహితచరితు। హరిదాస్యలోలు విద్యాగురు శ్రీపెస
పాటి శ్రీవేంకటేశ్వరగురూత్తముని నేకృతజ్ఞతా బుద్ధిచెలంగ
గమరువక నాదు నెమ్మదినితలఁచి। శ్రీరంగరాయ ధాత్రీరమణుని
బోలిన చెలగిబొబ్బిలిపురి వెలసియున్న। శ్రీవేణుగోపాల దేవ
తా చక్రవర్తికి భక్తితోడుతకృతి జెలంగ॥ తే॥గీ॥ నయముమీరం
గ నేతద్విజయవిలాస నాటకగ్రంథరత్నం బొనర్చినాఁడ। సత్పు
రుషులార యిహపరసౌఖ్యములను సకలజనులకు సంతోషజ
నకముగను॥ *

బహుపదసీసము॥ విజయప్రదంబగు విజయవిలాస నాట
కమొనరించి కౌతుకముతోడ వేంకటశ్వేతాద్రి విభురంగరా
య ధరాతలాధిపుచెంత రక్తిగుల్క వినుపింపమోదంబు గ
నుచు నంతటతన దండజెలంగెడు ముండవాక పార్వతీశ్వరక
వి ప్రవరు నైజకటాక్ష పాత్రు సద్విషుల చారిత్రుఁ జూచి। యిదె
ప్రథమకవిత్వమదగాన నేతత్రచితమగు గ్రంథము స్థిరతమీర;బరి
శీలన మొనర్చి పరిశుద్ధిసేయుఁడటంచు నాన్నపచంద్రుఁడానతి
డ గ్రామాదికంబు బహినట్టియులదోష లేశంబులను దూరదృ
ష్టి [illegible] కంధము చక్క జేసినట్టితత్క



శ్రీ రాధాకృష్ణపరబ్రహ్మణే నమః



శా॥ శ్రీరాధాకరపీడనున్ సుముఖనాసీరాది సద్భావసు రున్। గాయత్ర్యాగ్రహ్యాగంగనన్ శుభాంగున్ జాంబూనదాంబరో దయున్। శ్రీరోచిర్వ్రజరాజరాంచి సుమనశ్శ్రేణీ కృతాశాంత రున్। శ్రీవరం తానకాంబకున్ కృపకున్ సేవింతు నశ్రాం తమున్॥

శా॥ శ్రీశస్సేరమునుంచు మా జనసంసేవ్యుంపు బ్రం దారక। వాగ్రీశాభీష్టప్రదంబు కరుణావారాశి యాశ్రా సు। స్ఫీతామోదము తోడ బ్రోచు ముకుందన్ రావు శ్రీవేంక టశ్రేతాద్రిప్రభుసింగరాయ వసుధాసీమంతినీవల్లభున్॥

ఉ॥ ఎవ్వడు నీలవర్ణ్యనను డెవ్వడు సత్తులసీస్రగంచితుం। డెవ్వడు వేణునాదరసుడెవ్వడు బొబ్బిలిపూర్ణికేతనుం। డె

వ్వడు భక్తలోక వశుడెవ్వడు దేవకినోముపంట తా। నవ్వన
జాతనేత్రుడు మహాకృపతో మము బ్రోచుగావుతన్॥

నాటరాగము. (ఝంపెతాళము.)

జయజలదనిభగాత్ర। జయసరోరుహనేత్ర। జయసర్వనుతిపాత్ర। జయపార్థమిత్ర॥*॥ జయమహానిమందార। జయమేరుగిరిధీర। జయసాగరగభీర। జయసద్విహార॥*॥ జయరూపజితమదన। జయకుందనిభరదన। జయబొబ్బిలీసదన। జయపద్మవదన॥*॥ జయరంగరాట్పాల। జయముకురసుకపోల। జయతుంగగుణజాల। జయదయాశీల॥*

పంతువరాళిరాగము ఆదితాళము.

మారాధాకృష్ణునకు మంగళము। మాముగన్నతండ్రికి మంగళము॥ మారాధా॥* వారిదగాత్రునకు। వనజాతనేత్రునకు। మారజనకునకు మంగళము॥ మారాధా॥*మంగళము॥ఇందిరారమణున। కిభరాజవరదునకు। మందరోద్ధారునకు మంగళము॥ మారాధా॥* అహిరాజశయనునకు। నహితభీకరునకు। మహితవిలాసునకు॥ మంగళము॥మారాధా॥*రంగరాయపాలునకు। సంగీతలోలునకు। మంగళాలయునకు॥ మంగళము॥ మారాధాకృష్ణునకు.*

ధన్యాశిరాగము. ఆది.

నిశ్చపను శ్రీగౌతము। వరగోత్రజులునువిద్యా। గురులగు శ్రీవేంకటే। శ్వరులనుతింతున్ * అతిభయభక్తులతో। నలరుచు నామది। సతతమునప్పాచార్య। స్వామిని దలతున్ * ఘనభవము రిహరాంక। కారవివాకరు॥ జననొప్ప శ్రీనాధ। మునినినుతింతున్ * కొంతి సాంపులకును। ఘనసుతుడగు యును। మీరెనయట్టిశౌర। వైరి నుతింతున్॥ * ధరణి శ్రీకేశవార్య। తనయుడై దాసులను। కరుణ నేలినయతి। వరునినుతింతున్॥ * గురుతరవిఘ్నములు। సరగున ప్రంచునటు। శిరముమీరగ సేనా। ధిపునినుతింతున్॥ * వసుధ శ్రీశులకే। పనమున మొలచిన। యసమాన శ్రీవిష్ణుచి। త్తాత్మజనలతున్॥* కరుణ శ్రీరంగభూమి। కాంతునేలుబొబ్బిలి। పురివాసుడగుకరి। వరదునుతింతున్॥*

సంధి॥ అనియిష్టదేవతా ప్రార్థనంబు జేసి। శ్రీబొబ్బిలిపురీ వర నివాసుండగు శ్రీరాధారుక్మిణీ కాంతునకంకితంబుగా నాయొనర్పంబూనిన విజయవిలాస నాటకంబునకు కథాక్రమంబెట్టిదనినా॥ *

సంధి॥ తే॥గీ॥ నైమిశారణ్య వాసులైన మునిజనులు। చకర నైనట్టి నరుకథా సరణిదెల్పు। మనుడుద రహసితాననుండై మనపుడు। రౌమహర్షణి యిట్లనె ప్రేమమీర॥ *

హరిశ్చంద్ర॥ తరలె విశ్వామిత్రుడను దరువు వర్ట్టు.

ఆరభిరాగము. ఆది

ద్వారపాలకు డరుదెంచెను॥ చే॥ తను వేత్రము గొని॥ ద్వార॥ శ్రీరంగభూపాలకునే లెడు శౌరిని మదిలో సతతము దలచుచు॥ ద్వార॥ కేలబిరుదుకడెంబులనమరించి। భుజయుగ్మంబునవజ్రాల భుజకీర్తుల తా ధరియించి। డాలుకత్తి చేబూనుచు మీసము డాంబికముగ వడవేయుచు బిరబి। ద్వార॥ ఱిరుగ ఱిరమున పాగాజుట్టి। తనప మెడను ముక్తిక। హారముల నెదలయు మృదమున బెట్టి। కేరి కేరి నవ్వుచు నెల్లజనుల కేకలు వేయక డనచును॥ వడివడి॥ ద్వారా॥ *

సంధి॥ ఇట్లరుదెంచి సభాజనంబులంజూచి వేత్రహస్తుండేమనుచున్నాడు.

తే॥ గీ॥ పాండురాజ కుమారుండు పరమదేభ। కేసరియు రామచంద్ర సకే సరియగు। ప్రభువు ధర్మసూను డీసభకువచ్చు। గాన పెకు లుమీరు పక్కంగవలదు॥ *

ద్వార॥మాట॥ పాండవాగ్రేసరుండగు ధర్మరాజేంద్రుండు సభకరు బోవుచున్నాడు గాన మీరు కూర్చున్న స్థలములు విడక కేకలు వేయక వేడుకతో జూచుచుండుడు సభికులారా॥ *

సంధి తే॥గీ॥ అంత భీమాది సోదరుల్ చెంతరాగ। నిఖిలభృత్యులు తనచుట్టు నిండికొల్వ। సచివులాప్తులు భండవుల్ సరసనడువ। ధర్మసూనుండు వచ్చెను త్వరన సభకు॥ *

ధర్మరాజు తెర ద్విపద.

శ్రీమత్కనకవర్ణ చిత్రహర్మ్యములు। వామాక్షితాకీర్ణ వర మందిరములు। సౌవర్ణ మణిమయ సౌధపంక్తులును। దేవ

మార్గమునందు దివ్యగోపురములా యుధములశాల లశ్వ
శాలలును। శోయమానంబులు ఘనపతాకలును। కదళీతరూ
జ్వల ఘంటాపథములు। మదగజతురగాది మహితబలంబు।
హాటకాంబుజ కమలాకరంబులును। వాటంబులైనట్టి వర
పుష్పవనములు। క్రీడారచిత హేమగిరివరంబులును। నీడోల్లస
త్పక్షి నికరనాదములు। సతతభూదేవతా సామగానములు। న
తులధక్కా మృదంగాది వాద్యములు। గలిగి శ్రీమద్వ్యాక
కు చెల్లెలనగ నలరునింద్రప్రస్థమను నగరంబు। పాలింపుచో
కనాథుఁడు పాండవరాజుఁడు। చాల వేడుకతోడ స్నానమొనర్చి।
పానకనుకట నూర్ధ్వపుండ్రంబు బెట్టి। యసమాస్త్రి రూపం
బు ననుసరింపుచును। విలసిల్లు వస్త్రముల్ వింతగాఁగట్టి। కళు
కు బంగరు పట్టికను వేడ్కఁ బెట్టి। కనక కిరీటంబు కడువేగ దాల్చి।
ఘనకుండలంబులు కర్ణయుగ్మమున। రంగైన కర్ణపత్రంబులురం
గ। దంగడంబులు బాహుయుగంబున మెరయ। జయవిజయీభవ
జననాథయనుచు। నయమొప్పవంద జనంబులుబొగడ। సిత
చామరంబులు చెలువంబుమీర। నటీవలుపీవవారాంగనలాడ।
తమ్ములు వెంటరాగా శ్రీవిబుధులు। గ్రక్కుచుదీవనల్ ఘనము
గానొసఁగ। మాటికిమాధవు మదిదలంపుచును। ధాటిగాపరి
వత్తు। దనముతాజొచ్చె॥ *

ధర్మరాజు దరువు.

సావేరీరాగము. ఆదితాళము.

వెడలెగధర్మజుఁడు వేడలైసభకు। నయ। మదరపుడమి తనయుఁడు

గుళిడుచువడి॥ వడిగధర్మజుడు॥ కడువేడుక రంగరాయునే లె
డుఘున బొబ్బిలిగోపాలుని దలచుచు॥ వడిగధర్మజుడు॥ రెండు
బింబసి భయగుతనవదనము। సంపుపుండ్రముంచి। నమ్మాల। పం
డుక్రింద పలుపెడు। మాసటముశిర। వంపనధరియించి। చెవుల
ను। కుండనంపు రత్నకుండలంబులు। పొంపుగ వెలయించి। భు
జయుగ। వాలదండముగ నంగదములు గీలించి। సుందరాంగుళీ
యకములనవరించి॥ వడిగ॥ భీమార్జునులు నకులసహదేవులు
ప్రేమవెంటరాయ। నెడనెడ। భూమీసురులాశీర్వాదంబులు ఘూ
రిగిలుల జేయ। జయజయ। శ్రీపతిస్థాణాగుణాయనుచు నువంది। స్తో
మములనుసేయ। ప్రియులతో। కోమలంబులౌకన్న సిగలను। కో
రెలిచ్చినయ్యన నయుసేయ॥ వడిగ॥ ఆతపత్రమొకరాలపట్ట
మొకపతిముదమున బట్ట। సురటుల। చేతబట్టి కంకణములు ఘల్ల
న। చెలులు మట్టుమట్ట। సభ్యనయ। రీతుల దెల్పుచు వారాంగనలు
చెల। రేగుచుకన్పట్ట। వివిధము। హతతభేరీభాంకృతులు సవోం।
ఖావళి భూంకృతులంబరమును ముట్ట॥ వడిగ॥ ధర్మజుడు॥*

సంధి॥ ఇట్లువచ్చి నవరత్నస్థగిత సింహాసనంబు ధర్మరాజేం
ద్రుండందునంతట వేత్రహస్తుండు హెచ్చరించు క్రమంబెట్టిదనిన॥*

ద్వార॥ నిఖిలధరణీవరశ్రేష్ఠ పరిమకుటతటఘటితమణిపటలరు
క్ఛటాచ్ఛాదిత చరణసరసీరుహా॥ పరాకు॥*

ఆశ్రితజనకల్ప భూరుహా పరాకు॥*

హారహీరమరాళపటీరతారనీహారశరద్ధారాధరకాంతివి
స్తార విజయయశస్సంపూరిత దశదిగంతరా పరాకు॥*

ద్రౌపదీ చిత్తసరసీరుహదివాకరా పరాకు॥*

సంధి॥ ఇట్లు వేత్రహస్తుండు పరాకుదెల్పినపిమ్మట ధర్మరా

రేంద్రుండు మంత్రులంగాంచి యేమనుచున్నాఁడు-

కం॥ వేదములందఱు నైనను। కాదనఁదగునట్టి శక్తిగల్గుమ హాత్ముల్। శ్రీదయితార్చిత చిత్తులు భూదేవులు వచ్చినారె పురమునగనిలుపుచ॥ *

మాట॥ ఉదాత్తానుదాత్త స్వరితప్రచయములచే నొప్పువేదంబుల నవ్విధాలనైన। గాదనఁదగునట్టి సామర్థ్యము గల్గి యధీతిబోధాచరణ ప్రచారణములచె వేదముల వెలియు భూదేవులు వచ్చియున్నారు గదా మంత్రులారా॥ *

కం॥ భార్గవరాముని నైనను। దర్పమునిగ్రహమొనర్చక రక్షించెడు వారు। క్షాత్రంబులు సాయుధముగ। సర్వ భూభుజులు నీవు సభనున్నారే॥ *

మాట॥ రాముని యొక్క మారు ధరణీశ్వరుల సరగ యనని పలుకులచే బొడగొని పలుకుచున్నయైన నిరాకరించు ధరావరులు సాయుధులై నా సభకు వెంచినారా॥ *

మంత్రులు॥ అటు వెంచియున్నారు ధర్మరాజేంద్రా॥ *

తే॥ గీ॥ హిమగిరి రత్నాద్రి భూములకేగి హేమ। రత్నరాసులగొంచు విక్రయము జేసి। నిరుపమానధనాఢ్యత నెగడిధనద। నవహసించు వైశ్యుల క్షేమముధమే॥ *

మాట॥ హిమాచల హేమాచలములనుండి విత్తంబు నార్జించి తెచ్చి విక్రయించుచు నమితధనంబుచే ధననాథు నవహసించు వైశ్యులు క్షేమంబుగ నివసించియున్నారు గదా॥ *

మంత్రులు॥ నివసించియున్నారు రాజేంద్రా॥ *

తే॥ గీ॥ భక్తి వెలయంగ బ్రాహ్మణ బాహుజాత। వైశ్యవరులను దప్పక వరుసఁ బూజ। సల్పుచుం దేడుపురి శూద్రజనులు మిగుల। బొదలుచున్నారుగద సదా పుణ్యగతుల॥ *

మంత్రి॥ భయభక్తులుగల్గి బ్రహ్మ క్షత్రియ వైశ్యవరులకు పూజలొనర్చుచు శూద్రజనంబులు క్షేమంబుగనున్నారు గదా,
మంత్రులు॥ క్షేమంబుగ నున్నారు రాజేంద్రా॥ *

సీసపద్యము॥ మాళవమాళయాంధ్ర మగధాదినృపులెల్ల పన్ను పైకము గట్టుచున్నవారె। పౌరపురోహిత బంధువర్గమునకు హితమంత్రి భృత్యసంహతికి శుభమె। దేవాలయావళుల్ దివ్యవైభవముల విలసిల్లునే యాగముల మునులు। సల్పుచు రాక్షసమితి బాధలు లేక పురిదస్యురహితమై బరగుచున్నె। కమలకహ్లార శైవల విమలజలయుతంబులై యొప్పునె తటాకంబు లెపుడు। చంపకాశోకముఖ మహీజాతముఖ్య సూనభరితమే సుందరోద్యానవితతి॥ *

మాట॥ మాళవమాళయాంధ్ర మగధాది దేశంబుల కధికారులగు మహారాజులు పన్ను పైకము గట్టుచున్నారుగదా॥ *
మం॥ పైకము గట్టుచున్నారు రాజేంద్రా॥ *

ధర్మ॥ పౌరులు హితులు పురోహితులు బంధువులు భృత్యజనులు క్షేమంబుగ నున్నారుగదా॥ *

మం॥ క్షేమంబుగనున్నారు ధర్మరాజేంద్రా॥ *

ధర్మ॥ దివ్యవైభవములచే దేవాలయావళులు సర్వంబుగ ప్రకాశించుచున్నవి గదా మంత్రులారా॥ *
మం॥ ప్రకాశించుచున్నవి రాజేంద్రా॥ *
చంపకాశోకముఖ్య వృక్షపరిసూనంబులచే నుద్యానవనంబు లొప్పుచున్నవి గదా॥

ధర్మ॥ కమలకహ్లార శైవల విమలజల పరిపూర్ణంబులై తటాకంబు లొప్పుచున్నవి గదా మంత్రులారా॥ *
మం॥ ఒప్పుచున్నవి మహారాజచంద్రా॥ *

సంధి॥ అనియిట్లు ప్రజలమోసగత్నేమంబుల నరయుమనర్జు నుంగాంచి ధర్మజుండేమనుచున్నాడు- *

ధర్మరాజు ద్విపద.

వినుము ధనంజయ విశదంబుగాను। జనులెల్ల నిత్యంబు సంతసమంద। సభకరుదెంచుచు సరవిదీనులకు। నభయంబులిచ్చుచు నాహాయనంగ। పాలింపవలెనట్లు పాలింపకున్న। చాల మోసముజెందు జననాథుడిలను। దీనికి కథయున్న తెరగుదెల్పెదను। ధేనుదానాసక్తి దీపించునృగుడు। మున్నుగోవొకద్విజముఖ్యునకొసగె। పన్నుగామందకు బరతెంచిగలయు। గనక దానిన తెచ్చి కాశ్యపీధవుడు। మరచూర వేరొకర- నూన్యునకొసగె। నంతట తొలిపారుడల గోవుపాలు। సంతసంబున దీయ జన్యునవచ్చి। యింటగోవును గాన కెంతయువగచి। వెంటనే యాఘాష వెదకి వేసారి। రెండవవారు పరిగ్రహించిన ద్వి। జుండు వాకిట కట్టజూచి కోపించి। చోరుడవీవుభూపురుడవెట్లౌను। వీరీతి నాగోవునేల దొంగిలితి। వనగన్నృగుడుదాన మమరగానిచ్చె। నన్నుమూనమేల ధరాధిపుకడకు। బోసంశయము దీరు బోదమటంచు। భూసురులిద్దరు బోయియాభూమి। పతిదర్శనము లేక బహుదుఃఖమొంది। మితిలేని కోపంబు మీరనారేని। మాసర వెళ్లిపీ యుర్విగన్మనుచు। భూసురుల్ శపియించి పోయిరిగాన। నంతిపురంబున కరిగినేవచ్చు। నంతపర్యంత మీ వసమానభూమి। కాంతనీలియుమీరగా రాజ్యభార। మంతయు గనుచుండు మజ్జనవేడ॥ *

ధర్మ॥ మాట॥ అనుజా నను జేసుకొను దినదినంబును సభకరుదెంచుచు జనంబులు జేయు విన్నపంబుల నాకర్ణింపుచు ప్రత్యక్ష దేవతలగు బ్రాహ్మణోత్తముల నాదరింపుచు నుండకుండెనేని తనదర్శనంబు లేక బ్రాహ్మణశాపంబుచే నూసరవెల్లి రూపంబు దాల్చిన నృగవసుంధరాధిపు చందంబగుగాన నేనంతఃపురంబునకుం బోయి వచ్చుపర్యంత మీవె వైభవంబుగ దినదినంబును సభకరుదెంచుచు బ్రాహ్మణులయెడ మిగుల భక్తివిశ్వాసములు గలిగి నీతిశాస్త్ర ప్రకారంబుగ జనుల పాలింపుచుండు మాఖండలాత్మజా॥ *

అర్జునుడు॥ అటులనే భవదాజ్ఞాప్రకారంబుగా నొనరింపుచున్నాను ధర్మరాజేంద్రా॥ *

సంధి॥ ఇట్లు రాజ్యభారంబర్జునునిపైనుంచి ధర్మజుండంతఃపురంబునకుం బోయిన పిమ్మట సభాసదనంబుననున్నయర్జునుకడకు ద్వారకాపురవరంబుననుండి గదుండను వాడరుదెంచు క్రమంబెట్టిదనిన॥ *

ధన్యాసిరాగము॥ ఆది।

గదుడను యదుకుల సంభవుడర్జునుకడకు వేవచ్చెన్। సదయాంతరంగ ధరేంద్రుని బొగడుచు సంతసిల్లు బొబ్బిలివిహారిగాజ్ఞను॥ గదుడను॥ పరనపతుల్ని నిపుణగాత్రుడు వరకీర్తియుతుండు। కరివరదుండుండెడు ద్వారవతి। పురవరంబు కాపురముగ గలిగిన। గదుడను॥ మెడను తులసిదాపళములు చెలగగ మేన సితాభాంశుకము జీరాడగ। పుడమినడచు

నప్పుడు తనయుడగు బభ్రువాహనుని గాంచి మోహంబడరగ వడివడిగ గదుడనుచు *

గదుడు ఎవరు రాహజారమున.

ద్వా॥ మీ రెవరయా స్వామీ *

గదుడు॥ జనార్దనుని సఖుండు వచ్చియుండెనని జెప్పుము రా॥ ద్వార॥ మంచిదయా. *

ద్వార॥ శ్రీమద్బభ్రువాహన శ్రీ శ్రీ వాసవరసరసీరుహ... నిర్మలభానా... రిపుమదగజ ... రాకు *

అర్జునుడు॥ ఏమిరా సమాచారము ద్వారికా॥

ద్వార॥ ఎవడో జనార్దనుని సఖుండనంచు హజారమ్మున జేరియున్నాడు స్వామీ *

అర్జునుడు॥ మంచిది తోడ్కొనిరమ్ము॥

సంధి॥ వేత్రహస్తుండు జెప్పి పంపగా నేతెంచిన గదుం జూచి గాండీవి యేమనుచున్నాడు॥ *

అర్జునుడు॥ కం॥ ఎవ్వట భవనావాసంబెవ్వడవం దెలియజేయు డార్యుచర్యా। మ్మిక చేమాయింటికి। విచ్చేసిన కతన నేను విమలుడ నైతిన్॥ *

గదుడు॥ కం॥ కాపురము ద్వారకాపుర। మాపురుషోత్తముని సఖుడ నఖిల జనంబుల్। నాపేరు గదుడందురు। భూపా కరుణాలవాల పుణ్యశ్లోక॥ *

మాట॥ నా కాపురంబు ద్వారకాపురంబు గదుండను నామంబు గలవాడ ముకుందుననుజుండ నా... దలా క్ష్మజా॥ *

సంధి॥ అని యిటులబలికిన గదవంగాంచి యర్జునుం డేమనుచున్నాఁడు॥ *

సౌరాష్ట్రరాగము ఆది.

క్షేమముగదయెపుడు॥ రంగ॥ భూమీశునేలెడు బొబ్బిలి కృష్ణునకు॥ క్షేమము॥ శూరవరుండగు సీరికి భూధర। ధీరునన వసుదేవునకారయ॥ క్షేమము॥ బుద్ధిశాలియగు నుద్ధవునకు న నిరుద్ధసాం బులు ప్రద్యుమ్నులిద్దరికి॥ క్షేమము॥ కుక్షినజాండము కుమరుగఁగన్నన। యక్షయుహరిగను నలదేవకికిని॥ క్షేమము॥ అలరుక్మిణి మొదలగు శ్రీకృష్ణుని। లలనామణులకు రాజకన్యలకు॥ క్షేమము॥ భద్రకారుణ్యా సముద్రసుగుణనిధి భద్రయైన మా సుభద్రాంగనకును॥ క్షేమము॥ * —— * —— * ——

గదుఁడు॥ అందరు క్షేమంబుగ నున్నారు పురందరాత్మజా॥ అర్జునుడు॥ మీరిప్పుడు వచ్చిన కార్యంబెద్దియో యొద్దికగా జెప్పుడు॥

గదుఁడు॥ కం॥ వాసవనుత పదసారసు। దాసరసీరుహాద ళాయతాక్షుడు దయనీ। కై సద్వార్తనుబంపెను। భాసురసుయశోవిహార పాపవిదూరా॥ * —*—*—*—*—

సంధి అనుచునయ్యుత్తరంబువివ్వచ్చుని చేతికిచ్చిన నతండం దికొని చదువుమార్గంబెట్లువలెను॥ * —*—*—*—

శ్రీకృష్ణస్వామివారు పంపిన యుత్తరము.

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండ నాయకులును- సనకసనందనాది మునిజన బృందారక వంద్యమాన దివ్యచరణారవిం

దలును దేవకీగర్భ పయఃపారావార రాకాసుధాకరులును-శ్రీమద్ద్వారకానగరాధి నాథులునగు శ్రీమద్వేణుగోపాల దేవతా శేఖరులు ఖండనోద్దండ దోర్దండపరిమండిత మండలీకృత కోదండ నిర్భరతాండవ ప్రకాండ విఖండిత రిపుమండలంబును- ప్రచండఖాండవ వనదహన కృత్యైకతరి సాధ్యసాహాయ్యకరణ ముదితాఖండలానల ప్రదత్తకిరీట కవచకుండల గాండీవాద్యాయుధ విశేషుండును పాండుకుల సంభవుండును స్వయశస్సంపూరితదిఙ్మండలుండును మామేనమామంది యునగు నర్జుననుని చిరాయువుగ నాశీర్వదించి వచించునది యేమనగా- నిచ్చట వైరిభూనాయకానీకానేక పానూసదానోదక పంకీకృతప్రాంగణంబును కుందమందార మాకందవకుళకురువక ప్రముఖవృక్ష ప్రసూనానూన మధుపాన తుందిలేందిందర బృందముఖరీ కృతోద్యాన వనంబును పరిభ్రమత్తిమింగిలాది జలచరకలితా భ్రంకషోత్తుంగ తరంగ సంఘరాజిత పరిఘాయుత పారావారంబును సూర్యాశ్వఘోర ఖుర శాణోపల విమలోజ్జ్వలన్మణిగణ ప్రాంచన్గోపురోపరి శిఖరంబు నగు ద్వారకాపుర వరంబున జేతనసంరక్షణ దీక్షాధురంధరులనై క్షేమంబుగనున్నార మచ్చటననల్పశిల్పకలాకౌశల విశేషకల్పిత భిత్తివిచిత్ర చిత్రశోభిత మందిరంబును రంగన్మంగళ మృదంగ మడ్డుడిండిమ శంఖాదివాద్యనినాద బధిరీకృత దిగంతరంబును రంభాస్తంభ పతాకాదికా కలితోభయ పార్శ్వ మహోఘంటాపథంబునగు నింద్రప్రస్థ పురంబున భవదీయ దిగ్విజయోపార్జిత నిస్తుల ప్రశస్త సమస్తవస్తు సంపన్నతయును ధర్మరాజాది త్వత్సహోదర యోగక్షేమంబు

లు వ్రాయించఁగోరెదము శుభదినంబున సుగుణాన్వితయగు మా సుభద్రను బహుభద్రంబుగ సాలంకృతకన్యాదాన పూర్వకంబుగ పెండ్లి సేయందలంచియున్నారము బలభద్రుండు తనప్రియశిష్యుండైన దుర్యోధనునకుఁ జేయఁదలంచినవాఁడు గావున నత్యంతసాహసించి నకినొల్లండని దోఁచుచున్నది గాన నీవేరికిం దెలియకుండ మాయోపాయంబున దైవతకాద్రికి వచ్చి సన్న్యాసులంబోలి వేషధారణంబు ప్రవృత్తుండవై నీయభీష్టంబు నొనఁగూర్చుకొనుము గాన గ్రహించవలెను* శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

సర్వధారి సం॥ మాఘ శు॥ ౧౦॥ ఇందువారము ****

శ్రీకృష్ణస్వామివారి వ్రాలు

సంధి॥ అనియున్న యుత్తరంబు జదివి సంతోషభరితాంతరంగుండై సుభద్రసౌందర్యాది గుణంబులు దనలోఁ దలంచుచుఁ జూచి గాండీవి యేమనుచున్నాఁడు॥ *॥

అర్జునుఁడు॥ క॥ ద్వారకలో వలసున్నయో। యారులలో రూపయౌవనాఢ్యల చేరన్। మీరు విధూముఖులెందరో। వారలవది యింపుమాఱ్యారిగుణధుర్యా *

నారద॥ ద్వారకాపురివరంబున నుండు నలినాక్షులలో నెల్ల చారుశీలుఁ తగుణ సహజానీకము మించు బోణిక ఇదియుంచి వినఁ గలిగించు గాథ చాలు సుగుణ సంపదయా॥ *

సంధి॥ అనినఁ గడుంకఁ గాండీవితో నేమనుచున్నాఁడు॥ *

కం॥ ఉన్నారనేకసుందరు। లెన్నందగువారలున్న నిభగమనలలో। కన్యాజనసుభద్రిని సన్నుతిసేయుంగ నీశమె ప్రష్టగు నైనన్॥ *

వసా॥ ఎన్నందరుకన్నెలున్నా నాకున్నకన్నెలలో వెన్న
ని చెలి చెలి సుభద్ర నెన్నంగ నాలుగు మోములున్న తామర
చూలికైన వశంబు గాదైన నింతుక వినుపించెద వినుము వాస
వాత్మజా॥—*—*—*—*—*—*—*—*—*

బ్యాగురాగము. ఆది.

విను సుభసంజ పెంపించెద సుభగేయము। కనక సుభద్రచా
యగల కన్యలు లేరయ. విను ॥ ఘన్నగ వంపరు బోలు నె
మ్మోము లేరు। వన్నెమీరు నన్నములవలెను చెక్కు లొప్పవు॥
వినుము॥ సంపద్బ్రదలనేలు సుందరాంగి చదనములు। గం
దయానక కన్నెగలు నరాగసికన్నె బోలు॥ వినుము॥ పలుకుపి
లుకలడీలు పడు జేయు జాలు। గళము శంఖము బోలు చెలి
మోవి కెంపుగా బోలు॥ వినుము॥ కన్నులు చేరలన్న పిరల
ములు। చిన్నసింగము నేలు। కన్నెనడుము లీలు॥ వినుము॥ కరుణ
శ్రీరంగరాము ధరణీంద్ర నకిభయు। పరమ హా శ్రీ బొబ్బిలి। వా
సుదేవ వరానము॥ వినుము॥ * *

సీసమాలిక॥ శ్రీరాము మహు నేసిసింధురాగ క్రీడప సౌరా
ష్ట్ర లలితపంచమము వసంత జి। తోడి భూపాళ హిందోళ యమాభి
యున శ్యాసి భోగి దింతాని ణిమున। శుద్ధసావంతము శో
కవరాళియు। కోకిలారవము రేగుప్తి బౌళి। యాహిరిసావేరి
యానంద భైరవి హరినాలహరి లలితాదిజయి। కన్నడయును
గోపికావసంత ముఖి। గౌళ నాళ గౌళగౌళ గౌరి। కన్నడబం
గాళ కెలకడాన రంగ। చలకంతి సోమరాగము వసంతకుంజు

గుండక్రియభైరవివరాళివిదర్బారుకాపిసైంధవిముఖారి। నాద
రామక్రియనాటకురంజియు నాగవరాళియునాదనాళి। నా
టశృంగారిణినారాయణియుభోగ। రాగవసంతము బ్యాగుర
తిక।కలహంసబలహంస గరుడధ్వనియతాణ రామమనోహరి
రత్నభాను। వరాళివ కేదార వర్గదేశిక గౌళి। పంతుపంతువ
రాళిబాలఘోషి। పూర్వకల్యాణియు। పున్నాగతోడియు। మే
ఘరంజిఖురంజి మేచబౌళి। పూర్ణపంచమము పూర్విశు
ద్ధక్రియ। ఘనసింధు సురసింధు కైకవశులు। భోగవసంతము
భూషావళికవాచు। భోగీశ్వరి భవానిపూర్వగౌళ। కోలాహ
లము భోగలీల మోహనటక్కి। గాంధారిమణిరంగు గానవా
ధి। రాగచూడామణి బేగడమంజుళ। శుద్ధసావేరి జంఝూ
టిశహాన। సురసేన బంగాళసురటు నీలాంబరి కోకిలధ్వని మత్త
కోకిలంబు॥ తే॥గీ॥ నాదిగాగల రాగములలసుభద్ర। మంచివీణ
ధరించి వాయించిమించి। పాడుచున్నను మోదము లుపల్లవిం
చు। గానపద్యము నిటువంటిచానగాన॥ *

వరాట॥ ఇట్టిసౌందర్యంబు నిట్టిగానవిద్యాతిశయంబునంగల
సుభద్రను నీవును నీకాసుభద్రయును దగుదుము గావున శీఘ్రం
బున విచ్చేయుము నేబోయివచ్చెద॥ *

అర్జునుడు॥ మంచిది శీఘ్రంబుగ వచ్చుచున్నానని యుస్ప
చ్చవిల్తుని జనకునితో మనవిసేయుము॥ *

సంధి॥ అని బహుభంగులనయ్యంగనామణింగొని యాడిగ
దుండరిగిన యనంతరంబు తత్సుభద్రాప్రాప్తికై ద్వారకానగ
రంబునకుభద్రాప్రదక్షిణరూపంబుగాబోవనిశ్చయించితత్ప్రదక్షి
ణమెట్లుసిద్ధించునోయనికిరీటివిచారించుచుమార్గంబెటువలెను

శ్రీరాగము. రూపకతాళము.

ఓసర్వేశ్వర యేమివనుర్వి ప్రదక్షిణముజేతు॥ నోసర్వే శ్వర॥ వాసవాదివందిత విద్వ్యాలాస స్వాశ్రితపోషర వనసహ చర మందరధర॥ యోసర్వేశ్వర॥గమఁ నేకవిధముల నెన్ను। సుదతిని వేమరుడలచిన। మదనుమరుగనిలువగనే। రమపదనసు శరములని దె।మఁదనుండార్చునేసె॥ నోసర్వేశ్వర॥ అంగన పెండిలియాటనె। రింగినబలుడొల్లండేలె। రంగున సమకూ ర్చెదవో।రంగక్షితి పతిపాలక।మంగళకర యవినశ్వర॥ యో సర్వేశ్వర॥ *

సంధి॥ ఇట్లజ్జునుండు విచారించు సమయంబున తత్ప ట్టణంబున నారాత్రి బ్రాహ్మణుని ధేనువుంగొంపోవచోరు లు బయలుదేరుక్రమం బెట్టిదనిన॥ *

ధన్యాసిరాగము. ఆదితాళము.

చోరులెల్లదొంగిల బయలుదేరిరప్పుడు। శ్రీరంగరాయు నేలు బొబ్బిలి। శౌరిసీవేభారమనుచు॥ చోరు॥ నీలివస్త్రములనుదా ల్చి।నిండుగమెయినామదంబుబూసి। కాలుచప్పుడుగా నీకకొ ప్పున।చాలగకోడికత్తులుగట్టుచు॥ చోరు॥ కోలలుకన్నపుగోల లునిచ్చెన।జోలి,కత్తెర, కొంకికత్తులున।కేలబూని జాలివహా సి। జాలముసేయక రండు రండనుచును॥ చోరు॥ దిక్కుదిక్కులుజూచుచు నెవ్వరే।తెంతురోయని తుళ్ళిపడుచు।నెక్కు

డదొంగిలి పోదామటంచు। నొక్కెడగుమిగూడి యూహించుచు నేగ॥ చోరు॥ ఇదిగో తిమ్మంబొట్లిల్లు సొచ్చెదము। అదే పేరయ్యాది యాడబోదము। మొదట వాటమైనవారి। సదనము దొంగిలుదమనుచు॥ చోరు॥ *

సంధి॥ ఇటులబయలుదేరి సడిమైనచో సందులదాగుచు నడుగులమెల్లనిడుచు నొకపుడమివేల్పు హేమాముదేనపుంజోరులుగొనిపోయిరంతటనుషఃకాలంబున తన హేమాముదేనవుంగానక చింతాక్రాంతుండై యాబ్రాహ్మణుం డగ్గునుకడకు నరుదెంచుక్రమంబెట్టిదనిన *

భైరవిరాగము. ఆది.

వేగవిప్రుడరుగుదెంచెను ధర్మజునిసభకు॥ వేగ॥ భోగిశయన రంగరాయ। భూమిపాలవరదయనుచు॥ వేగ॥ శిరమున మేలుశాలువ మెరయగ। మెయి నిండభూతి। కరముకాంతు లీనుచుండగ। శిష్యులును తనమ। సరసను పనసలను జదువుగ। రుద్రాక్షమాల। ఉరమునందు వ్రేలుచుండగ। కరుణ బూని నాదుధేను। వరమునిప్పించు వారలెవరో। హరిహరియని కనులనీరు। దొరుగగ పురపురబొక్కుచు॥ వేగవిప్రుడరుగుదెంచెను॥ *

సంధి॥ ఇట్లువచ్చి యప్పారుండు కోటహాజారంబున నుండి మొదవు నెవ్వరపహరించిరోయని దైవమాయని విచారించుచు నాగఱంబెటువలెను॥ *

ఏదుకులకాంభోజి రాగము, చాపు

ఏమి సేయుదు నే నెటుల భరింతును స్వామి శ్రీహరీ। నా। హోమధేనువుగాన కామజనకయో స్వామి శ్రీహరీ॥ * నా పెన్నిధానము నామగోరాజము స్వామిశ్రీహరీ। దాని। నే పాపాత్ముడుగాని యేగనో తెలియదు స్వామి శ్రీహరీ॥ * ఎక్కడజొొత్తు నే నెవరినియాచింతు స్వామి శ్రీహరీ। అది యే। దిక్కున నున్నదియో తెలియదు వార్తయు స్వామిశ్రీహరీ॥ * ప్రేమతోడుత బెంచి పెద్దజేసితిని స్వామిశ్రీహరీ।అదియే। గ్రామములలోదిరిగి గాసి పడుచున్నదియో స్వామిశ్రీహరీ॥ * పిలుగక బిందెనిడ ప్రియమున పాలిచ్చు స్వామి శ్రీహరీ। దాని। వెతకి వెతకి చాల వెతలకలోనైతి స్వామి శ్రీహరీ॥ * మార్గాయాసమున నేమాటికి జీపించునో స్వామి శ్రీ హరీ। అల్ల। స్వర్గవాసులగిడ్డి సరిరాముదానికి స్వామి శ్రీ హరీ॥ * నృపతియేలిక యింత నీతిగనున్నది స్వామిశ్రీహరీ। వేగ। కృపబ్రోవు శ్రీరంగ నృప తిలక రక్షక స్వామిశ్రీహరీ॥ *

అర్జునుని వాక్యము॥ ధర్మమూర్తి పుడమిపరిపాలిం పుచున్న కాలంబున నింతయధర్మము జరుగవచ్చునాయని హజారంబున రోదనంబు సేయువారెవరురా ద్వారపాలకా.

ద్వార॥ ఎవడో యొకబ్రాహ్మణుండు రోదనంబు సేయుచుండెనో స్వామి॥ *

అర్జునుడు॥ త్వరగా తోడ్కొనిరమ్ము ॥ *

ద్వార॥ మంచిది స్వామి॥*

సంధి॥ ఇట్లు ద్వారపాలకుండు సెప్పినపింమిట నే తెంచినబ్రా
హ్మణోత్తముగాంచి పాండవోత్తము డేమనుచున్నాడు॥ *

అర్జునుడు॥ కం॥ వందనమిదె సుగుణవ్రజ। వందనము వి
ధాతృ తేజ వందనముద్విజా। వందనము పుణ్యచరితా। వందన
ము దయాసమేత వరయాగరతా॥ *

మాట॥ ఓ ద్విజకులమండనా నే జేయుచున్న సాష్టాంగ
దండప్రణామంబుల జేకొని యీ నవరత్నఖచితంబగు సింహా
సనంబున గూర్చుండుము॥ *

బ్రాహ్మణుడు॥ దీర్ఘాయుష్యమస్తు, వంశాభివృద్ధిరస్తు, శ్రీ
మద్బొబ్బిలి పురవరావాస శ్రీ శ్రీనివాస కరుణాకటాక్ష
ప్రాప్తిరస్తు- *

అర్జునుడు॥ తే॥ గీ॥ ఉచ్చరించుము స్వామినీవచ్చినపని।
మానుమింకను వగన్నుమానమేల। యెట్టిదైనను నే జేతునిలను
మాకు। గలదె భూసురకార్యముకన్న పెద్ద॥ *

మాట॥ నీవు వచ్చినకార్యము చెచ్చర వాక్రుచ్చుము ద్విజో
త్తమా॥ *

కందార్థము,

ఏమని దెల్పుదు నేనో। భూమీశ్వర హోమవిధిని బో
లుపుగ జేయం। గా మొదవును వాకిటనిడ। నేమయ్యెనొగాన
నైతి। నిక నేమందున్। తెలియదుదాని నెచ్చటగందున్। సక
లాగ్రహారంబులకును నే నేగివె। దకిన దొరకగ లేదే దారిబట్టిన
దియో। యిక నేమందున్। తెలియదుదాని నెచ్చటగందున్॥ *

మాట ॥ నిత్యహోమక్రియార్థమై నాయింటనుండు మొదవు గానరాదయ్యె నెవరపహరించిరో ధర్మరాజేంద్రుం డు పుడమిపరిపాలింపుచుండు కాలంబున నిటుల చోరాతంక ము మొదలైన యధర్మంబులు గలుగవచ్చునా పాండవోత్త మా॥ *

సంధి॥ అనియిట్లు చింతాక్రాంతుడగుచు బలుకుచున్నబ్రా హ్మణోత్తముంగాంచి పాండవోత్తముడోదార్చుచు వినయం బున నేమనుచున్నాడు॥*

పూర్ణచంద్రిక రాగము. ఆది.

ద్విజకుల సత్తమ ధేనువునిచ్చెదను॥ ద్విజకుల॥ అజలోక ముననున్న నంబుధిలోనున్న। భుజబలంబున దాని। బోనీనుది గులొందకుము॥ ద్విజకుల॥ సురలోకముననున్న। సురగనిలయ ముననున్న। ధరణినంతయునరసి।తడయక దానిదెత్తు॥ద్విజకుల॥ శ్రీరావు రంగారాయధా।రుణీంద్రునిబ్రోచు। సారసాక్షు నిపాద।జలజముసాక్షిగ॥ ద్విజకుల॥ *

సంధి ॥ ఇటుల నాతనిబుజ్జగించుచు గ్రూరులగు చోరుల వధించుటను బ్రాహ్మణకార్యధురంధరుండగు కిరీటి తత్తరపా టున ద్రౌపదీయుక్తుడైన ధర్మనందనుండున్న కేళీమందిరంబు నకుంజొచ్చి కోదండాద్యాయుధంబుల గేలంబూనినిమిషమా త్రంబుననచ్చోరులవధించి ధేనువుందెచ్చి బ్రాహ్మణోత్తముం గాంచి యేమనుచున్నాడు॥*

అర్జునుడు॥ కం॥ ధరణీసురోత్తమా నే। సరగున చోరుల వధించి చతురత చేసీ। వర ధేనువు గొనివచ్చితి।నరయుము చేకొమ్ము మానుమాక్రందమికన్।*

బ్రాహ్మణుడు॥ మంచిది రాజోత్తమా నే బోయివచ్చెద నీవు సుఖంబుగ నుండుము॥ *

సంధి॥ ఇట్లు భూసురుండు చనినయనంతరంబ ధర్మనందను కడకున్ జని పురందరినందనుం డేమనుచున్నాడు॥ *

ఆటవెలది॥ బాళిమీరగనీవు ద్రౌపదియు కేళి।మందిరంబున నుండగ మరచినాను। ధనువుగొనుటకు వచ్చితి తప్పగలదు। శిక్షకర్హుడనైతి నీ క్షితినిజాల॥*

మాట॥ నీవు ద్రౌపదీయుక్తుండవై కేళీమందిరంబున నుండవచ్చితి నారదాజ్ఞాప్రకారంబున మనము జేసికొనిన ప్రతిజ్ఞకు భంగము రాగూడదు గావున తద్దోషపహారణార్థము బుధులు చెప్పిన విధివచనప్రకారముగ భూ ప్రదక్షిణము సేయుటకు సెలవసంగుము ధర్మరాజా॥*

ధర్మరాజు ద్విపద-

వినుము సౌనాసీరి వినుపింతు దెలియ। మును భారతీశుండు ముచ్చటదీర।నతివనొనర్చియహల్యయనంగ।సతికి పేరిడదానిసౌందర్యయావ। నాదులవీక్షించియబ్బురంబంది। మోదంబుతో బ్రహ్మముందర జేరి।ఇంద్రాది సురలు మాకిమ్మని వేడ। చంద్రాస్య నేరికీజాలనీభూమి। వేడుకతోడ నేవిధమునన్నైన। నేడుగడియలలో నెవ రేగివత్తురు। డెంతురో వారిదీ తెరవయనంగ।సంతసంబున

శచీజానితా వెల్ల। తేజినెక్కుచుభూమి దిరుగబోవమాని।రాజు గౌతముడాదరహీనునగోవు। నను ప్రదక్షిణమును నయ మొప్ప జేసి।సకలజ్ఞుడైన యాస్రష్టకు మ్రొక్కి। సతినిమ్మనగ సరస్వతి మగండతని। కతిముదంబుననిచ్చె ననువమాన మేల। నారీతినో నరింపు మర్జుననీవు। ధారుణిదిరుగాడ దలపకుమింక । వసుధామరేంద్ర సేవాతత్పరుడవు। బిసరుహేక్షణునకు ప్రియబాంధవుడవు। లోకోపకారంబు రూఢిగా జేయు। నీకుజూడగ వేరునియమంబులేల॥*॥

ధర్మ॥వచ॥ మున్ను వనజాసనుండహల్యయను కన్యకామణిని సృజియింప బృందారకులందరుదాని సౌందర్యమున కబ్బురంబందియరవింద సంభవపదార విందములకు వందనం బాచరించి యీయిందీవరాక్షిని మాకిమ్మటన్న నేమగడియలలో నీ పుడమిని దిరుగాడి వచ్చిన పోఁడికి చేడెనిచ్చెదనని వచియింప బురందరుండానందముతో నుచ్చైశ్శ్రవంబెక్కి భూప్రదక్షిణంబు సేయంబోవనంతలో మునికులతిలకంబగు గౌతముడీనుచున్న గోవునకు ప్రదక్షిణముగా వచ్చి మచ్చకంటి నిమ్మన్న గోప్రదక్షిణము భూప్రదక్షిణముతో సరిబోలు గావున భారతీనాథుండతనికి కన్నియనిచ్చె ననుమానింపకనీవు నటుల జేయు మిదిగాక వసుంధరామర కార్యధురంధరుండ వగునీకు వేరునియమంబులేల సవ్యసాచీ॥ *

హిందుస్థాని కాపీరాగము, ఆది.

సెలవిచ్చి నన్నుబంపుమిల ప్రదక్షిణమునకై॥ సె॥ కలది

వ్యదేశముల। గని వత్సరములో నేరా। గలను సత్కృపచే శుభా
గతికినను దీవించి॥ సెలవిచ్చి॥ ముదమెసగంగ గంగ। మొదలైన
నదులలో। గదసి స్నానము జేతు। గలుషము వీగంగ॥ సెలవిచ్చి॥
వరరావు రంగారాయ వసుధేశు నేలుశౌరి। కరుణచేనన్ను
బ్రోచి। గా వెంటనుండును॥ సెలవిచ్చి॥ *

సంధి॥ ఇటుల బలుక్కుచున్న తమ్ముని పలుక్కుల నాలకించి ధర్మరాజేంద్రుండు మంత్రులంగాంచి యేమనుచున్నాడు॥

కం॥ మనయర్జునునకుఁ గావల। సినపాథేయంబు నెల్ల సిద్ధముం
గామీ। రొనగూర్పుడతనితోడను। జనబంపుడు వేగ మనవిశార
దు నెలమిన్॥ *

మాట॥ యాత్రార్థమై మనయర్జునునకు మార్గోపయోగంబులగు వస్తుజాలంబుల సమకూర్చి యతనితో సహాయముగ నుండ సకలవిద్యావిశారదుండగు మనవిశారదు నియోగింపుడు మంత్రులారా॥ *

మంత్రులు॥ అట్లనే తమ యాజ్ఞాప్రకారము సర్వము సన్నద్ధము సేయుచున్నాము॥ *

సంధి॥ తదనంతరంబున మంత్రులచే నాజ్ఞాపితుండై ధర్మరాజ సన్నిధికి విశారదుండు వచ్చు మార్గం బెటువలెను॥ *

పున్నాగ, తోడి, రాగము, ఆది.

వేగ విశారదుడరుదెంచెన్। వింతగా జనులు జూడ॥ వేగ॥
భోగిశయన రావు రంగరాయ। భూమి పాలవరద కృష్ణహరి
యని॥ వేగ॥ దట్టముగను మెయిభూతిని బూసి తననొసటను

బొట్టిడి పట్టంచుల పుట్టము కటిగట్టి। చుట్టు చేత స్ఫటికమాల ద్రిప్పుచు। పట్టుశాలువ తలగట్టిగ గట్టుచు ॥ వేగ ॥ వెన్నునను దర్భాసనము వెలయ। మణుల కుండలంబులు। చెన్నుగను వీనులజాల మెరయ। క్రన్ననరదంతపు పాదుకలను తన। కాళ్ల వొడగి యతి కౌతుక మొదవగ॥ వేగ విశారదుడరుదెంచెన్ ॥ *

విశారదుడు॥ ఓరీ ద్వారపాలకా॥ *

ద్వార॥ ఎవరయా కూయునది- *

విశార ॥ నన్నెరుగవటరా పానంబు జేసినట్లు దోచుచున్నది, ద్వారపాలకా. *

ద్వార॥ నన్నే నే నెరుంగ నిన్నేరీతి నెరుంగువాడనయా స్వామి. *

విశా॥ ధర్మరాజేంద్రునితో నీ పురోహితుండగు విశారదుండు వచ్చెనని జెప్పుమురా॥*

ద్వార॥చాలుచాలు ధర్మరాజేంద్రుండింత నిరక్షరకుక్షివగు నిన్నెట్లు పురోహితునిగా నొనరించుకొనెనయా॥*

విశా॥అదేమిరా|భ్రష్టా-అట్లాతప్పుకూతలుగూయుచున్నావు॥

ద్వార॥ నీపేరేమన్న విశారదుడనని జెప్పలేదటయా॥ *

విశా॥ ఓరీవిశారద శబ్దంబునకేమి యర్థము జేసి కొంటివిరా॥*

ద్వార॥ విగతాశారదాయస్మాత్సః। విశారదః॥ యస్మాత్। ఎవనివల్లనుండి శారదా-విద్య- విగతా- జారిపోయినదో-సః-వాడు- విశారదః॥అనిపించుకొనుచయా- పొట్టచించినాయక్షరములేనివాడను మాటయా॥*

విశా॥ ఓరీ దుష్టా- పాడగట్టా- అట్లా విశారద శబ్దంబునే

కపార్థంబు సేయవచ్చునటరా॥*

ద్వార॥ మరెట్లాగునయా॥*

విశా॥ వినుము నే జెప్పుచున్నాను॥*

విశా॥ విశేషణ శారదా యస్య-సః॥ విశారదః॥ విశేషేణ విశేషముగాను- శారదావిద్య యస్య-యెవనికో- సః వాడు॥ విశారదః అని చెప్పబడునురా॥*

ద్వార॥ తెలిసె తెలిసె తెలియక నపార్థంబు జెప్పితిని స్వామీ క్షమింపుము॥*

విశా॥ చాల విలంబమాయె ధర్మరాజేంద్రుని యొద్దకు బోయి నీపురోహితుండగు విశారదుండు వచ్చెనని స్పష్టముగా జెప్పుము నీకు బహు సుకృతంబుండును॥*

ద్వార॥ అఖిలరిపు వేదండకంఠీరవా పరాకు॥*

ధర్మ॥ ఏమి సమాచారము దౌవారికా॥*

ద్వార॥ తమపురోహితుండగు విశారదుండు వచ్చెనుస్వామి॥

ధర్మ॥ త్వరగా తోడ్కొని రమ్ము- ద్వారపాలకా॥*

సంధి॥ఇట్లు ధర్మరాజాజ్ఞా ప్రకారంబున వేత్రహస్తుండు చెప్పినపిమ్మట వచ్చిన విశారదుంగాంచి ధర్మరాజేంద్రుండేమనుచున్నాడు॥*

ధర్మ॥ కం॥ వందనమిదె సుగుణవ్రజ। వందనము విధాతృతేజ వందనముద్విజా। వందనము పుణ్యచరితా। వందనము దయాసమేత పరయాగరతా॥

ధర్మ॥ మీరందరు కుశలంబుగ నున్నారా విశారదా॥*

విశా॥ తమకటాక్షంబున కుశలంబుగనున్నారము॥ నన్ను బిలపించిన కార్యము త్వరగా తెలియజేయుము మహారాజా.

ధర్మ॥ కం॥ నాతమ్ముడైన పార్థుఁడు। భూతలమునను౦డు సకలపుణ్యస్థలులం। జూతునని యనుజ్ఞనుగొనె। నీతఁడిక౦దోడు గాఁగనేగుడు మీరల్ *

మాట॥ సకలదివ్యక్షేత్రంబులేమి సకలపుణ్యనదులనేమి చూడవేడుకగలిగి క్రీడిమదనుజ్ఞంగైకొనెగాన వీనితో సహాయంబుగ నేగవలయు విశారద॥ *

విశా॥ మంచిది ధర్మరాజేంద్రా భవదాజ్ఞాప్రకారంబున బోవుచున్నాను॥ *

సంధి॥ ఇట్లు విశారదు నియోగించి ప్రయాణోన్ముఖుండగు నాఖండలాత్మజుంగాంచి ధర్మజుండేమనుచున్నాడు.॥ *

ధర్మ॥ శా॥ ఓన్నాయర్జున నీవు రాకకొరకై యబ్దాంతమున్ చెప్పుడుం గన్నుల్ బెట్టుచునుందు నిక్కముసుమీ గంగాముఖ ప్రోదివ్యాపన్నిర౦బులదోగి క౦చి మొదలౌ సత్క్షేత్రముల్ గాంచి శ్రీమన్నారాయణ భక్తి నేమరక రమ్మా నెమ్మినమ్మంగనన్॥

మాట॥ మంగళాలయంబులగు శ్రీరంగము, కాశీ మొదలగు దివ్యక్షేత్రంబుల సేవించుచు గంగా కావేరులు మొదలగు పుణ్యనదుల నవగాహనంబులు సల్పుచు తత్తీరంబుల భగవదర్పితంబు ననేక భూదానాదిదానంబుల భూసురోత్తములకిచ్చుచు నీవు వచ్చు పర్యంతము సంవత్సరాంతమెప్పుడే గునోయని విచారించుచునుందుగాన బిరానరమ్ము సంక్రందన నందనా॥*

అర్జు॥ అటులనే భవదాజ్ఞను మీరక యెటులనైన బిరానవచ్చుచున్నాను సెలవొసంగుము పోయివచ్చెద ధర్మరాజేంద్రా॥*

సంధి॥ ఇట్లన్నగారిబోలు నన్నగారి యనుజ్ఞంగొని విశారదుండుతోడ రావిజయుండు యాత్రార్థమై బయలుదేరు క్రమంబెట్టిదనిన *

సావేరీరాగము, ఆది.

వేగ వెడలెనల క్రీడి విశారదుఁగూడి ॥వేగ॥ బాగుమీర రంగరాయ ధరణీపాలు నేలు గోపాలునిదలచుచు ॥వేగ॥ పున్నమ చందురు బోలునెమ్మొగమున। తిన్నగ తిరుమణి శ్రీచూర్ణము లిడి। సన్నుతింపదగు మృదులాంబరములు। వెన్నెమీర కటితటమునగట్టుచు ॥వేగ॥ సూటిగానుభుజ కీర్తులనమరిచి। సాటిలేని కుండలములదాల్చి కి। రీటఘటిత రత్నకాంతిపుంజము। మేటిమిన్న వరానికమును సవ్వనతి ॥వేగ॥ రక్తిగులుకపారులు దీవింపుచు। రమ్యశీర్షమున నక్షతలిడగను। భక్తిధర్మభీములకు నుమ్రొక్కుచు। పరమదయను కవలకవుగలింపుచు ॥వేగ॥ బంధుగులు మంత్రిహితపౌరులు భృత్యులు। వందిమాగధులు మొదలగువార। లందరు తననంపకము బెట్టనా। నందమునను పురమును దాటుచు వే॥ వేగ॥

సంధి॥ ఇట్లు మందిరంబు నిర్గమించబోవునెడ యోగ్య శకునంబగుటగాంచి విశారదుంజూచి సవ్యసాచి యేమనుచున్నాడు.

అర్జు॥ తేటగీతి॥ వినువిశారద నావమాట వేడ్కతోడ। పాలగిండులు శిరములబాగుమీర। నుంచిమనమేగ నెదురేగు దెంచినారు। పడతులిద్దరు ఫలమేమొ పల్కుమయ్య ॥*॥

మాట॥ సారసాక్షులిద్దరు క్షీరభాండంబుల శిరంబులనిడి

మనమేగుచుండ నెవ్వరైవచ్చినారేమి ఫలంబుగలదో చక్కగా వక్కాణింపుము విశారద॥*

విశా॥ శ్లో॥ దృశ్యతే యాదృశంవస్తు। తాదృశంవస్తులభ్యతే॥

ఎట్టివస్తు వెవ్వరైన నట్టి పదార్థము లభ్యమౌనని యున్నదిగాన నీకు పయఃపరిపూర్ణంబులైన ఘటంబు లెదురగుటవలన ఘటోపమేయంబులచే నొప్పు నీమంతి నీలలామంబులు లభింపవచ్చునని తోచుచున్నది- ధనంజయా॥*

సంధి॥ ఇట్లు విశారదుండు పలుకు పరిహాసవాక్యంబులకు బృందారకాధీశ నందనుండానందంబు నొందుచు బోవునెడ తత్సమీప గ్రామ నివాసులగు కొందరు భూసురులు కాశీయాత్రకు బయలుదేరు క్రమంబెట్టిదనిన. *

ధన్యాసి రాగము. ఆది.

కాశీయాత్రకు బయలుదేరిరి ఘనభూసురులెల్ల। యీశ్రీపురంగరాయ ధరణీశ। లేశ పాలగోపాలశౌరియని॥కాశీ॥

వీపుల ధర్భాసనములు వెలయగ। వీనులరుద్రాక్షపోగులమరగ। మాపటికెక్కడ రేపటికెక్కడ మనజన్మ లేవ్వరెరుగవలెననుచును॥ కాశీ॥ ఇరవుగ ఝారీలు మొలలగట్టుచు। నింపుగాను భూతిని మెయిబెట్టుచు। బరువడి శిరములకావిధోవతులు పాగాల్ జుట్టుచు పనసలనుడువుచు॥ కాశీ॥యాత్రకుబయలుదేరిరి ఘనభూసురెల్ల॥*

ఇటుల బయలుదేరి బ్రాహ్మణులేగుచుండగా వా

మధ్యంబున వారికొందరు బ్రాహ్మణులు కలుసుకొని వారుపీ రు ప్రసంగించుకొనుమాటలు-

---

కాంభోజి రాగము, ఆది.

ఎక్కడనుండి వచ్చుచున్నా రెచ్చటికేగెదరు। మిక్కిలి సంతోషవరాయె మీకెల్లరకు కుశలమా॥యెక్క-డ॥ గోదావరి స్నానము జేసి। కొనివచ్చినాము॥ మే॥ మీదారి నేవచ్చెదరు మోదముమీరంగ॥యెక్క-డ॥రామేశ్వరమునకుబోవు।భూమీ సురులేరి॥ వా॥ రావూరగముననబోయినారయ హాహాయెంత ధన్యాత్ములో॥ నెక్క-డ॥వరబొబ్బిలి రంగ రాయవరమున సఖు డైన। శ్రీ।కరకంతుడు కాపురమున్న కాశికెవరువచ్చెద॥ రెక్క।

సంధి॥ ఇట్లు ప్రస్తంగింపుచువచ్చిన బ్రాహ్మణులంగూడి కొని విశారదుండు వెంటనంటవివిధవిచిత్ర వేషభాషావిశేష తోష ప్రదంబులగు ననేక జనపదంబులు గడచి ముంగలను త్తుంగ తరంగంబులంబొంగి పారుచున్న గంగానదింగాం చి గాండీవి యేమనివినుతింపుచున్నాడు. *

బిలహరిరాగము, ఆది.

నన్ను బ్రోవవమ్మ వేగమె గంగాభవాని॥ నన్ను॥ పన్నగ నేజేయుపాప। మెన్నుటతగదమ్మ కొమ్మ ॥నన్ను॥ మున్నపర్న మోవలేక। యున్న తేజముగర్భమున। తిన్నగదాల్చికువారు।

గన్నావని విన్నానమ్మ॥నన్ను॥ మించుబోణిరూప మొంది। మే
టిభీష్మసుతునిగ। గాంచినట్టివావియుద। లంచి యాలోచించ
వమ్మ॥నన్ను॥ ఛాటముగశివునిజటా। జూటమున నెలకొని। సాటి
లేకజనపాప। కోటినెల్లమీటుతల్లి ॥నన్ను॥ పొంగుచురంగేం
ద్రునేలు। బొబ్బిలిరథాంగపాణి। మంగళపాదంబులజే। లంగి
బుట్టినట్టితల్లి॥ నన్నుబ్రోవవమ్మ వేగమే॥*

సంధి॥ అనియిట్లు గంగానదింబొగడి కవ్వాడి విశారదుం
చూచి యేమనుచున్నాడు.

ఆనందభైరవిరాగము. ఆది.

స్నానముసేయుదమా। (శ్రీ) । గంగా పానము జేయుదమా॥
మానకశ్రీరంగేంద్రుబోచు(శ్రీ)। మద్బొబ్బిలి పురిహారి దలం
పుచు॥ స్నానము॥ దీనికిసరియైన నదులను గాననేజగాన॥
దీనులైన యాసగరనందనుల దేవలోకగతులను జేసినయది॥
స్నానము॥ *

సంధి॥ ఇటులబలికి గంగానదిని స్నానంబులాచరించి భూ
సురోత్తములకనేక భూదానాది దానంబులనొసంగుచు హ
రికథాశ్రవణంబు సేయుచు గంగాతటినీతటంబున నర్జునుం
డుండుతరి పాతాళంబుననుండి యులూచియను నాగకన్యక
వచ్చుమార్గంబెట్టిదనిన*

ద్విపద. శంకరాభరణము.

శ్రీరమావరపాద చింతనామోద। నీరదనిభవేణి నీరజ పాణి। వదననిర్జితచంద్ర వరగుణసాంద్ర। రదనదండితతార రమణీయహార।శిరికొమరునిదంతి చెంగల్వబంతి। మరునిచేరా చిల్కమరువంపు మొల్క। యగు నాగకన్యక యతివేగముననుఁ। సొగసుగాపన్నీట జొక్కినీరాడి। బలువన్నెగల కుసుంబాచీ రెగట్టి। కులుకుగుబ్బలపైక కొమరొప్పదొడగి। వింతగాసే మంతివిరిసరుల్ జుట్టి। సంతోషమున నాను చంద్రవంకయును। రాగిడి మొదలగు రమ్యభూషలును। బాగుగాధరియించి పడ తికేలీయ। పటుకుచభరమున భామకానాడ। తటుకునవచ్చెన త్తరివేల్కతోడ॥ *

శంకరాభరణము. ఆది.

అరుదెంచెనొయ్యారముగ। సరగుననరుదరికి॥ నరుదెంచె॥ ఉరగ రాజకన్యకోత్తమ యగునులూచి॥ యరు॥ అసమాన రూపవతులననొప్పునయ్యప్స। రసమైనదానిసరి రారనబరగున ది॥ యరు॥ వలపుదాచగలేకవలరాజుసాయక। ములకోర్వక నరుపైమోహముతోడగూడి॥ యరు॥ నిరతమురంగరాయధ రణీశు నేలుకరివరదు నిపదముల। స్మరియింపుచు నవ్యోడ॥ న

సంధి॥ ఇటులవచ్చి యామినీవిటకుల శేఖరుండగు నకిరీటి నేరికిందెలియరాకుండ నిజమాయాబలంబున దోటూ నిచని నిజాంగణంబున నిల్పిన॥ *

కం॥ అచ్చెలి నచ్చటగనుగొని। యచ్చెరువందుచును విమ
శుడై యొడలెల్లన్। విచ్చలవిడిఁ పులకింపగ। నచ్చతురుడు బ
లెెఁ సుమధు రాలాపములన్॥*—*—*—*—*—*

అర్జునుడు। తే॥ గీ॥ ఎవరిదానవు నీనామమేమి యిటుల।
నొంటిగా నేరినంటక నుండుటేమి। చెపుము నీచర్య మిగుల
విచిత్రమయ్యె। చాననినుబోలు చెలినేజగానగాన॥*—*—

మాట॥ నీవృత్తాంతమును జెప్పుము వినగోరుచున్నాడనో
యన్నులమిన్నా॥*—*—*—*—*—*—*—*

ఉలూచి॥ మాట॥ మొదట నావిన్నపంబును పిదప నావృ
త్తాంతంబును వినుము- ధనంజయా॥*—*—*—*—

ఉలూచి॥ ఉ॥ చక్కని భూమియందు సరసంబగు చా
రుగభీరవాపిలో। నెక్కని యాకులేకయ వినీలమృణాళము
గల్గి యాకొసఁ। దక్కుచుబుట్టినట్టి యిరుతామర మొగ్గలు
కానుకఁదెచ్చితిం। మక్కువ కేలనందికొనుమా పురుహూతకు
మార మేలగున్॥—*—*—*—*—*—*—*—

మాట॥ శ్లో॥రిక్తహస్తేన నోపేయాద్రాజానం దైవతం
గురుమ్॥ రాజుదరికిని దేవునిసన్నిధికి గురునిసమీపమునకుబో
వునపుడు రిక్తహస్తములతో బోగూడదని యున్నదిగావున వి
చిత్రధాత్రీతలంబుననున్న రసప్రసన్నంబగు ననఘుఁదీర్ఘి
కాంతరాళంబున పత్ర రహితంబై యేకనాళంబున బుట్టిన
కమల కుట్మల యుగళంబు రాజకుమారుండవగు నీకు కానుక
గా దెచ్చితి నీచే ధరించి నామనోరథంబు నెరవేర్పుమో ధ
నంజయా॥*—*—*—*—*—*—

సంధి॥ ఇట్లాడుచున్న నాప్రౌఢ వాక్కుల కద్భుతంబం

దుడు రాజనందనుండిందుముఖిజూచి యేమనుచున్నాడు.॥*

నాగకన్యకార్జునుల సంవాదము.

జంజూటి రాగము, చాపు.

అర్జు॥ బాలా నీవెవరిదానవే॥ నన్ను॥ లీలనింధులకు నీవేల దెచ్చితివే॥ బాలా॥*

ఉ॥ సామీ నేనురగకన్యనురా॥ నీ॥ హైమదిగలిగి యీవగిద దెచ్చితిరా॥ సామి॥*

అ॥ రామరో నీనామమేమె॥ యో॥ సామజయానయీ జగతిపేరేమే॥ రామ॥*

ఉ॥ నా పేరులూచి యందురు॥యోమ॥ హిమాలఫణిలో కమిదియటందురు॥ నా॥*

అ॥ సుందరినాస్థానమందు॥ నన్ను॥ పొందుగనిడునిన్నుపు ణ్యంబుజెందు॥ సుంద॥*

ఉ॥ సుందర యిటుబలుకదగున॥ నీ॥ యందముగని మోహామందితిగాన॥ సుంద॥*

అ॥ మానినినైభామిని దిరుగు॥ నన్ను॥ చానరోయిట్లన జనదు నీవు మగు॥ మాని॥*

ఉ॥ చాలురసియమంబులికను॥ న॥ న్నేలుము మరుకేళినెలమితోడుతను॥ చాలు॥*

అ॥ పరకాంతరతిథగునటవే॥ మున॥ ఖిరువుర మెనయవిహితమందురటవె॥ పర॥

ఉ॥ శ్రీరంగవిభునయము॥వేలు॥ శౌరిపాదములాన చ
నదు మోహాము॥శ్రీరంగ॥*

అ॥ తే॥గీ॥ కాముకుండను నేగాను కాంతవినుము। పుణ్యభూ
ములదిరుగాడబోవుచుంటి। తోడవచ్చినభూసురు లేద బోయె।
ననుచునుందురుననుదోడుకొనుచుపొమ్ము॥*

సంధి॥అనిన సవ్యసాచింజూచి యులూచియేమనుచున్నది.

చ॥ తెలిసెవసుంధరా రమణ తేటగద్రౌపదిగూర్చియున్న
వీ। రలుసమయంబొనర్చుట ధరాసుర కార్యముజేయబూనిసీ।
వలపవనాత్మజాగ్రజు గృహాంతరమందలి విల్లుదెచ్చితత్ఫలు
షముబాపనీ కరణిధారుణిదిర్గుచుంట ఫల్గుణా॥*

మాట॥ నారదుండు సుందోపసుందుల కథాసరణింజెప్పి
నపిమ్మట మీరలు ద్రౌపదింగూర్చి జేసిన సమయంబునకు భంగ
మువచ్చునట్లుగా భూసురుని కార్యంబునకై ధర్మజుండున్న
కేళీమందిరంబునకుంబోయినది హేతువుగా యాత్రసేయవ
చ్చుట యెఱుంగుదున్నైన నా మనోరథంబు నీడేర్పఁకున్న నో
ర్వంజాలబలారినందనా॥*

ఉలూచి, హిందుస్థానీ కాఫీ, రాగము ఏక

తాళజాలరా కిరీటి। జాలినొందవేరమేటి॥ తాళ॥ పలుకో
రనన్నిపాటి। యేరిరభువినీతోపాటి॥ తాళ। నీమనోహరరూప।
మే మోహానాంగిజూచి। కామించకుండు నయ్యో కాఠిన్యమేల
సవ్యసాచి॥ తాళ॥ మదనుని చక్కదనంబున। బొదలునిన్నుగ
దియనుంటి। పెదవితేనెలానముదము। గదురసదయ।హృదయ

రమ్మా॥ తా॥ వాసిగశ్రీరంగరాయ వరదుడైన బొబ్బిలిపుర। వాసుదేవుడాన కుసుమ। బాణుబాణముల వేడికి॥ తా॥ *

సంధి॥ ఇటులబలుకుచున్న యులూచింజూచి సవ్యసాచి యేమనుచున్నాడు॥*

అ॥ కందము॥ పరనారీసంగమమిహ। పరసుఖములజెరచు కీర్తిభంజకమనుచున్ నిరతము వేదము మొరనిడ। సరసీరుహ నేత్రయిట్టి చపలతదగునే॥*

మాట॥ పరనారీసంగమంబునంబాతకంబు శిద్ధించునని వేదంబులు బలుకుచుండ ససత్యంబగునా నన్నింతమోమోటం జేలబెట్టెదవింక నీమాటలు కట్టిపెట్టుము చిలువరాపట్టి॥*

ఉ॥ ఈలాటి విరసవాక్యంబులు బలుకుట పాడిగాదు రా సరసాగ్రగణ్య॥*

కందార్థము.

పలరజాలముజేసెద। వేలరనినుజూచి వలచియిటవచ్చితినే గోలనువిడనాడకువిరి। గోలనువడిబూని మరుడు కోయనజొచ్చెన్। నీసైతమి। బాయకహెచ్చెన్। నీయధరామృతమిచు కున్న నోమిఁ- సేయగలనా నీకు న్యాయమూనా మరుడు కోయనజొచ్చెన్॥ *

కందార్థము.

నమ్మితిరా నీకిదెమే। నమ్మితిరా మరుని కేళి ననురాగమునం గొమ్మారమ్మని ననుచే। కొమ్మా నేరమ్మువెన్నకురగిరిధీరా-స్మర కోటిసుందర నమ్మితిరా॥ అరమరలేలన। స్మరునిబారిదోలియ। కురనీమదినిదయ। గొనుము కఠినతబూన। కురగిరిధీరా॥ *

కందార్థము.

రాదానీదయననుగన। రాదా పెరదానగాను రాజమణీనీ-
మీదనుతమిగలదికనీ। మీదను నేతాళజాల మృదుపదయుగళా-
కుందబృంద॥ రదకంబుగళా। పదనగు శరముల మదను డెదను
గుర్తైనా। పెకవి తేనెయలాన గదియరమ్మిమ్మెయి॥ మృదుపదయు
గళా॥*

కందార్థము.

మనుదుర్పదుర్పద పుత్రికై నెమ్మనమలరన సాధ్యయంత్రమ
త్స్యంబును గొట్టిన కరణిమదన కేతన। మనుయంత్రపు మత్స్య
మిప్పుడదలించగదే। ద్వితీయగ బొదలించగదే। మదిమీర చేకొ
నుము మన్న చేగనుము। మదనానురూప శ్రీమహనీయ రూప॥
యదలించగదే॥*

అ॥ ద్వితీయగా నేలు మనుచుబలుక్కుచున్నావు నీభావంబే
మికాంతామణీ -*

ఉలూచి- పత్నీపాణి గృహీతీచ ద్వితీయాసహధర్మిణీ।
యను నిఘంటువుచే ద్వితీయయనగా భార్య గనుక యంత్రమ
త్స్యమును బడనేసి ద్రౌపది నేలిన విధంబున మరునియంత్రమ
త్స్యమును బడనేసి నన్నేలుకొనుము మనోహరా॥*

ఉ॥ తే॥గీ॥ మరుని బారికి వెరచినింశరణమంటి। మదనుపది
యవదశ నాకు మాన్పదగదే॥ పాణిదానంబుకన్న నీక్షోణిన
రయ। దానమున్నదే శుభకీర్తి ధన్యమూర్తి॥*

దేశీయ తోడి రాగము. ఆది.

పలరయింతచల మేలగనాసామి॥ మేలర॥ పూలవిల్తునిబా

రికేలదో చెదవిక॥ నేలర॥ దేహామునీసొమ్మా। తియ్యవిలాసని కేళి। నాహాయనంగను। బాహాబాహిని పెనగి॥ యేలర॥ చెకిలివాతెర। శిరముకంఠముకనులు। పాకిలిముద్దిడుచు పువ్విల్తుకేళిలోన॥ న్నేలర॥ ధరరంగరాయభూమి। ధవునేలు శ్రీబొబ్బిలి। పురవేణుగోపాలుని। మరదిసుగుణవిధి॥ యేలరయింతచల మేలర నాసామి॥*

జంఝూటి రాగము. ఆది.

న్యాయముగాదురాననువిడనాడకురా॥ న్యాయము॥ నీయానవాదతమి। నిలుపలేనురాసామి॥ న్యాయము॥ తుంటవిలానివిరి। తూపులకోర్వకనీ। జంటగోరినదాన। సద్గుణనిధా॥ న్యాయముగాదుర॥ మున్నుయంత్రమత్స్య। మునుగొట్టియాదుప్రిపద। కన్నెనుకొన్ననిన్ను గలయగోరుచునుంటి॥ న్యాయ॥ వయసునీపాలుసేయవాంఛచేనిన్నుడాయ। దయజూడకున్ననెవరి। దాననౌదురా హరిహరి॥ న్యాయ॥ అన్యకాంతనేనను ననుమాననమేలర। కన్యనురానమ్మ। గాలేవదేమిరా॥ న్యాయ। ధరణి శ్రీరంగారాయ। వరముడౌబొబ్బిలి। పురవాసుడైనశ్రీ। హరిమఱదీవినవిది॥ న్యాయముగాదురా॥

ఉలూ॥ ఉ॥ మన్ననసేయవేమి యభిమానమునాపయినుంచవేమినన్। గన్నులజూడవేమి యిక కౌగిటజేర్చవదేమి చెక్కులన్। సన్నపుగోటగీటకిటుజాలముచేసెదవేమి మోమునం। బన్నమరేవెలుంగు సరిబోలిన మోముగదించవేమిరా॥*

మాట॥ పరస్త్రీలయందు నీమనమెటుల ప్రవర్తిల్లుచున్న

దిరెహో గనుగొనుట్టైన్త్రై. పరవనితవలె ప్రసంగింపుచుంటి నింతి యాకాని యన్యనిశార్యంగాను కన్యనేయగునునిది ॥ జన్మగన మ్మును శతమన్యనందనా॥ *

అ॥ ఓ నాగసుందరీ॥* ఉలూచి॥ ఏమిహోరందరీ॥*

అ॥ తే॥ గీ॥ అహికులంబున బుట్టితివబలనీవు। మనుజకుల మునబుట్టితిమగువనేను। లాతిజాతినిగూడగనీతియగునె। కొమ్మ యిటువంటి కోర్కెలుగోరదగునే॥*

మాట॥ కన్యవౌదువుగాని యన్యజాతితో ప్రవర్తింపదగదుపోపోమ్మాకొమ్మా॥*

ఉ॥ ఓ సవ్యసాచి॥* అ॥ ఏమియులూచీ॥*

ఉ॥ మనకొక సంబంధము గలదు విన్నవింపుచున్నాను వినుము॥

అ॥ వినుచుము వినుచున్నాడను॥*

సీ॥ కృష్ణాహ్వయుడవీవు కృపభూనిరతులలో కృష్ణా వేణిని నన్ను నేలవలదే॥ హరివిక్రమము గల్గియలరునీవికవేగ। హరిమ ధ్యనైననన్నంటవలదే। గజతుండ సన్నిభభుజములు గలనీవు గజకుంభకుచను నన్గలయవలదే। శీతాంశువరకులజాతుండవ గునీవు శీతాంశుముఖినినన్ జెందవలదె॥ తే॥గీ॥ యెన్నివిధము లచేనైన మున్నెమనకు నున్నసంబంధమునజేసినిన్నుకోర్కె నిన్నివిధముల బతిమాలుచున్నదాన। వన్నెమీరంగనన్నేలు వర శుభాంగ॥*

మాట॥ ఓయి కిరీటీనీవు కృష్ణాహ్వయుడవు। నేనుకృష్ణవే ణిని। నీవుహరివిక్రముడవు। నేనుహరిమధ్యను। నీవుగజతుండస న్నిభభుజుడవు। నేనుగజకుంభకుచను। నీవు శీతాంశువంశ జా తుండవు। నేను శీతాంశుముఖిని। గాన పెరదానగాను। మనల

కు బంధుత్వము మున్నేకలసియున్నది। యిదిగాక యన్యజాతి తో మున్ను ప్రవర్తించిన వారల వినుచు చున్నాను వినుము పాండురాజకుమారా॥*—*—*—*—*—*—

ముఖారి రాగము, రూపకము.

ఈ మోహమేటున్నైతు। నింతపంత మేల। భూమినిరంగేం ద్రినేలు బొబ్బిలి శ్రీహరిసాక్షిగ॥ నీమోహ॥ సీతాలలనాధి పాత్మజాత్ముండగుకుశరాజు॥ప్రీతినివరాకుముద్వతిని పెండ్లియాడలేదేనాసామి॥ యీమోహ॥ ధర్మానుజవిను తొల్లి। ధరణీశుడు పురుకుత్సుడు। నర్మదవరియింపలేదె। న్యాయమెననువిడనాడుట॥ యీమోహ॥ అలిగమును శంతనుభూ। పాలుండలగంగనేనని। తేలలేదెమరుకేళిన। దేలనో నీమనసొప్ప। దీ మోహమేటున్నైతును।*

మాట॥ శ్రీరామచంద్రుని కుమారుండగు కుశరాజు మాను మద్వతింబెండ్లియాడలేదా। పురుకుత్సుండను మహారాజు నర్మదను వరియించలేదా। శంతనుచక్రవర్తి గంగనుగూడలేదా। వారు విజాతీయులుగారా। నాపైనీకరుణరాకయుండుటమేరా। సునాసీరకుమారా॥*

సంధి॥ ఇటులబలుకుచున్న యులూపింజూచి సవ్యసాచి యేమనుచున్నాడు- *—*—*

జంఝూటి, ఆది.

బాలరో చాలునిటు విరాళిఁబొందనేలనే। బాల॥ లీలకిటు బలుకు-మాటలేల నిజంబనికొంటివి॥ బాల॥ కన్నెరో నాకు మనోకింత। కఠినత లేదనుచు నే। నెన్నివాసమైన జేతు। నింపుగ నన్నేలుకొనుము ॥బాలరో॥ అతివ నే వ్రతమటంచు। నాఁడిత్తి నింతె గాని। యతులిత రూపంబుఁజూచి। రతులకు బొరకుండు టెటులు। బాలరో। రమణిరో శ్రీబొబ్బిలిపుర। రంగరాయవర మైన- కమలనయనుకరుణను సం। ఘటనమాయె జాలమేల బాలరో॥*

సంధి ద్విపద.

అనుచు మాటల చేత నలరఁజేయుచును। కనకాంగిరో నేను కగ నేలనికను। మనకు పెండిలి గరిమంబున జేయ। నెనలేనిమరు పురోహితునిగా జేసి। కొనసత్యముంచితి కోమ వేడియనుచు। వనితహస్తముఁబట్టి వాంఛలుప్పొంగ। శయ్యకు దీయగా చక్ర-వర్తి కొప్పు। పయ్యెదయును నీవిబంధంబుజార। కోరికతో చెలిమచ ములంటుచును। సారెసారెకు మోవి చక్క గ్రోలుచును। మా రకేళిని దేల మగువకునపుడు। ధీరుడౌ కొమరుండు తేజరిల్లు చును। బొడమిన సుతునికి పాలుపుమీరంగ। నడరియిలావంతుడ న పేరుబెట్టె॥*

సంధి॥ ఇట్లు తనకుబుట్టిన ముద్దుపట్టికి నిలావంతుఁడని పే రుబెట్టి గట్టులచట్టుపలగొట్టినజగజెట్టి పట్టెపుట్టపట్టురా పట్టిం చింది ఘోషమనుచున్నాడు॥*

శా॥ నారీరత్నమ నేడుజాలమయి నన్నాభృత్యవర్గంబులుం। బౌరుల్ తైర్థికులెల్ల నేమనిమదిన్ భావింతురో కాన నే। చేరంబోయెద వారిదండకికనో సీమంతినీపిమ్మటన్। మారుం బోలిన పుత్రుతోడనిను పేర్మిన్వేగరప్పించెదన్॥*

మాట॥ భృత్యులు మొదలగువారు నే నెచ్చటం గనుపడక యున్న దమభావంబున నేమిభావింతురో కాన వారింజేరం బోయి ధారుణీతలంబున గలుగు శ్రీరంగాది మహాక్షేత్రం బులదర్శించి నాపురంబు బ్రవేశించిన పిమ్మట మారుంబోలిన నీ కుమారుతోడ నిను రప్పింపగలనుగాన తైర్థికులుండుగం గాతటినీతటంబున నన్ను విడువుము నాగకన్యకామణీ॥*

సంధి॥ అని పలికిన నయ్యర్జునుండన మాయాబలంబున జనుమొనలంట గౌగలించి యెత్తికొనుచు చిలువవాల్గంటి గంగాతటినీతటంబున విడిచిచనియె నంతట విశారదుం గూడుకొని తైర్థికులెల్ల వెంటవచ్చుచుండ హిమగిరిందర్శించి యగస్త్యవటవృక్షంబు గనుంగొని హిరణ్యబిందు తీర్థంబున గృతస్నానుండై నైమిశారణ్యాది వనంబులంజూచుచు బార్వతీకాన్తుండుండెడి కాశీనగరంబుంగాంచి కౌంతేయుండు తన్మాహాత్మ్యంబు బొగడు మార్గంబెటువలెను॥*

తోడి రాగము. రూపక తాళము.

మహిమ బొగడశక్యమానె। యహిభూషణుడుండు॥

కాశీ॥ మహిమ॥ జననాదికభయహరము। సకలైహికసుఖప్రదము। సనకాదిముని వినుతము। చండాలున్కైనను నాఖం

డలపదమిడవోడగును॥ మహిమ ॥ పిత్రాదిహానసకరుడు। మిత్రి
ద్రోహపరుండీ। క్షేత్రంబున మృతిపొందిన। గోత్రశరాసను
పురికినిబాత్రుండనబడుధాత్రిని॥ మహిమ॥రంగారాయధరిత్రీ
రమణార్చితుడగు బొబ్బిలి। మంగళ గుణగోపాలక। పుంగవు
సఖుడగు వృషభతు। రంగుండుండెడు పురమిది॥ మ ॥ *

సం॥ ఇట్లు కాశీనగర మహాత్మ్యంబభివర్ణించి తన్నగరం
బుననున్న యన్నపూర్ణా విశాలాక్షీనాథుండగు కాశీ విశ్వ
నాథుందర్శించి యేమని స్తోత్రంబు సేయుచున్నాడు॥*

ఎదుకులకాంభోజి రాగము, ఆది.

సేవకుడనను బో్రిపుము గంగాధర। కాశీవిశ్వేశ్వర॥సేవ॥
రాపుకుల రంగరాడ్వరదవసు। దేవకుమార సఖాశంకరశ॥
సేవకుడ॥ సాంబసదాశివయింతజాలము సేయుటవీలా। శం
భోమహాదేవ రారా చంద్రశేఖరా॥ అంబికా హృత్పంకజా
హంస్రా మంగళాకర। లంబోదరజనకనన్నులాలించి కృప
జూడవయ్య॥ సేవకుడ ॥ సనకసనందనాదిముని జనవినుతనావి
నుతులనికగొనికరుణించుమీ। నినునేనమ్మితి గనుక వరములిమ్ము
ఘనరజతగిరిని కేతనసజ్జనావన॥ సేవకుడ॥ కుండలిమండితభు
జా।కుండదండితమత్తవే। దండహాటకాద్రికో। దండనీమ। దం
డజేరి యువే వేయుదండము లిడుచునుంటి భండన వసుధాం
గణఖండితరిపు మండలనీ॥ సేవకుడ॥*

సంధి॥ తదనంతరంబయచట నుచితకృత్యంబులనొనరించి
పురుషోత్తమ క్షేత్రంబునకేగి జగన్నాథుందర్శించి యేమని
స్తోత్రంబు సేయుచున్నాడు॥*

పంతువరాళి, ఆది.

నిన్నేమది నమ్మినానయ్య। శ్రీజగన్నాథా॥ నిన్నే॥ పన్నగభూషణుడు భారతీకాంతుడును। సన్నుతింపుచున్న పదసారసములుగల॥ నిన్నే। పతితపావనబిరుదము। భద్రముగ దాల్చిన నీవే। గలియను వారలను కరుణించు సామివని॥ నిన్నే॥ కరుణతో రంగభూమి। కాంతు నేలు బొబ్బిలి। పురవరనిలయ నన్ను। సరగున బ్రోవుమని॥ నిన్నేమదినమ్మినానయ్య॥*

సంధి॥ తదనంతరంబచ్చోటువాసి శ్రీకూర్మక్షేత్రంబున కేగి యాది కూర్మనాథుంగని యేమని స్తోత్రంబు సేయుచున్నాడు.

అసావేరి రాగము. అట

పరమ పూరుష కూర్మవర నన్ను పాలింప। భారమా నీదేమూ॥ నిరుపమశుభగాత్ర నీరజదళనేత్ర। కరుణించు శ్రీమిత్ర। కళ్యాణచారిత్ర॥ పరమ॥ సురనరగరుడకిన్నరవిద్యాధరకారో। దరముఖులైననీమ। వరగుణమహిమల వర్ణింపలేరు నా। తరమా కరుణానిధీ। దయజూడుమా వేగ॥ పరమ॥ రంగరాయభూమీ। రమణార్చితచరణా। రారాగుణాభరణా। మంగళకర శ్రీమద్బొబ్బిలీపుర। మందిర కేశవ। మంధరగిరిధర॥ పరమ॥*

సంధి॥ శ్రీకూర్మక్షేత్రంబు వెడలి తత్క్షేత్రంబునకు పశ్చిమంబుగ పంచయోజనమాత్రదూరంబై పద్మనాయక వంశీయ మహా జపాలితంబై యొప్పుచున్న బొబ్బిలీ నగరంబునకు వచ్చి భగవద్ధ్యానానందకందళిత హృదయారవిందానేక వైష్ణవబృం

ద స్తోత్రారావముఖరీకృత మహాగోపుర ముఖమంటప సహితా జమానంబును సముత్తుంగపతంగకులపుంగవాధిష్ఠిత ధ్వజ స్తంభ విభ్రాజితంబును- మత్స్యకూర్మ వరాహ నారసింహాది భగవదవతార ప్రతిమావిశేష విశోభిత కుడ్యభాగంబుగను దే వక్షంబుజొచ్చి యుండు కనకరత్నకిరీట కవచకటక హారకేయూ రాల గ్రైవేయ కాంకణాంగుళీయక నూపురాద్యనేక భూష ణభూషితుండును తులసీదళ మాలికాలంకృతుండును శ్రీము ద్భటగోప రామానుజాచార్య పరకాలాది మహానుభావ పరి మండితాగ్ర భాగుండును శ్రీరుక్మిణీ సత్యభామా సము లంకృతోభయపార్శ్వుండును శ్రీమద్రంగారాయ బహుదాం కిత రేచర్లగోత్రపవిత్ర శ్రీరావుకులతిలక మహారాజ కుల దైవతంబునగు శ్రీవేణుగోపాల దేవతా తిలకుండలకుండయు జునుండేవుని వినుతింపుచున్నారు.*

శుద్ధకాంభోజి, ఆది.

నినుపింటిని గనుగొంటిని। వనజాయతనయనా। నిను। నను వీడక నను వేడుక। గనుమాఘనశయనా॥ నిను॥ తొలుతలు ల గొనసోమకు। దలవారధిదూరగ। బలిమినైపడి గొట్టి చను। పులదెచ్చినసామి॥ నిను॥ సురపియమిథు। దైత్యులు। ద ధిద్రచ్చగదానిం-బడు-కుధరంబును ధరియించిన కూర్మావతా రా॥ నిను॥ ఇలచాపగనొగిజుట్టుచు। హేమాక్షుని రాగా। నీ। వలసూకరమై వానినివధియించినదేవా॥ నిను॥ ఎందుండు నురాసీహరి। కందాయను దనుజుండా। దండధరుడై యుకూ-

కంబు। ముందుబుట్టినదేవా॥ నిను॥ పాదత్రయధరణింబలి। ప్రార్థింపగబోయి। యా। మోదంబున లోకత్రయ। మునుగొల్చినసామీ॥ నిను॥ పగబూనుచు వసుధేశుల। దెగటార్పగదలచి। శ్రీ। భృగురాముడవై బుట్టిన। నగరాజసుధీర॥ నిను॥ సురకంటకుడగు రావణు। బరిమార్పగనెంచి - ద। శరధాత్మజతనుబుట్టిన స్వామీ రఘుతిలకా॥నిను॥ ఇలలోరోహిణిగర్భము- వేయంగనుబుట్టి। శ్రీ। బలరాముడవను పేరిట। నలరారినశౌరి॥ నిను॥ శిశుపాలాదికపాపుల। శిక్షించిసుకృతుల। మ। దశ తెల్లగొలంగించిన। దామోదరకృష్ణా॥ నిను॥ రంగారాయధరిత్రీరమణావనలోలా।శు। భాంగా బొబ్బిలిపురవి। హారాగోపాలా॥నిను॥

తేవారము.

వేణుగోపాలబాలా। విశ్వపాలనవిలోలా। బాణగర్వాపహరణా। పంకజభవ్యచరణా। పీనితామర్త్యవారాభిన్నదైతేయవీరా। స్థాణులోకేశమిత్రా। సజ్జనస్తోత్రపాత్రా॥*

పంచచామరము.

పరాత్పరా వరాతిపూత పాదపంకజా నిలిం। పరాజముఖ్యనైజభక్తపాలనా సువర్ణనూ। పురాదిహేమభూషణాభిభూషితాంగ బొబ్బిలీ। పురాలయాదయాంతరంగ పూరుషోత్తమాహరీ॥*

సంధి॥ ఇట్లుశ్రీవేణుగోలస్వామింబొగడి యామహాను

భావునకు క్షేత్రపాలకుండై నివసించియున్న శ్రీ రామలింగ స్వామి దేవళంబుజొచ్చి యాదేవు నేవఁగ బొగడుచున్నాఁడు.

పున్నాగతోడి, ఆది.

రామలింగావృపతురంగా। రారాననుబ్రోవంగ॥రామ॥ వామదేవహర కామగర్వహర। సోమ శేఖరదయా మయాం తరంగ శ్రీ॥ రామ॥ వేయుకరములుగలయసురుఁడు। నాపురిని కావలియుండు। వరా యదియె నావరంబనుఁడు। దోర్యికాతని కవరాయివగుచునుత। దీయవరమిచ్చిన దేవమంగళాంగ శ్రీ॥ రామ॥ లోకకంటకులగు రాక్షసులు। పెట్టుబాధకోర్వక।పా కరిపుముఖ్య దివిషదులు। మూకలుగట్టుచు మొరలిడ త్రిపురము। లేక బాణమున నిలబడగూల్చిన శ్రీ॥ రామ॥ మేలిమిసుధకై నిర్జ రులు। రాక్షసులంబుధి దరుచు। కాలమునందు మంటలమిగు లు। హాలాహలమనునది జనించిజగ। డాళిగాల్పబో దాని మ్రింగిన ధీర శ్రీ ॥ రామ॥ శ్రీ రంగరాయవిభు సదయు। డగుచు బ్రోవ శ్రీబొబ్బిలీ రాజధానిలో వెలయు। శ్రీరమావరుడు క్షేత్రపాలకత। కోర వెలసినయు। వరారమణీప్రియ శ్రీ రామ॥

తేవారము.

శశధరసితశుభాంగా- చారుగంగోత్తమాంగా-దశదిగం బరసుధీరా దానవధ్వాంతసూరా- పశుపతీభక్తపాలా- పా ర్వతీహృదనుకూలా- ప్రశమితదక్షగర్వా-పాదసేవత్సుపర్వా

పంచచామరము.

ఉపేంద్రభూసనాథపండితోత్తమాభివంద్యస ద్రవలాభినా
థమిత్రదంతిరాక్షసేంద్రభంజనానుమేష్వఖర్వగర్వభంగశో
షితారిపీరచంద్రమౌర్ధశేఖరామహేశ రాజరాజసేవితా*

సంధి॥ తదనంతరంబ యచ్చోటువెడలి శ్రీసింహాచలం
బునకేగి శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామిని గాంచియేమని స్తో
త్రంబుసేయుచున్నాడు. *

భైరవి రాగము, రూపకతాళము.

నరసింహానీపద। వరసరసిజముల। నెరనమ్మితి॥ నర॥ అరమ
రలికజేయగవల। దాపద్బాంధవ నిరతము॥ నర॥ పరమాత్మప
రమపురుష। హరినారాయణలక్ష్మీ। వరనాకోరికె లొసగవె।
వాంఛితఫలదాయకశ్రీ॥ నరసింహ॥ జననుని యిడుములకోర్వ
క। నినుప్రస్తుతిచేయుచు శరణన॥ వనజాక్షుయత్నబ్రోచిన। వతరిం
చితివనివినిశ్రీ। నరసింహ॥ శ్రీసఖ శ్రీరంగరాయ। దాసవర
దబొబ్బిలిపుర। వాసాదాసులబ్రోచిన। వాడవుగద కరుణాక
ర॥ నరసింహ॥*

సంధి॥ అక్కడినుంచి వెడలిగోదావరీ కృష్ణవేణ్యాదినదు
లనవగాహనంబులుసల్పిశ్రీశేషాచలంబునకేగిశ్రీవేంకటేశ్వ
రస్వామిని దర్శించి యేమనిస్తోత్రంబు సేయుచున్నాడు॥*

పురారిభూషణి రాగము, ఆది.

రారామునవి వినరా। కోరినకోరిన లాసగుమవనినే। ధీరతనుంటినిదేవ వేంకటేశ॥ రారా॥ మాధవనారదమానీశ్వరనుత। శ్రీధరహరినాచింతలుదీర్చగ॥ రారా॥ నిత్యనిరంజననిఖిలాంతరాత్మ। సత్యరూపయిదే। సమయము। స్వామివేగ॥ రారా॥ రంగరాయభూ। రమణార్చితపద। మంగళాంగశ్రీమద్బొబ్బిలిపద॥ రారామునవి వినరా॥ *

సంధి॥ తదనంతరంబ కాంచీపురంబునకేగి వరదరాజస్వామి నేమని వినుతింపుచున్నాడు॥*

బేహాగ్ రాగము, ఆది.

లేదాదయనన్నేల। రాదాయోవరదా॥ లేదా॥ దా-మోదర ధృతభూధర కరిభయహర॥ లేదా॥ పలాజాలమేల। పీలాకరుణాలవాల। నీ। పాలజేరియుంటిని। పాలించుశ్రీజాని ॥ లేదా॥ వాసిగబొబ్బిలి వాసాగనుమంజలి। నీ। దాసుడసర్వేశ। దయజూడు చిత్ప్రకాశ॥ లేదా॥ రంగత్పతంగ తురంగమోహనాంగ। శ్రీ। రంగరాయపాల। రక్షింపరావేల॥ లేదా॥

సంధి॥ ఇట్లుకాంచీపురంబువెడలి కావేరీస్నానంబుజేసి కోటిహరిత్తురంగధాముని రంగధాముని సేవించియేమని స్తోత్రంబు సేయుచున్నాడు॥ *

సరిపొన్నపువ్వు। మానినియారు చీమల బారుగేరు। కన్నెవళుల్ తరంగములనజెల్లు। వన్నెపిరుందులు వరసైకతములు। తీరైనబొజ్జ ముత్తెపుచిప్పబోలు। చారుజంఘులుమారు। శరధు లెన్నగను। గారించుతాబేళ్ల కాంతమీగాళ్లు। పదములు కమలసంపదల కెంపులను। మృదులపల్లవముల మిగులుననంగ। బొగడొందునాకలికి పూవిల్తుమలికి। సొగసైకరాచిలుక సుమములగిలుక। చల్లనిపన్నీట జలకంబులాడి। యెల్లభూషణముల నింపుగాఁదొడగి। వరవస్త్రమాల్యముల్ వరుసగాఁదాల్చి। గరితమిన్నయొకర్తు కైదండయొసగ। కన్నెచిత్రాంగదకలహంసజాడ। క్రన్ననసేతెంచె కడుఁపేటకతోడ॥ *॥

కమాచురాగము, ఆది.

వినుడునే విశదపరతునా వృత్తాంతమును॥ వినుడు॥ ఘనుడగునలచిత్రవాహనునితనూజను॥ వినుడు॥ మూడులోకములనున్న। చేడెలొకింతర్లైన। సీడుగారసినన్ను। నెలమిబొగడుదురు॥ వినుడు॥ వరరావురంగేంద్రుని। కరుణించు శ్రీ బొబ్బిలి। పురశౌరిపాదసర। సిరుహముగొల్చుదాన॥ వినుడు॥*

సంధి॥ ఇట్లువచ్చి తనచెలికత్తెలంజూచి యేమనుచున్నది.

ధనాసరి రాగము. చాపు.

బాలలారా రారె వేగ। పూలతోటలోనికేగ॥ బాలలారా॥ అంచితాంబరములగట్టి। పండికంచుకములఁదొడగి॥ బాలలా

రా॥ మృగమదపుతిలకములను సొగసుగామీరెల్లదిద్ది॥ బాల
లారా॥ కనకమణిభూషణములు। తనవులనలంకరించి॥ బాల
లారా॥ జారుకప్పుకొప్పులను। తీరుగాను బెట్టుచును॥ బాలలా
రా॥ రంగేంద్రునే లేడుగోప। పుంగవునెదదలచుచు॥ బాల॥*

సంధి॥ తే॥గీ॥ అనుచు చెలికత్తెలెల్ల రావనజనయను। తిలక
వకుళాది వృక్షసంకలితవాత। వలితమధుపాన తుందిలచంచ
రీక। నాదముఖరిత కేళికాననముజేరె॥ *

జాతిస్వరము, ఏక.

వనవిహారముసల్పిరి వనితలందరుగూడి॥ వన॥ ఘనుడగురం
గారాయ ధరిత్రీకాంతు నేలుహరి దలచుచును॥ వన॥ ఫలముల
నుగోయుచును। పాటలను బాడుచును। కిలకిలనుచి బలికెడుచి
లుకలపలు। కులుకుమిగులమది। గులుకుచును॥ వన॥ పిరిదండల
నుగట్టుచు వేనలిసొంపుగబెట్టుచు। సరసీజములని ముఖముల
పైబడు। షట్పదావళులగొట్టుచును॥ వన॥*

సంధి॥ ఇట్లు చెలికత్తెలతో వనవిహారంబుసలుపుచున్నది
తాంగదంజూచి సవ్యసాచి విశారుమతో నేమనుచున్నా
డు॥ *

అ॥ కందము॥ తస్యాలనగుపదములుసుం। దస్యాలనగురదన
పంక్తి దాడిమఫలగు। చ్ఛస్యాలనగు సుచములుము। త్స్యాక్ష్యాలన
గునయన యుగముసతియెవ్వతెకో॥ *॥

సంధి॥ అనిపలికిన పాండుసుతుంజూచి విశారుసుండే మ
నుచున్నాడు॥ *

వి॥క॥ జననాథయీ నేలంతకు। నెనయగు పెలి నరయుతే దు పృథివిన్నినా। రనగేంద్ర సేతువులదను। కనుసంచారం బొ నర్చి కనుగొను వేశన్॥ *

వి॥ మాట॥ ఇక్కవల యుంబున నెక్కడ్నైన నింతయెక్క డైన చక్క దనంబుగల చక్కెరబొమ్మను జూడ లేము నేలతో డా॥ *

అ॥మాట॥ ఈ సుదవతి పేరేమి విశారదా॥*

వి॥ కం॥ మలయధ్వజనృపునిముని। చెలిముద్దుల పట్టికలము శీలముగలకో। మలి విత్రాంగదయను పే। రిలలోపలనీ మెగాం చె నింపుదలిర్పన్॥ *

సంధి॥ ఇట్లు విశారదుండర్జునుతో బలుకుచున్న సమయం బున నక్కడ మణలూరు పురవరంబున। మలయధ్వజుండను నామాంతరముగల చిత్రవాహనుండనెడు చిత్రాంగదా జన కుండు సభకరుదెంచు మార్గంబెటువలెను॥ *

చిత్రవాహనుని తెరద్విపద.

(శ్రీ) రమ్యమైన యీ క్షితితలమందు। భూరివైభవముచే పొ లుపొందుచున్న। పరపాండ్యదేశంబు పాలించువాడు। స్థిరకీ ర్తిచేతను చెన్నొందువాడు।పౌనరాదుమణలూరు పురినాయ కుండు। ననఘుడౌ చిత్రవాహనుడు వేకువను। ఘనవందివినుతు లా। కర్ణించి లేచి। సనియమముగ స్నానసంధ్యాదికముల। దీ రిచివస్త్రముల్ తీరుగాగట్టి। హారకిరీటాంగదాదులదాల్చి। కొందరువీవనల్ గొనివీచుచుండ। సుందరుల్ బాగాలజుట్టి

మ్రోయంగ। కంచుకుల్ హెచ్చరికలు సల్పుచుండ। మించికొ ల్వునకేగె మిగులవేడుకను॥ *

సావేరి రాగము, ఆదితాళము.

క్షత్రియాగ్రగణ్యుండనదగునల। చిత్రవాహనుండు సభకు వచ్చెను॥ క్షత్రియ॥ క్షత్రలోక మెల్లగొల్చి రాగను। చిత్రభాను సన్నిభ తేజంబున॥ క్షత్రియా॥ ఛత్రచామరములు కొందరు బూనగ। సతులుకొందరు విడెములొసగ మానుగ। ధాత్రీ సురులు దీవించుచె సంగగ। తగనవారి మన్ననలు పొసంగగ॥ క్షత్రియా॥ మొగము జూడ మిత్ర శాత్రవులపను। ముదమున దరుగమరజేయుచుండగ। బొగడుచునిరుప్రక్కలవందులురా। పొంతమంత్రులెల్లెడదనుగొల్వగ॥ క్షత్రియా॥ రంగరాయవర దుడగుచుబొబ్బిలి। రాజధానిలో వెలయుగోపాలుని।శృంగా రపాదంబులతనమది। చింతింపుచునతి శీఘ్రగమనమున॥ క్షత్రి యాగ్రగణ్యుండనదగు॥*

సంధి॥ ఇట్లువచ్చిచిత్రవాహనుండు సభలోప్రజలక్షేమం బులనరయుచుండు నెడనతనికడ కర్జునప్రేరితుండై విశార దుండు వచ్చుమార్గంబెటువలెను *

పున్నాగతోడి, ఆది.

వేగవిశారదుడరుదెంచెన్ వింతగాజనులుజూడ॥ వేగ॥ భో గిశయన రావురంగరాయ। భూమిపాలవరద కృష్ణయనుచు ను వేగ॥*

సం॥ ఇట్లువచ్చిన విశారదుం గాంచి చిత్రవాహనుం డేమనుచున్నాడు.*

చి॥ మీ కాపురం బెక్కడ మహానుభావా.*

వి॥ నా కాపురం బింద్రప్రస్థపట్టణంబు భూమీధవా.*

చి॥ మీ నామధేయ మేమి ద్విజోత్తమా.*

వి॥ విశారదుం డను నామంబుగలవాడ రాజోత్తమా.*

చి॥ మీ రిపుడు వచ్చిన కార్యము దెలియజేయుడు.*

వి॥ కం॥ ఘనయంత్రమత్స్యమును మును। దునుముచు వగ వారలై నవారలడలగజ। య్యన ద్రౌపదినొందిన య। ర్జునుడ రుదెంచె నిటుమిమ్ము జూడ మహీశా॥*

సం॥ ఇట్లు విశారదుండు చెప్పిన చిత్రవాహనుండు నానావిధమంగళధ్వనులతో నర్జును నెదురొక్కని తోడితెచ్చి సింహాసనంబుపై గూర్చుండబెట్టి తానొక సింహాసనంబుపైను పవిష్టుం డై యుప్పొంగుకుమారునితో నేమనుచున్నాడు*

చి॥ కం॥ నాతపము ఫలించెను మీ। రేతెంచిన కతన సదన మిప్పుడు వెలసెం। బాతకము వోలగెనోలి। క్ష్మాతరుణీనాథమిత్ర చిత్రచరిత్రా॥*

సం॥ ఇట్లర్జునుం గూర్చి పలికి చిత్రవాహనుండు తత్పురోహితుండగు విశారదుం గాంచి యేమనుచున్నాడు.*

కందార్థము.

హరిసన్నిభ పుత్రాపుడు। హరికిమఱందియును హితుడు వహరివిక్రముడున్। హరితనయాత్మజు డంతటి। హరిసుతుడీట కేమి

విచ్చె హారనిభ తేజా। చెప్పుముభూ। సురవరకులజా। నిరుపమ భోగభా। గ్యరమచేనొప్పనీ। దొరకోరికెయ్యది యరమర తేలను హారనిభ తేజా॥*

మాట॥ సూర్యసన్నిభంబగు పరితాపముగలవాడును। జగదీశ్వరుండగు కృష్ణునకు మరదియు, సఖుండును, సింహపరాక్రముండును, ధర్మరాజేంద్రునకును జన్ముండును, దేవేంద్రుని కుమారుండును సకలభోగభాగ్యలక్ష్మీసంయుతుండు, నగు,నర్జునుండు నాకడకరుదెంచుటకు గారణంబేమివిశారదా.

సంధి। ఇట్లనిన ధరణీధవోత్తముంగని ధరణీ సురోత్తము డేమనుచున్నాడు-* —*—

కందార్థము.

భూతలనాయకవరసీ। కూతుంగని మోహియగుచు గొబ్బసనిటకా। శ్వేతాశ్వుడు చనుదెంచెప। రాతిరెయొనరింపు పెండ్లిరహిమీరంగన్। మంగళవాద్యరవముచెలంగన్। బహురాగమున జనక। పార్థివుడలరఘూ। ద్వహునకుజానకి తగనిచ్చినట్లుల।గృహములన్ గయిచేయబంపుచు ఖేచరుల్ దవిసంతసింపగ। మహిజనుల్ ప్రియమందచెలిసీ।మా న్యునకు పెండిలియొనర్పుము॥ రహి॥*

వి॥ మాట॥ నీకుమారికయగు చిత్రాంగదను చెలికత్తెలతోవనవిహారంబు సలుపుచుండగా జూచియీసవ్యసాచి మోహించినాడుగావున సీతనికీసీకూతునిచ్చివివాహము సేయుము మున్ను భగవదంశసంభూతుండగు శ్రీరామచంద్రునకు తన కుమారికయగు సీతనిచ్చి మిగుల ధన్యుండైన జనకనరేంద్రుని

కరణశిసేవునుమిగులధన్యుండవయ్యె చిత్రవాహనమహారాజా

సంధి॥ అనినపురోహితుని మాటలకు సంతసిల్లి యతని

తో చిత్రవాహనుం డేమనుచున్నాడు.*

హిందుస్తాని కాపీ, ఆది.

చక్క-గవినుమి విశారద నామాట॥ చక్క-గ॥ ఎక్కు-వేమియు గోర। నాకక్క-టిగోరెద॥ చక్క-గ॥ మాకులంబుననుగువారు లెబుట్టుచు। నాకుమాత్రమే యీ నందని జనియించె॥చక్క॥ కొమరులు లేరు గాన। కోమలిగనునట్టి కొమరునిమ్మనుచు గోరుచున్నాడను॥ చక్క-గ॥ అటులనిచ్చిన నా:యనుగుమనుమనికి। తటుపున నాపురిదనరపట్టముగడుదు॥ చక్క-గ॥ అంగుగనేనువాని। తాడనేరనీచెలిని। రంగరాయ రాజేంద్రవరదు మదికిచ్చెదను॥ చక్క-గ-*

చిత్ర॥ మాట॥ నాకుకులోద్ధారకుండగుదారకుండు లేడు గావున నాపుత్రికయగు చిత్రాంగదగనియెడు తనయుడు నాకువంశకరుడుగా నొసంగితి రేని యా రాజముఖిని మీ రాజునకిచ్చి వివాహంబు సేయనిశ్చయించితిగాన నట్లు సేయుము భూమీసురాగ్రేసరా-*

సంధి- చిత్రవాహను భావంబర్జునునకు విశారదుండెరింగించిన-*

సీసపద్యము॥ తనకోర్కెదీర్ప నర్జునుడు తామిగులమోదింపపోలి నలంకరింపగోరి। పచ్చలతోరణ పంక్తులుగట్టించి రాజవీథులనెల్ల రమ్యముగను। చల్లనిపన్నీరు చందనోదకము

లు। జల్లించిమంగళస్నానములను। చిత్రాంగదార్జునక్షితినాథులకున్ సతుల్। జేయింపపాండ్యభూనాయకవరు। డుల్లమెల్లను చాలగపల్లవింప। నల్లునిపదంబులను పైడిపళ్లెరమున॥ గడిగి తా దారవోసె నాకన్నె నెలమి। సురలుసుమవర్షముప్పుడు గురియుచుండ॥*

కం- ఈరీతి పెండ్లిచేసిన- నారీమణు లెల్లనరుని నాతినొకింటం- జేరిచినంత నెరయ్యను- దారిచి చెలిగనుచు క్రీడితానిల్లనియెన్- *

—(*)—

బేహాగ్ రాగము, ఆది.

నిన్నువలసితిగనవె। కన్నెరోవినవె- నిన్ను- కోరి నన్నవింటి వాని గురిచేసి ప్రియన్యాయమానే- సన్నుతాంగిరో నీకటాక్ష మొకింతయుంచుము నే॥ నిన్ను॥ పంచమస్వరముచేమించి కోయిలలు గూయపొందియఘుల్ ఝుంఝుమ్మంచునరొదసేయ- నిన్ను। శ్రీరావురంగారాయ- ధారుణీంద్రునిబోచు- వారిజాక్షునిపాదవనజములాన-చాన- నిన్ను-*

సంధి- ఉ- చక్కెరబొమ్మరమ్మనుచు జయ్యనపయ్యెదబట్టి లాగుచున్- జెక్కులముద్దుగొంచు తమి చిన్నికుచంబులచేనలంచుచున్- మక్కువతోడ క్రీడికడువారుని క్రీడలగూడునప్పుడే- యక్కజమొప్ప గర్భవతియయ్యె వధూమణిపుణ్యసంపదన్-**

—*—

ముఖారీ, చిత్రాంగద గర్భవేదన.

ద్విపద-

ఏమిసేయుదునమ్మ యిందీవరాక్షి। కోమలీ, గర్భంబు గొన్నది మొదలు। మొగము వెల్వెలబారె ముదిరె వెక్కిళ్లు। మగువ యన్నముపైని మతిదప్పియుండె। ముక్కవమంటిపై మరిమరిబుట్టె। చెక్కిళ్లు తెలుపెక్కె చిరితొడల్ బలిసె। కనుల తళ్కెక్కెనో కలికిపాలిండ్లకొనల నీలిమగప్పె కోరికల్ హెచ్చె। చీమలబారన చెన్నొందె నారు। భామరో పదనంబుపై స్వేదమొదవె। చానసింగముతోటి జగడంబుసేయు। కౌనుజూపట్టెనోకన్నెరో నడువ। నడుగామ క్లైత్తో చెనలసతగదిరె। పడతిరో పదినెలల్ బాగుగా నిండె। నబ్బబ్బయికరాళ నమ్మరో మీరు। గొబ్బున దేవుని గొనియాడితలది। యోచంద్రబింబాస్యయో కీరవాణి। మీచతురత్వంబు మీరగా నిపుడు। పాలునీళ్లంచ లేర్పరచు రీతిగను। బాలునినన్ను నేర్పరచరే కృపను॥*

తోడి పున్నాగ రాగము, త్రిపుట.

అంగనామణులారా అబ్బబ్బ యీగర్భ మతిభారమాయెనమ్మా। రంగరాయసుతుడగు లక్ష్మీరమణు చరణయుగళము సాక్షిగ॥ నంగనా॥ నడుము కళుకుమనె। నాలుక తడియారె। నడుగులు తడబడెనే। కొడుకుబుట్టిన కృష్ణునికిదె ముడుపులిచ్చెద మనుచునుడువరె॥ యంగనా॥ నిలువతరముగాదెనిముసముతాళనె। నెలతలందరు రారే। మొలవలువబరువాయె నామెయి। జిలజిలమని చిరిచెమటలూడవెనె॥ యంగనా॥ తనువుఝుల్ఝుల్లమనె త్వరతోడ మంత్రసా।నినిబిలువగనంపరే। కనకకంకణముఖసుభూషలు కానుకలొసగెద బాధనుడుపరే॥యంగ॥

షగుపరోగభర్ణమున। మటిశిశువటునిటుతి। రుగబారినట్లయ్యె
నే। షగతురాలనె పంతమేలనె। మిగులనొప్పియుగ్గలంబాయె
నె॥ యంగనామణులారా॥*

సంధి॥ క॥ కన్నులవిల్తుని కన్నను। చెన్నగురూపంబుగల్గి చె
లగెడువానిం। జిన్నారిబాలుగ నెనా। యన్నులమిన్న యపుడ
హర్ణమగు సమయమునన్॥*

సంధి॥ ఇట్లుజనించిన కుమారునికి బభ్రువాహనుండను పే
రుబెట్టి సత్యసంధుండగు సవ్యసాచి తనసుతుని చిత్రవాహను
నకు వంశకరునిగా నొసంగి తానొక్కరుండు బోవనున్నోగిం
చి తనప్రియభామినిని సెలవడుగనది యేమనుచున్నది.*

కందార్ధము.

స్వామీరాజకుమారక। యేమీననువిడచిపోవనిటుగాడుము
రే। భూమినిభర్తలు సతులను। నేమివెను వెంటపత్తు నృపకుల
దీపా। దిక్పూరిత ।విపులప్రతాపా। అపరాధమేమిమి।యుడుగు
లగోలచెప। నెప్పుడైననొంటిగనికనుండజాలను ।నృపకులదీపా*

అర్కందార్ధము.

వినుఘన వేణీసేమున। మనజింతల నొందకుండు ముదితరో
వ్రతమే। నొనరించితి నిష్పుహిదిరు। గనదియు జేయుచునున్నిన్ను
ఘనమోదమునన్। నావెనువెంట గొనిపోకకరుణన్। నినుబా
సినిముసము। నిలువనాతరమాచ। ప్యనబోయివచ్చెద। నతివ
రో సెలవిమ్మా॥ ఘనమోదమునన్॥*

సంధి॥ ఇట్లు తనప్రియభామినియగు చిత్రాంగదనూరడిం

చి। యాత్రాభిరతింగదలి। మార్గంబున నక్రరూపంబలచేనున్న దేవకన్యకలకు కరస్పర్శనంబుచే శాపమోక్షణంబు గావించి। గోకర్ణంబున కేగి। యచటనున్న మహాదేవునింజూచి। సవ్యసాచి యేమునిస్తోత్రంబు సేయుచున్నాడు.*

తేవారము.

భుజగభూషిత శరీరా। పురహరవిజితమారా। అజముఖదేవవినుతా। యంధకాసురవిఘాతా। కుజనవిధ్వంసనపరా। కుధరజాచిత్తచోరా। రజతగిరినివేశా। రారబ్రోవంగనీశా॥*

భుజంగప్రయాతము.

పురారీ మొరాలించిబ్రోవంగరారా। హరా తప్పులెంచంగనహర్ణంబదేరా। తరంబా నె నిన్నేడ తత్త్వప్రకాశా। బిరానన్ ననుంబ్రోవు ప్రేమన్ గిరీశా॥*

సంధి॥ ఇట్లర్జునుండు మహాదేవుని స్తోత్రంబు జేసియక్కడ వెడలి పశ్చిమ సముద్రప్రాంతంబుననుండు పుణ్యస్థలంబుల గనుంగొనుచుబోయి ప్రభాసతీర్థంబున కేగి యక్కడ సుభద్రాప్రాప్తికై శ్రీకృష్ణుని ధ్యానించు క్రమంబెట్టిదనిన.*

కమాచురాగము, ఆది.

రారా గోపీజారదధిచోరా। నా। నేరములెంచక॥ రారా॥ శ్రీరంగరాయ వినుతపదసర। సీరుహ బొబ్బిలిపట్టణమందిర॥ రారా॥ గిరిధరభవహర। సురనుతపదసర। సిరుహాకరివిపద్ధరశ్రీధర॥ నిరుపమగుణగణ। నిన్నే నెరనమ్మితి। కరుణించుద

యానిధీ। కళ్యాణ మొనగూర్ప వేగ॥ రారా॥ వెన్నదొంగ, సన్నుతాంగ। మన్నించకున్ననునీ। కన్నవేరె వేల్పులెవ్వరున్నా రేమిరా। వన్నెమీర నేను జేయు విన్నపము వినుచును। కన్నిన నీవు నాకోర్కెగ తీర్చి రక్షించ వేగ॥ రారా॥ నారాయణా కారాశర। స్మేరదనీహారడిం। డీరహారకీర్తి విస్ఫారధీరా॥ నీరజాతదళనేత్ర। నిఖిలమునిస్తోత్రపాత్ర। శౌరివసుదేవపుత్ర। మేరగాను రామామిత్ర॥ రారా॥*

తేవారము.

నీలనీరదనిభాంగ। నిరుపమాండజతురంగ। జాలమేంర సుధీరా। సాధుమందారరారా। మేలకున్నావదేమి। వెంపరునీకన్నభూమి। వీలుగామరరమేశ। వీరబొబ్బిలినివేశ॥

భుజంగ ప్రయాతము.

వరాకేలనాపైని పంకేజనేత్రా। తరంబౌనె నిన్వేడ తాపించగాత్రా॥ ధరాభృద్విపక్షాదిదైత్యారిమిత్రా। హరీబొబ్బిలీశావిహంగేశపత్రా॥*

సంధి॥ ఇట్లర్జునుండు స్తోత్రింబు సేయ భక్తజనాభీష్టప్రదుండగు శ్రీకృష్ణుండు ప్రత్యక్షంబగు మార్గంబెటులనిన,

భైరవి రాగము,

కృష్ణుని తెర ద్విపద.

శ్రీరమారమణుండు చింతితార్థదుడు। నీరదాకారుండు నిర్జితాఘుండు। మౌనీంద్రసేవ్యుండు మారభవ్యుండు

లోలుడు శతృగర్వాపహారుడు। దేవకీగర్భకంధిశుధాకరుడు। దేవాదిదేవుండు దివిజసన్నుతుడు। పాపాటవీదావ పావకుం డఘాల। తాపత్రయహారుండు దైత్యనాశకుడు। రంగరాయక్షితి రమణవిఖ్యాత్య। భృంగంబు బొబ్బిలీవిమలమందిరుడు। నగుకృష్ణదేవుడత్యంత మోదమున। సొగసుగా రత్నభాసురకిరీటంబు। ధరియించికర్ణపత్రంబులు బెట్టి। నిరుపమాంగదములునిండుగా దాల్చి। యురమున పతకంబులొప్పార జేసి। కరములశంఖ చక్రములనుబూని। కటినిరంజిల్లు బంగరుపట్టుచుంగు। లటునిటు జీరాడనజ్జనుండుండు। దండకే తెంచె నాతనికో రెర్ఱదీచ ణాండజ వాహనమునరగా వేగ॥*

భైరవి రాగము ఆది.

వచ్చె నెచ్చెలియగు శ్రీకృష్ణుడు॥ వచ్చె బొబ్బిలిరంగరాయ వరప్రదైన శ్రీనివాసుడు। పచ్చవిల్తుని గన్నవాడు। భయహారుడువి। వ్వచ్ఛకడకు॥ వచ్చె॥ కంటకులైనట్టిజనుల। గర్వమడచ నట్టివాడు। జంటబాయకభక్తవరుల। వెంటనంటిదిరుగువాడు। వచ్చె॥ నీలనీరదమునుబోలు। నిరుపమగాత్రంబువాడు। బాల రవిద్యుతులమించు। పతకంబులు గల్గువాడు॥ వచ్చె॥ కలుము లిచ్చువాడు కటిని। వెలయుచుండెడి బంగారు వలువవాడు మణులనొప్పువరకిరీటంబువాడు॥ వచ్చె॥*

సంధి॥ సీ॥ నిండుచందురుగేరు నెమ్మోముగలవాని తమ్ములబోలు నేత్రములవాని। కర్ణభూషాలసద్గండ భాగమువాని జాంబూనదపుకిరీటంబువాని। కలుములచెలితోడ వెలయువక్ష

మువాని। కంబుసుందర మాగళంబువాని॥ ముజ్జగములకనునికి యాధారమైన బొజ్జవాని। పిడికిటనుజిక్కు చిన్నినెన్ను మువాని। దాసమనసములదగులు పాదముల వాని। గాం చెపిజయుడుకన్నులకరువుదీర॥ ****

సం॥ ఇట్లు శ్రీకృష్ణుంగాంచి సంతుష్టాంతరంగుండై గాత్రంబు పులకరింప ధనంజయుండేమనుచున్నాడు॥ *

సీ॥ శ్రీవధూనాథాయ శ్రితవాక్సనాథాయ। పరమబోధాయ తుభ్యంనమోస్తు॥ కరిరాజపోషాయ। కౌస్తుభభూషాయ బహుసువేషాయ తుభ్యంనమోస్తు। జలధరశ్యామాయ। శాత్రవభీమాయ। ప్రాప్తకామాయతుభ్యంనమోస్తు। గరుడతురంగాయ। వరగుణోత్తుంగాయ। పాపభంగాయ తుభ్యంనమోస్తు॥ తే॥ గీ॥ ప్రాణిలోకాధిపాయతుభ్యంనమోస్తు। పతగపతిశయనాయతుభ్యంనమోస్తు। పరమపదమందిరాయతుభ్యంనమోస్తు। పాహిపరవాసుదేవ తుభ్యంనమోస్తు॥ *

కృ॥ దీర్ఘాయుష్మానస్తు, వంశాభివృద్ధిరస్తు, మనోవాంఛాఫలసిద్ధిరస్తు॥ *

అర్జు సీ॥ జయయశోదానంద। సాగరతారేశజయదాసహృత్సరోజగిరిహేశ। జయగుణరత్నసంచయనిరంతరసాంద్ర। జయనతలోకేశశంకరేంద్ర। జయశకటాదినిర్జరశత్రుగణకాల। జయఘోరసంసారతూల। జయజలనిధితనూజాలవనానాథ। జయవేదనుతనైజచారుగాథ। తే। గీ॥ జయనరకదైత్యదారుకృశానుకేల। జయకటితటాంచదతుల। కాంచనసుచేల। జయనిజకటాక్షరక్షితసత్కుచేల। జయశుకాదికసద్యోగిజాలలోల। *

ద్విపద.

జయజయలక్ష్మీశ। జయపాపనాశ। జయజయలోకేశ ।జయవిశ్వప్రకాశ। జయజయమృదుభాష। జయదీనపోష। జయజయనిర్దోష। జయసౌమ్యవేష। జయజయకంజాక్ష జయరమావక్ష। జయజయరిపుశిక్ష। జయసురపక్ష। జయజయగుణధామ। జయవధూకామ। జయజయశుభనామ। జయశత్రుభీమ। జయమానిమందార। జయమేరుధీర। జయనీరదాకార। జయనిర్వికార। జయహేమవరచేల। జయజగన్మాల। జయదేవకీబాల। జయపుణ్యశీల। జయగోపికాజారజయదధిచోర। జయరూపజితమార। జయకీర్తిసార। జయగోకులవిహార। జయయదువీర। జయహతభూభార। జయదయోదార। జయపూర్ణకామ। జయపరంధామ। జయశకటవిరామ। జయసత్యకామ। నను శేషుడునుతింప నేరడావట్ల। కొనియాడ నేనెం తకుంజర వరద। మున్నొనర్చిన పుణ్యమునగదా నేడు। కన్నుల పండువుగాగంటినిన్ను। నీవల్లబుట్టునునిఖిలజగంబు। నీవల్ల జరుగును। నీవల్లనణగు। విశ్వమయుండవు। విశ్వాంతరాత్మ। శాశ్వతుండవునీదు సంకల్పముననుబుట్టుచునుండియాపురుహూతముఖులు। పట్టుగాజగములబాలింపుచుందు। రాదిమధ్యాంతహీనత్వతజెలంగుదువు। వేదవేదాంతార్థవిదులైనమునుల నిజమిది యంచుగణింపగాలేక। గజిబిజిబడుదురుకమలపత్రాక్ష। నీవొక్కరుండవు నిఖిలాధిపతివి। భావనాగన్యుని న్బాథింపుచుంటి। నోయయ్య కరుణాపయోధి వేవేగ। నాయభీష్టముదీర్చి ననుగావుమయ్య ॥*॥

అర్జునుండు శ్రీకృష్ణుని గొనియాడెడు చూర్ణిక,

శ్రీమన్నిజకరుణావలోకనమాత్రప్రాప్తానితరసాధ్య సర్వచరాచరాత్మక జగద్రచనా చాతుర్యాతి ధీకరలయకార్య త్రైలోక్యాధిపత్య మహావైభవాత్మ భవభవబుభుక్షునాథం। అపహృతసర్వబాధం॥ *॥

ఇందిరాసుందరీ హృదయారవింద సమున్మేషణతోషకాలోదయుదర పిందబాంధవం। వినతానందన సైంధవం॥ *॥

దినాబ్జజనానందకరోదయద్దినకర కిరణగణప్రసరణ విదళజ్జాతపద్మలలితాకర్ణాంత విశాలనేత్రయుగళం। కంబుసుందరగళం॥ *॥

పురాకృతమహాపాతక సంఘాతభీతికృచ్ఛ్రసరిత్ప్రాంతర పతత్పతితజనతీరోత్తారణ ఘనపోతం। సంతతానేకప్రకారనారదముఖసంగీతం॥ *

సరోజాసన పాకశాసన ప్రముఖలేఖాఘకిరీటకోటీరసుఘటిత నూత్ననవరత్నచ్ఛవినీరాజిత మత్స్యధ్వజకులిశాంకుశాదిసద్రేఖాంకిత పాదసరోరుహం। ఆశ్రితకల్పభూరుహం॥ *

జలకేళికావిలోల గోపికాకుటిలాలకా రవితనూజాతటినీతటవిసృష్టపటపటల సమాహరణపరాధీనం॥ *

కల్యాణగుణనిధానం॥ *

అతికపటవికటశకట ఘోటకాది నిశాటకూట ఘోరాటవీపటలదహనచటుల కృపీటయోనిజ్వాలామాలాయితాత్మకీర్తిసమేతం అతివేలకృపాపారసపరీతం॥ *

అఖర్వపూర్వగీర్వాణ గర్వనిర్వాపణప్రవీణ పార్వతీధ
వాత్మభవముఖ సర్వసుపర్వ దుర్వారరథాంగాది పంచా
యుధ విరాజితకరారవిందం। నిరుపమానందం॥ *

యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహారధ్యాన
ధారణసమాధ్యభిధాష్టాంగయోగప్రధాన యోగీంద్రహృద
యపంకేరుహరాజహంసం। విధ్వంసితకంసం॥ *

తారహారనీహారహీరమరాళపటీర కర్పూరపయఃపారా
వార నారదపారదశారదా। శారదనీరద। చంద్రికావినిర్మల
సుయశోధవళీకృతదశహరిదంతరం। అస్వాతిశాయి దేవతాం
తరం॥*

భూనందనబృందారకరిపు బందీకృత షోడశసహస్రరా
జసుందరీ విమోక్షణదక్షం॥ దాసజనపక్షం॥*

సౌందర్యసౌకుమార్య లావణ్య తారుణ్యరంగన్నిత్య మం
గళ దివ్యస్వరూపాధః కృతరతికాంత జయంతవసంతం॥ శ్రీ
రమాకాంతం॥*

శిష్టాశిష్టజనరక్షాశిక్షాంగీకృత ఝషకచ్ఛపవరాహ నరసింహ
వామనభార్గవరాఘవ రేవతీధవబుద్ధకల్క్యభిధాన ప్రధాన
దశవిధమనోహరవేషం॥ స్మితపూర్వభాషం*

తమాలకాలాంబుద బలభిదుపల ఖండోజ్వలరుచి విభా
విభాసమాన శ్యామలకోమలదేహం ॥ రాధాతివేలమో
హం॥*

విషమిశ్రిత పూతనాకుచపయఃపూర వివేచనకరణహం
సాయమానం ఖండితారాతిమానం॥*

సత్రాజిన్నందనీరమాసుందరీ మందిరాయమానసుందర

మందిరప్రాంగణ ప్రతిష్ఠితత్రివిష్టపాధిపనందనవనామందమ
కరంధిబిందుసందోహపాన విశేషతుందిలమిళిందబృందము
ఖరీకృత మందారభూజం రక్షితసత్సమాజం॥ *

శ్రీవత్సకౌస్తుభవైజయంతీహార కేయూరకకిరీటకుండలకాంచీగుణమణిశింజానకటకాంగుళీయకాద్యపరిమితదివ్యభూషణాలంకరిష్ణుం। శ్రీసహవరిష్ణుం॥*

ముష్టిపరిమిత చిపిటకగ్రహణమాత్రవిహైశ్వర్యసాత్కృత గోత్రామరవరపత్రిసమాస్తృతజీర్ణకుటీరాదపికటీకృతాముదరిదారిద్ర్య సముద్రమజ్జనోన్మజ్జనాద్యాయాస పరిశ్రాంతవియోజితబాల్యసఖకుచేలం। హాటకోజ్జ్వలచేలం*

ఇంద్రధ్వజమహోత్సవానాచరణజాతామర్ష శేఖర
ఘోష ప్రేరిత పుష్కలావర్త కాభిధధారాధరవర్షితశిలావర్షబాధానివారణహస్తకనిష్ఠికాంగుళీ విన్యస్తాతిమస్తృతోన్నతసమస్తజంతుసంతానాశ్రితగోవర్ధనాచలేంద్రం॥ యదుసత్కులార్ణవపూర్ణచంద్రం॥*

నిజభీకరముఖవినిర్యద్విషజ్వాలికావలికావలేహనవిచేతనీకృతవియచ్చరధిగసరిత్కరకాళీయోరగ మణిమండితఫణామండపాభ్యంతరతాండవకేళీవినోదం। కృతగోపికామోదం॥*

కుండినపురవరాధీశ్వరభీష్మకరాజకుమారికారత్నతరోరోజసరోజకుట్మలసంకుమకుంకుమపంకిలవిశాలవక్షస్థలం। నిస్తులం

సాంద్రతరశరచ్చంద్ర చంద్రికావిసర్గలవమందస్మితాననసుందరవదనారవిందం। రదనజితకుందబృందం॥*

రాపుకులకలశార్ణవసంజాత శ్రీవేంకటకృష్ణాచలపతి రంగారాయ మహారాజాఖ్యాతిఖ్యాత భక్తాగ్రేసరనిరంతర

సంపూజిత చరణారవిందం। శ్రీగోవిందం॥*

వివిధవిచిత్ర శిల్పకల్పనావిశోభితగేహాళీకవాటస్తంభవి భ్రాజితశుభ్రకిరణ శరదభ్రపరిశుభ్రాభ్రంకష ప్రాసాదరమ్య హర్మ్యగోపురమహోవైభవపశ్యజ్జననేత్రానందకర బొబ్బిలీపురవరనిశాంతం వేంకటరావుార్యదాసమన స్సరసీరుహావాసంతం। భవంతంభజామి॥*

సంధి॥ ఇట్లనుచుభక్తితో పురందరనందనుండు తన్నుసభినుతింప ముకుందుండు సంతుష్టాంతరంగుండై యతనిదీవించి కౌగలించి యేమనుచున్నాడు॥*

దబాకారు రాగము, ఆది.

వినుము ధనంజయ విశదంబుగా నావూట॥ వినుము॥ మనమున సంశయంబుమాను కోరికదీరు॥ వినుము॥ ఇతరులెరుగకుండగా। యతివై యుండినరే। పతిరమణుండిటకు। వచ్చిసత్కరించును॥ వినుము॥ వర్షాసమయము చేర। వచ్చెనేవచ్చుదాక। హర్షముతో రైవత। కాద్రియందుండుము॥ వినుము॥ బొబ్బిలి రంగారాయ। భూపాలునేలు నేను గొబ్బునసీకు। శుభము। గూర్తునిశ్చయమునమ్ము॥ వినుము॥*

కృ॥ ఓపురందరనందనా॥

అ॥ ఏమిస్వామీ॥

కృ॥ మూట॥ రేవతీపతియతులయందతి భక్తిగలవాడుగా పున నీవీరైవతకాద్రియందు మునివేషధరుండవై యుండు వేని వరదపాయసంబను నుత్సవపు నెపంబున నిచ్చటికతనివోగ్జాని

వచ్చేదనతడు నిన్ను యథార్థయతిగా భావించి సత్కరించి సుభద్రను నీకు పరిచర్యలనొనరింప నియోగింపగలడు తదనంతరంబున నీయిష్టంబుసిద్ధించుంగాన మేమువచ్చు పర్యంత మిరైవతకాద్రియందుండుము వనాఖండలనందనా॥ *

అ॥ మంచిదిస్వామి॥*

సంధి॥ ఇట్లానతిచ్చి యచ్యుతుండ దృశ్యుండై చనెను॥*

ముని వేషధరుండగు నర్జునుని తెర ద్విపద.

హరియాజ్ఞచే నప్పుడయ్యర్జునుండు। త్వరతోడనియతు డై తనరిసీరాడి। మకుటంబుచేమించు మస్తకంబునను ప్రకటంబుగాజటాభారంబుదీర్చి। మృగనాభిపంకంబుమీరు నెన్నుదుట తగనూర్ధ్వపుండ్రముల్ ధరియించిమంచి। పసిడిపుట్టము చేతభాసిల్లు మొలను। పసగలకాషాయ పటముధరించి। యక్షయదానోదకాంచితంబైన దక్షిణపాణిని దండమూనుచును। శింజినీకిణగణాంచిత వామహస్త। కంజాతమున గుండికను వేగబట్టి। పులితోలుతనదు వీపున చాల మెరయ। నలతులసీ మాలల రుతదీపింప। కటి వేల్పులిరుగూడ కరమునదాల్చి। మణువక పద్మాక్షమాల ద్రిప్పుచును। వదలక నెప్పుడు వనజోపవాన। పదములదంతపు పావుకల్ దొడగి। నారాయణాయను నామమంత్రంబు। పారెసారెకు తాను సంస్మరింపుచును॥ కాయజుపెను బారికాంతనుగోరి। మాయ వేషముదాల్చె మౌని చందమున॥*

శహానా రాగము, ఆది.

పురుషోత్తమ నారాయణ శౌరీ। మురితనూరకంసాసుర వైరీ। నరహరి నారదముని గానలోల। హరిశ్రీకౌస్తుభహారహరీహరి॥ పురు॥ మధురభాష తాపసహృత్సదనా। మధుసూదనరిపుభీషణ కదనా। కుధరజాపతివినుతహతదితిసుత గోవర్ధనధర దేవహరీహరి॥ పురు॥ అమలవినీలాంబుదనిభగాత్రా। కమలజవందితఘనచారిత్రా। కమలాచిత్త సరోరుహదినకర। నమదమృతాశననాథహరీహరి॥ పురు॥ ఝషకమఠకిటినృహరివటుభృగుజవైరి। జయవాహన రామరామశౌరి। విషమహాలోచన బుద్ధరూపభా। వికల్కిరూపనవేషహరీహరి॥ పురు॥ రంగరాయపాలక జగదీశ। మంగళనిధిబొబ్బిలిపురవాస। రంగత్కోటిరథాంగకలితకర। మంగళతరంగ తురంగహరీహరి॥ పురుషోత్తమ॥*

(నారాయణ- నారాయణ- నారాయణహరీ)

సంధి॥ ఇట్లర్జునుండు యతివేషధరుండై రైవతకాద్రియందు నివసించియుండ నంతనక్కడ ద్వారకాపట్టణంబున బలభద్రుండు సభకువచ్చు సందర్భంబెట్టులనిన॥*

బలరాముని తెర ద్విపద.

వినుడు నేవివరింతు విశదంబుగాను। సనకాదిమునులెల్ల సంతసించంగ। నధరమర్త్యుల యేపడగింప। సాధురక్షను సంతసమ్మునబూని। కృష్ణున శేషాంశగామిన్నె నేడు। కొన్నాళ్లు దేవకి కుక్షినిబెరిగి। తరువాత రోహిణీ తరుణి గర్భమున। బెరిగిపుట్టుటచేత పృథివిలో నేను। సంకర్షణుండను సంజ్ఞ ధరించి।

పంకేజనేత్ర రేవతిపెండ్లియాడి। యతివేగమున ప్రలంబాదిరాక్షసుల। గతజీవులను జేసి ఖ్యాతివడసితిని॥*

యమునా రాగము, ఆది.

వినుడు నే వివరించెద నావృత్తాంతమును ॥ వినుడు॥ ఘనమైన శేషాంశమున బుట్టినట్టివాడ ॥వినుడు॥ నీరాడరమ్మన నేరక లెక్కగొనక। యారవితనయ గర్వమడచినయట్టివాడ ॥వినుడు॥ గట్టిగ ప్రలంబుని। కరమున నొడసిపట్టి। మట్టిగొట్టిచు జెగ జెట్టియనబరగువాడ ॥వినుడు॥ రంగభూరమణుని। రక్షించు శ్రీబొబ్బిలి। యంగజజనకున కగ్రజుండబలుడ॥ వినుడు॥*

సంధి॥ ఇట్లువచ్చిన హలింగాంచి వనమాలి యేమనుచున్నాడు ॥*

కృ॥ తే॥గీ॥ ఇందు సన్నిభగాత్ర నీకిదె జోహారు। హేమ గుణగణసూర నీకిదె జోహారు। వృమలనీలాభచేల నీకిదె జోహారు। మదిరపుద్విపసింహ నీకిదె జోహారు ॥*

కృ॥ నమస్కారం బొనరింపుచున్నాను బలరామ॥

బల॥ దీర్ఘాయుష్యమస్తు. ॥*

సంధి॥ ఇట్లాశీర్వదించి శౌరింగాంచి సీరి యేమనుచున్నాడు*

ఆట వెలది॥ పరిణయంబుసేయ పరికింపనీడమ్మె। నీడుగానివరున కీవశంబె। మనసుభద్ర నెపుడు మనసుభద్రముసేయు। వరునకొసగవలయు వారిజాక్ష ॥*

మనసుభద్ర పెండ్లిసేయుటకు తగిన యీడుగానున్నది ముకుందా॥

సంధి॥ అనిన వనమాలిహాలింగాంచి యేమనుచున్నాడు॥

కందార్థము,

బాలయగు మనసుభద్రా। నీలాలక పెండ్లికింత నీకువిచారం। బేలావిజయుండుండగ। నీలాంబర, యొరుల వెతుక నీతియె రావూ। శాత్రవసంఘాతవిరామ। భూతలమునసతని ఖ్యాతి వినుచునిన్ని। రీతులదల చికిరీటి నెన్నకయుంట ॥నీతియె రావూ।

మనసుభద్ర కర్జునునికన్న తగినవరుండెవ్వండు బలరామా ॥*

కందార్థము.

కనకాంబరవినుదుర్యో। ధనుడుసుశీలుండు మిగుల ధనవంతుండున్। ఘనదునుదాతయుభోగియు। ననఘుడుమచ్చిన్యపార్యుడతనికిదప్పన్। పరులకునివ్వామతిని నేనొప్పన్॥ గతివిసింతమద। కరిమనసోదరి। యితరులకునుదగు నే। మేలయీవంట॥ లతనికిదప్పన్॥ *

బల॥ శ్లోకము॥ విద్యాశౌర్య ధనాశ్రయోగుణనిధిః ఖ్యాతోయువాసుందర। స్స్వాచారస్సుకులోద్భవో మధురవాగ్దాతాదయాసాగరఃభోగీభూరి కుటుంబవాన్ స్థిరమతిఃపాపత్రిత హంతాబలీ। జావ్యాతాపరివర్నితః కపివరైరేవం విస్తృతమః॥ అన్నట్లు॥ విద్యయు, శౌర్యము, ధనము, గుణము, ఖ్యాతి, పిన్నవయసు, సౌందర్యము, ఆచారము, యోగ్యకులమందు జననము, మధుర వాక్కులు, దాతృత్వము, దయ, భోగిత్వము, విశేషకుటుంబము, స్థిరమతి, పాపశూన్యతయు, బలము గలవానికి గన్యనీవలయునని యున్నది గావున దుర్యోధనుడికి

యుగలవాడతనికి మనసుభద్ర నీవలయుననియున్నది నీవిందు లకువూరు బల్కకుము వూరజనకా॥ *

సంధి॥ ఇట్లనిన యన్న భావంబెరింగి శ్రీకృష్ణుండూరకుండి కొన్ని దినంబులు గడచిన పిమ్మట నొకనాడు బలరాముంగాంచి యేమనుచున్నాడు. *

కృ॥ కం॥ అల రైవతకాచలమున। జెలగుచునుత్సవము సేయజింతించితిరా। వలయును నీవచ్చోటికి బలరామా శతృభీమ పాపవిరామా॥*

మాట॥ రైవతకాద్రియందు వరద పాయసంబను మహోత్సవంబు సేయదలంచితినీవురావలయునుబలరామా॥*

కృ॥ మా॥ ఓ మంత్రివర్యులారా॥*

మం॥ ఏమి యాజ్ఞ స్వామీ॥*

కృ॥ మా॥ వసుదేవుండు మొదలగు యదుశ్రేష్ఠులకు దగిన వాహనంబులరావించి రుక్మిణీదేవి మొదలగు పట్టమహిషీజనంబులకు షోడశసహస్రరాజకన్యాజనంబులకు హాటకాందోళికలను దెప్పించినానును బలరామునకును సైన్యసుగ్రీవమేఘపుష్ప బలాహకంబులను తురంగంబులంబూన్చిన తేరుదారకసహితంబుగ దెప్పించి రైవతకాద్రియందలి యుత్సవంబు జూడ బయలువెడలంజేయనన్యోన్యకార్యకరుల కాజ్ఞాపింపుడు మంత్రివర్యులారా॥*

మం॥ మంచిది స్వామీ॥*

సం॥ తదనంతరంబ నిజాజ్ఞాప్రకారంబున మంత్రులుసమకూర్ప శ్రీకృష్ణుండు బలరామసహితంబుగ రైవతకాద్రికి బయలుదేరు క్రమంబెట్టిదనిన॥*

ధన్యాసి రాగము, ఆది

రంగుగ రైవతకాద్రికి వెడలెను, రాముని తోగూడి। మం గళతూర్యరవంబులు చెలగగ।రంగరాయపాలకుడగు శ్రీహరి రంగుగ॥ అలసాంబుడు సాత్యకియును ప్రద్యు। మ్నానిరుద్ధను దేవులాదిగా।గలవారలుగావలసినవాహన। ములనెక్కి-రా గ మునిహితుడగుహరి॥ రంగుగ॥ శ్రీరుక్మిణి సత్య జాంబవతి యును। నారీమణియగు నాలక్షణయును। చారుగాత్రిమిత్ర వింద మొదలగు। వారుపల్లకీలనెక్కి-రా హరి॥ రంగుగ॥పాలు పెరుగు వెన్న నేతిపనటులు। చాలగాను పనస చూతఫలములు। వేలకొలది ననటిపండ్లగొలలును। వేగగొనుచు యదువులురా గనుహరి॥ రంగుగ॥*

సంధి॥ ఇట్లు రైవతకాద్రికిన్ జనియచ్చట నుత్సవంబునెర పి యప్పర్వతంపుసొంపు పరికింపగోరి సీరియుశౌరియు సపరి వారంబుగ బయలుదేరి యొక్క- గుహచెంతకుంబోవనంత నచ టముని వేషధరుండగు నర్జునుండేమిసేయుచున్నాడు॥ *

పున్నాగవరాళిరాగము, చాపు.

దేవానిన్నేనమ్మితి। మహోను। భావాబ్రోవుము సమ్మతి। దే వేంద్రముఖసర్వ। దివిజనుతపదరా। జీవరక్షిత జీవచేరబిగియ రావ॥దేవ॥ ఎన్నివిధంబులను। బ్రోవుమని। నిన్నునుతించినను। కన్నులజూడక నున్నావదేమినీ। కన్నదేవుడెచటనున్నాడురా దేవ॥ దేవ॥ కామాదివర్గమును। కడద్రోయుచు। నీమోహన

రూపము। వేమారుధ్యానించి। విన్నవించితిచాల। శ్యామలాంగ శామి। శతసుందరదేవ॥ దేవ॥ కరిప్రహ్లాదాదులను। గాచితివన్న। ఘనతలాలించినాను। వరరంగరాయభూ। వరపోషబొబ్బిలి। పురవరనిలయమో। పుణ్యాత్మకదేవ॥ దేవా॥

సంధి॥ ఇట్లు పద్మాసనాసీనుండై భగవధ్యానంబు సేయుచున్న కుంతీకుమారుంజూచి యతియను భ్రాంతిచే రేవతీకుమారుం డేమనుచున్నాడు॥

నాదనామ క్రియ రాగము.

చాపుతాళము.

మునివర్యభవచ్చరణ। వనజములకిదె వందనము। కనకరురత్న మకుటంబుసోకగ॥ మునివర్యా॥ ఏడనుండియీడకువచ్చితిరి। యేతీర్థ యాత్రలకేగితిరి। పోడిమితోనే। పుణ్యభూములుగంటి। రీద్వారికమీకు నెంతధన్యాత్ములో॥ ముని॥ వసుధరంగరాయనేలు। వరబొబ్బిలీవాసు నెంతో। మసలకభజియించు మహాత్ములుమీర। లసమానమోగని రూధులతిశాంతులు॥ ముని॥బల॥నమస్కారమయా స్వాములవారు॥ అ॥ నారాయణ॥ బల॥ ఏమే క్షేత్రంబులు వీక్షించినారు మునికులసార్వభౌమా అ॥ము॥సీ॥తిరువరంగంబును తిరువలయూరునుతిరుకణ్ణపురమును తిరువమోధ్య।తిరునిన్నవూరును తిరువలికేణియు।తిరునీర్మలయునల తిరుకుళుంద। తిరువనందపురంబు విరువిత్తువకోడు॥ తిరుకోట్టియూరును। తిరువెళకిరి। తిరువల్లైవాళును తిరుకురుంగుడియును। తిరుపుల్లింగుడియును తిరుపతియును। కాంచిశ్రీవిల్లి

భుక్తూరు ఘనతనొంది। కాలకంధరుడుండెడి కాశీపురము। మొ
దలుగాగల దేవతాసదనములను కన్నదోయికి పండువుగా గ
నంటి॥

బల॥ ఏయేనదుల స్నానంబులాచరించితిరి మునికులవర్యా

అ॥ము॥శ్లో॥ భాగీరథీ శోణనదీ కాళిందీచపినాకినీ। సర
యూః కౌశికీసింధు నర్మదాగండకీతథా। కృష్ణవేణీ తామ్రప
ర్ణీవిమలాచ సరస్వతీ। గోదావరీ వంశధారా। గోమతీమణిక
ర్ణికా॥ *॥

అ॥ము॥ యనునివి మొదలుగాగల పుణ్యనదులలో స్నాన
ములాచరించితిమి॥*॥

సంధి॥ ఇట్లుపలికిన నమ్మాయాముని పలుకు లకుసంతసిల్లి
తన్మౌనింగని బలరాము డేమనుచున్నాడు॥*॥

కందార్ధము.

వెన్నుడజడదారులలో। మిన్నలువీరలనుగొంచు మిక్కిలి
భక్తిం। గ్రొన్ననభవనంబుననిడి। చిన్నిసుభద్రన్మనంపు సేవమె
నర్పన్॥ యీవరముని। భావమెలర్పన్। భావింపగాపుణ్యా। పా
మునమనముల్లు। పావనముగజేయు। వేదద్విరిటగాన॥ సేవమె
నర్పన్- యీవరముని భావమెలర్పన్॥*॥

బల॥ ఈ స్నానము మనయింటికి బవిత్రతనొందిం
నేతెంచిరి గావున వీరికుపరిచర్యలొనరింప మన సుభద్రనం
ము కనకాంబరా ॥*॥ —*—

కందార్ధము.

విపయాప్సన శాలియుదిభు। వన మోహనమూర్తియితడి

పరచిత్తంబుల్। గనరాదమీనివశముగ। బసపగ నెటులౌను కన్య పాపవిదూరా॥ యాదవకుల। దీపావతార। తాపసులనినమ్మ। దగదుమీలదాని। చేపట్టినయట్టి తాపసుడెసాక్షి ॥పాపవిదూర॥

మాట॥ యౌవనశాలియు సుందరుండునగు వీనికిపరిచర్య లొనరింప సుభద్రనెట్లుని యోగింపదగు తాపసులనినమ్మవచ్చునా। మున్నుపరాశరమహాముని మీలకులంబునజనించిన మత్స్యగంధింబొందలేదా। బలంబుగావిచారింపుము ప్రలంబవైరీ॥*॥

సంధి॥ అనియిట్లనిన రుక్మిణీకాంతునితో రేవతీకాంతుడే మనుచున్నాడు ॥*॥

బల॥కం॥ అపరాధమానుహరినీ। వెప్పుడైనను బలుకకిట్టులీ। దృ[illegible]ము న్నుపచారికలిలకన్నెలె। తపసులపై సంశయింప ద[illegible]ష్ణా ॥*

[illegible]మాట॥ మున్నుమనమేనత్తయగు కుంతీదేవి మొదలగువారు [illegible]సత్తములకు సేవజేసి వారలకరుణబడసిరి గావున ము[illegible]పై సంశయింపదగదు మదుద్దేశప్రకారం బొనరింపుము శ్రీకృష్ణా ॥*

సంధి॥ యిటులపల్కిన యన్నపల్కులకుసంతసిల్లి తత్క్షణంబ సర్వయాదవులతో మాయామునియగు సవ్యసాచిని ద్వారకానగరంబునకు దోడ్కొనిచని తన్నగరోపాంతోద్యానవనంబున నొక భవనంబుననుండ విన్నవించియున్నయెడనే తద్వృత్తాంతంబంతయు నంతఃపురకాంతలచే దెలసి సుభద్ర శ్రీకృష్ణునిసన్నిధికి వచ్చుమార్గంబెటువలెను ॥*

—*సుభద్ర తెర ద్విపద.*—

శ్రీరంగమకుకీర్తి శృంగారమూర్తి। చామసీరదవేణి సైకత

శ్రోణి। వారిజాయత నేత్రి పరమచారిత్రి। నీరేజసదృశ పాణి నిత్యకల్యాణి। ముఖజితవిధుబింబ। స్ఫురదోష్ఠబింబ। నఖజితతారాళి నయగుణపాళి। చతురవచస్తోమ। సౌందర్యసీమ। కుందరదశ్రేణికోకిలవాణి। సుందరాలకజాలశుచితాలవాల। కరుణాసముద్రచక్రినియాసుభద్ర। తెరవలుకొందరుదెచ్చిన తేట। పన్నీటజలకంబుబాగొప్పసల్పివన్నెమీరగపట్టువల్వమైదాల్చి। యొద్దికగారైక నొడలంటదొడగి। ముద్దులొలెకెడు మొగమునబొట్టుబెట్టి। మురుగులు కంకణమ్ములు బావిలీలు। శిరిపట్టిచెవులపూల్ చేర్చుకఱిబొట్టు। కెంపులనత్తురాగిడి నెలవంక। సొంపైనరత్నాల సూర్యచంద్రులును తళతళమనెడు యొడ్డాణంబుపసిడి। మొలత్రాడు మేల్ వజ్రములజడతాళి। తులలేని బాజుబందులు నుంగరములు। నలరుబంగరుటందియలు పావడములు। గిలుకుమట్టెలు చిటికెనబొద్దులాద। గాగలనగ లెల్లకడు వేడ్కదాల్చి। వేగశ్రీకృష్ణుని పిరిదికివచ్చె ॥ సవినయంబుగభక్తి సంపదనెగడ। సవమోవిలాసినుల్ సరసనుబొగడ ॥*

జుజావంతిరాగము, చాపు.

అరుదెంచెవింతగానప్పుడు సుభద్రి యనుకన్యకామణి। కరివరగతి।నరు।ధరరంగారాయేంద్రి గరుణించుబొబ్బిలి।పురశౌరి నెదనుంచుచు।నంజలిబూనుచు ॥నరుదెం చె॥ క్రన్ననసంపంగి తైలమునసిరసంటి గంధంబు మెయినలుగిడి। పన్నీటజలకంబులాడిబంగరుపూల। పట్టుపుట్టముగట్టి। పన్నగపావడధరియించి వేగమెపైతాణి రవికదొడగి చెన్నలరారు పసిడియొడ్డాణ్ణ

మునుంది చెలికైదండయొసగగా। రమ్యముగా॥ నరు॥ కనక కంకణములు కర్ణభూషలు దండగడియము లందెలును- మొన రవలు చెక్కిన మురువు లుంగరములు। ముద్దుముత్తెపు పేరులు। ఘనమైనమగరాల జడతాళిసిరిపట్టె ఘుంటలకటిసూత్రము। దాల్చుచు వేగ॥నరుదెంచె॥ ముక్కుముంగరయును పక్కరాపతకము మురువుబాజుబందులు। కొప్పుకార్రు మెరుపురంగుల నేలు వంకీలుసందనంపు బవిరెలు। చక్కనిశశిపువ్వుచంద్ర సూర్యులునాను చంద్రహారంబులును। మక్కువతోదాల్చి మల్లెపొగడసరులు మానినితనకొప్పున। ప్రాణిబిరాన॥ *

కం॥ వందనముభక్తచందన। వందనముముకుంద కృష్ణవందనముహరీ। వందనమునందనందన వందనముపతంగశయన వనరుహనయనా॥ *

కృ॥ దీర్ఘాయుష్యమస్తు శీఘ్రమేవవివాహసిద్ధిరస్తు.

సంధి॥ఇట్లాశీర్వదించి సుభద్రంగాంచి బలభద్రానుజుండేమనుచున్నాడు॥ *

తోడి రాగము, అట.

అమ్మా రావమ్మా। యతిసేవకు। బొమ్మా మాయమ్మా। ఇమ్మహి రావురంగేంద్రు బోధిచు నన్ను। నెమ్మదిలోపల నమ్మియున్నవా॥ రమ్మరావమ్మ॥ కామాదులబల। లోబరచిన। ఘనులువీరబల। స్వాములవీరల చక్కగానిప్పుడు। వేమరునీభక్తి విలసిల్లపూజింప॥ వమ్మా॥ మునిగోరువాని। నీవెప్పుడు। మోదముబూని। మొనరగజేయుచునున్న నీమమన। మునసున్నయ

భిమతములు ఫలియించునో । యమ్మా ॥ అతిభద్రముగను। యు
తికుపచార। మతులితముగను- క్షితిమనసుభద్ర సేయ నేర్పరియ
ని।యతికుతుకముతో నా।హలినాతో జెప్పె॥నో యమ్మ॥రావమ్మ॥

సీ॥ పంచాయుధంబులవానిదలంపుచు। పంచాయుధంబుల
వానిదోశ్శిద్విజవాహులీలల వేడ్క-వర్ణింపుచు।ద్విజవాహులీ
లలదృష్టినిడక। ప్రద్యుమ్న వరమంత్రి పఠనంబు జేయుచు। ప్ర
ద్యుమ్నవరమంత్రి పఠనముడిగి। కామోద్భవావహ। కథలను
వినుచును। కామోద్భవావహ। కదలవినక। వరలుచున్నట్టి స్వా
ములవారుమీకు। నతనుముదమున పరిచర్యనలరుదేని భూరిక
ళ్యాణసంసిద్ధి బొందెదీవు। శంకనొందకు మాయమ్మ జనుమ
కొమ్మ ॥ *

సంధి॥ అనియిట్లు శ్రీకృష్ణుండానతిచ్చిన॥ *

సీ॥ నిటలతటాలోల కుటిలతరాసితా। లకలలోతోడి బాలిక
లతోడ। సుందర కంచుకబంధీ కృతోరోజభరము తోనాట
కాంబరము తోడ। కేళీమయూరీమ। రాళీముఖాండ జాత
ములతోనగల మొత్తములతోడ। పరిచర్య కరణతత్పర నిర్మ
లంబైన। మనముతో కరిణీ గమనముతోడ॥ తే॥ గీ॥ సకలఫ
లవృక్ష ములచేత సన్నుతింప। దగిన యుద్యానవనిని సౌధమున
మాయ। తపశ్శియై యున్న యర్జును దరికివచ్చె। రమ్యగుణ
పేటి యా సుభద్రావధూటి. *

సంధి॥ ఇట్లువచ్చి మాయాముని వేషధరుండగు నర్జు
నుంగాంచి యేమను చున్నది॥*

సుభద్ర॥ కం॥ వందనము మౌనిచంద్రా। వందనమిదె తా
పసేంద్ర వరగుణసాంద్రా వందనము పుణ్యచరితా। వందన

ముదయాసమేత వరమోగరతా॥*

అ॥ నారాయణ॥ నారాయణ॥ నారాయణ॥*

సం॥ ఇట్లు నమస్కరించి యన్నల పంపున నమ్మాయా ముని కుపచారంబులు సేయు క్రమంబెట్టిదనిన॥*

ముఖారీ రాగము, ఆది.

ఉపచారములు చేసెసుభద్ర॥ యమ్మాయ తపసికి॥ నుపచా ర॥ తపమును నెపమిడి। తలపులు వేరై। కపటవేషముదాల్చి। జపియించువానికి॥ నుప॥ సొగసు బంగారు టంగెలుగదల। వి న్నపమేమునినాయో। రగనుండి దేవపూజకుసామాలు। పొగడలు పొ న్నలు। పొగడ తగినసంపెగలు మల్లెలును మొగలి విరులు జాజి గులాబిపూల్ తొగలుమొల్లలు కెందొగలశోకములు తోటలకేగి తెచ్చి॥ యుపచారము॥ చక్కని పసిడిపీటపైమీరు వేంచేయుండనుచు। నెక్కువైన ఫలాహారములు అక్కర రిశయు నామువడలు మేల్ చక్కెర తేనెయు స్వాదుఫలం బులు చక్కిలంబులును శాల్యన్నంబును మక్కువతో తాము రిమురి గూర్చుచు॥ నుపచార ॥ తోడుగ రంగరాడ్విభు బ్రో వ। బొబ్బిలికాపురము। వాడైన కృష్ణుచెలియ లావేళ। వే డుకముని దను। జూడ్కరైకముడి। వీడపయ్యెద జీరాడమధ్యను సియాడ గురులుకమ। లాడ జడయుతూగాడ। మిక్కిలిభక్తి। తోడతన చెలులుగూడగ త్వరతో॥ నుపచారము॥*

రా। యో వెన్నుడనీకిదె సుమనోజ్ఞయజ్ఞోప। వీతము ధృతభూధరా॥ ౫॥ కర్పూరాదివస్తు। కలిత శ్రీగంధము। గరుడగమన గొనుమా। యో। దర్పజనకతుం। డలముఖ్యభూషల। దాల్చినన్ దయగనుమా॥౬॥ పక్షివాహనహరి। దాక్షతలను గొను। పంకేజాయతలోచనా। జగ। ద్రక్షకపువ్వుల। దగనిన్నుపూజింతు। దాసావనాలోచనా॥ ౭॥ గోపాలసురభిళ। ధూపమాఘ్రాణింపు। కూరదానవభంజనా। భవత। మోపహానీకిదే దీపముబెట్టెద। నఖిలతాపసరంజనా॥౮॥ అన్నమమృతతుల్య। మతిభోగ్యసగుడని। నారగింపుము మాధవా। శ్రీ॥ మన్నారాయణకృప। మంచితాంబూలము। గ్రన్ననగొనుభూధవా॥ ౯॥ రాజవదనస। రో। జాతనాభనీ। రాజనమిదె శ్రీకరా। రవిరాజితరుచి హేమరమణీయపుష్పము రక్ష గొన్మాగుణాకరా॥౧౦ తారవిమలకీర్తి। సారనీకిదెప్రదక్షిణమర్పించెద। పిశా। ధారగోపీజార। దామోదరాన। మస్కారములొనరించెద॥ ౧౧॥

సంధి॥ ఇట్లు దినదినంబును దేవపూజ సేయుచు। సుభద్ర సేయుపరిచర్యల కానందంబు నొందుచు। నొకనాడు। మాయామధ్యంజూచి। మాయా మునివర్యుండేమనుచున్నాడు॥*

అ॥ ము॥ తే॥ గీ॥ కోటిమాట లికేలనామాట వినుము। చాన కొద్దిదినంబులలోన నీకు। పెండ్లిగాగలకళలెల్ల పెరుగగాను। గానవైనవిగంటి యోగమున నేను॥*

అ॥ ము॥ మాట॥ కొద్దిదినంబులలో పెండ్లిగాగలదు యోగదృష్టింజూచి చెప్పితి నికగంబుకంబుకంఠీ॥ *

సంధి॥ తే॥ గీ॥ అని సిగ్గుననపుడు మోమువంచి। నేనుజేసిన సేవలనెనరుమిగుల। నొందియిటులాడెనంచు దానూహ

చేసి కపటమునిగని యిట్టులకర్కిలికి పలికె॥*

సు॥ఓ యతి కులపట్టభద్రా॥ *

అ॥ ము॥ ఏమి. సుభద్రా॥ *

సు॥ కం॥ ఏయేపురముల జూచితి। రోయతికుల సార్వభౌ

మ యుత్తములగుకౌంతేయుల గనినారా మీ। రాయింద్రప్రస్థ

పురము నలరించితిరా॥*

సు॥ మాట॥ ఓస్వామీ మీరింద్రప్రస్థపురంబు పవిత్రత

నొందించినారా। పాండవులంజూచినారా వారు క్షేమంబు

గ నున్నారా॥* —*—

జంఝూటి, రాగము, ఆది.

మునివరానరుజూచితిరా। మీరెచ్చటనైన॥ ముని॥ అనయ

ముదివ్యదేశ। యాత్రలజేయునపుడు॥ మునివరా॥ పుడమికిప్ర

దక్షిణము। పొనరింపనతడు। వెడలినది తడవాయెను। బడలిక

లెరుగడు పరమసుకుమారుడు। మునివరా। దేవరకు తెలియని

దేదిమహాను। భావయేమనిజెప్పుదు। వావి మేనత్తకొడుకు।

బావగావలెనాకు॥ మునివరా॥ వరరంగరాయభూపాలు। నే

లు బొబ్బిలి పురవాసియౌ శ్రీగోపాలునిరతము గొల్చువాడు।

నీతివిశారదుడు॥ మునివరా॥*

సు॥ మాట॥ బడలికలెరుగక యెపుడతిసుకుమారుడైనయా

కవ్వడిపుడమిప్రదక్షిణము సేయుటకై వెడలెననివింటిని। తడ

వాయె। నిప్పటికిని రాలేదు। పుడమినిదిరుగునపుడెప్పుడైననాక

వ్వడిని జూచితిరా మునిసత్తమా॥*

అ॥ ము॥మాట॥ అతడెట్టిగుణంబులుగలవాడో యెట్టిరూ

బంబుగలవాఁడో చక్కగావచియింపుము చక్కెరబొమ్మా॥*

నాదనామ క్రియ రాగము
జంపె తాళము.

మునినాథయయ్యర్జున। నుసివర్ణన మొనర్ప।గను నావశంబె శే,
షునికైనవశమే ॥ముని॥ ఎగుభుజంబులవాడు। ఇంద్రనీలపుచా
య। నగుశరీరమువాఁడు నయవిచారుండు: నెతి వెండుక్రుసులవా
డు। చిఱినవ్వొలయుమోము। వఱలుచుండెడువాఁడు। వరగు
ణగణుండు- ముని -బవరిగడ్డమువాఁడు। పంకేజనయనుండు।
భువనమోహనమూర్తి। పుణ్యపురుషుండు- ముని- మృగరా
జమధ్యంబు మీఱుమధ్యమువాఁడు। చిగురువిల్తునికన్న సొగసైన
వాఁడు- ముని- పెనుకువనిసుమంత। వెనుకబారనివాఁడు। మన
మలరజేయు వెన్నునమచ్చవాఁడు॥ముని॥గాపురంగారాయ
రక్షించుబొబ్బిలి। దేవుడౌకృష్ణమూర్తికి ముద్దుమఱది॥*

సం॥ అనినవిని యమ్మా యామునియాభామినింగని యే
మనుచున్నాఁడు.*

కం॥ మనమలర భూమినంతయు। గనినారము తీర్థయా
త్రకై తిరుగునెడం। గనుగొంటిమి సంక్రందన। తనయునివమా
గ్గంబులోన తామర సాక్షీ.*

మా॥ సమస్తభూమండలము దిరిగి వచ్చుచుండు నపుడా
ఖండలాత్మజుని తో॥వలోజూచినారము - వేదండయాన.*

—*జంఝూటి, రాగము, ఆది.*—

సు॥ మానివర్యమోగధుర్యవమానరు నెటగంటిరి - వమానినీ

మార్గణంబులోన వానిగంటిమంటిరి-మానివర్యయోగధుర్య*

అ॥ము॥ చానగోకర్ణంబులోన। చాలజనములుంటిమే। నేనునతండ భేదముగ నే మెలగుచునుంటిమే॥ చాన॥*

సు॥ ఈడకుగోకర్ణమనున। దెంతదూర మోహనా। క్రీడితాను వేడుకతో। నీడకు రాదలచునా॥ యీడకు॥*

అ॥ము॥ చేడెరొ దవ్వేమిలేదు చెంత నెగోకర్ణమీ। వాడనెయున్నాడు క్రీడి। వనితరో యూహించుమీ చేడెరో॥*

సు॥ దేవరవారతని క్షేమము। దెలుపుటవినగలిగెను॥ సేవకిదే ఫలమునాదు చింత లెల్లదొలగెను దేవర॥*

అ॥ము॥ రావురంగా రాయభూమి। రమణు నేలు బొబ్బిలి। శ్రీవరు మరదికి నీకును। శీఘ్రమె పెండ్లియా చెలీ॥ *

అ॥ ము॥ క॥ ఓకాంతా స్త్రీకైవడి। స్త్రీకైవడి వేషమూనియేనుంటిగదే। రాకేందువదన నీవుప। రాకిక సేయకుము। పాండురాజసుతుండన్॥*

మాట॥ బహుదినంబులనుండి యిట్టిమాయాయతి వేషము ధరించి। నిన్నపేక్షించి యుంటిగాన। తుంటవిలుకానిములుకుల మంటనంటనీక। వెంట నేజంటగొని యుంటుమ। నిన్వేడుచుంటినో మచ్చకంటీ॥*

అ॥ము॥ తే॥గీ గంగ మొదలగునదుల మునుంగుఫలము। దేవసేవలవచ్చిన దివ్యఫలము। నిన్నుమరుకేళి నేలుటే నీలవేణి। మంచిలగ్నము మరిసంశయింప నేల॥*

మాట॥ గంగగోదావరి మొదలగు పుణ్యనదులలో స్నానమొనర్చినదానికి। ననేకదివ్యదేశంబుల సేవించినదానికిని। నిన్నుకన్నులవిల్తుని కేళి నేలుటచే ఫలమనిదలంచుచున్నాను గా

న మంచిలగ్నంబాసన్నమాయె క్రన్నననామనోరథంబు నెర వేర్పుముసర్పవేణి॥* —)*(—

జంఝూటి, రాగము, రూపకము.

వారిజాక్షినిన్నుగోరి। వలచినాడనే। కూరియడైనమారు డువిరి గోలలేసెనే॥ వారి॥ గమడునీదుసొగసు జెప్పగాను వింటినే। యదిమొదలిదివరకునిద్ర। రన్నదెరుగనే॥ వారి॥ అతి వసిశైక్షిలినిదిరిగి యతియునైతినే। వ్రతముచెడ్డసుఖము దక్క వలదె తాళనే॥ వారి॥ మంగళాంగి నిన్నెపుడును। మరువలే దుగా। రంగరాయనేలురమా రమణుదెరుగగా॥ వారి॥*

సం॥ ఇట్లు తననిజస్వరూపంబు దెలిపి మనోరథం బెరిం గించిన। నమ్మించుబోణితలవంచికొని। ఊరకున్న। నకన్య కామణి కరంబునసున్న రాచిలుకంజూచి సవ్యసాచి యేమను చున్నాడు॥ *

చ॥పరుడనుగానుమీచెలికిబావను।సూటిగమాటలాడదే।వ రుసగనైనమాట గలపందలపంబెను సిగ్గుమాటపై। జోరబడ నీగొ కింతయును। చోద్యమువున్నన వారితోడనే। తమణులు మాటలాడెదరు దానికినేమన నేరగానమో। కరగతకీరమా। పలుకగాదగదే నినుగూర్చియైనతాన్॥ *

మాట॥ లోకంబుననుత్తమ కన్యకలకు మన్ననవారితోడ సంభాషింపక మిన్నకుంటనైనె జంబుగాన యీచాన నాతో మాటలాడకున్నను నీతోనైన నేనాడుమాటలకుత్తరంబుచెప్ప వలదా పలుకుబంగారమా యో రాజకీరమా యిదిన్యాయ మా॥ *

సంధి॥ ఇట్లు తన్నుద్దేశించి పల్కు పాండవోత్తమునకు నుత్తరంబు జెప్పదలచి యప్పుడు కాళి నిరాజకీరముంగాంచి యేమనుచున్నది॥ * —(*)—

హిందుస్తానీ, కాపీ రాగము, ఏక

విన్నపము సేయరాదే। వన్నెమీరముద్దు చిలుక॥ విన్నపము॥ తిన్నగవారాడుదానికి। తిరుగమధురసంబు జిలుక॥ విన్న॥ ధర్మమే మీవంటివారికి। తాళకింతతత్తరింప। నిర్మలగుణమణిసమాజ। నెమ్మదిచలమూనకుడని॥ విన్న॥ పెద్దలున్నారెరిగివారు। పెండ్లిసేయగలరీలోన। నిర్ధరముబనూపలోకు। లెట్టురట్టుబెట్టరనుచు॥ విన్న॥ చెలగుచు వేంకటశ్వేతా। చలపతిరంగరాయభూప। తిలకునేలుకృష్ణుని నెచ్చెలీ నేరములెన్నకుడని। విన్నపము॥

అ॥వు॥ జీవారిజాక్షి మీవార[illegible]పెండ్లి సేయుట లెన్నడు। నా మనోరథంబు నెరవేరుట యె[illegible]దమృతం విషమను మాట వినలేదా జాలమేల[illegible]ణీ॥ *

హిందుస్తానీ, కాపీ రాగము, రూపకము.

౧ తమినిలుపజాలలేనె। తాపము చల్లార్పవే॥ తా॥ మోహమును వేగదీర్పవే॥ తమినిలుప॥ *

౨ [illegible]లికిచిలుక తేజవాని। ములుకులకిక తాళనె॥ ములు॥ ఋా॥ చలము దేలగోలనే॥ తమినిలుప॥ *

౩ తరుణికోయ వేళనేమి। దయనుగోరుచుంటినె। ద॥ నే॥ పడగానటంటినే॥ తమినిలుప॥ *

౪ చెలియరో యీనాడెగాదే॥ చిన్ననాడెగోరితి॥ చిన్న॥ నం గలయుమనుచు జేరితి॥ తమనిలుప॥*

౫- భామబతిమాలినను। మోముని టులవంచకే॥ మో॥ సి॥ గ్గె మియు నీవుంచకే॥ తమినిలుప॥*

౬- మగువనే ననుమాటలకు। మారుబలుక వేలనే॥ మా॥ యీ। బిగువులేల చాలునే॥ తమినిలుప-*

౭- కాంతయెంత వేడినను। చింత సేయ నేటికే॥ చిం॥ అన్యో॥ పంతగించ నేటికే॥ తమినిలుప *

౮- రంగరాయ నేలురవరా। రమణుని ప్రియసోదరీ॥ రమ॥ విమ। లాంగి వినుతలోదరీ॥ తమినిలుప *

—*అర్జునుడు-సీసపద్యము-*—

వాయుపూరితవృక్షవరకోటరధ్వనుల్ ఘనశుభశాం ఖికధ్వనులుగాగ॥ పరభృతావళికృతపంచమస్వరములు। పటు తరతూర్యరావములుగాగ। శుకశారికాద్విజ ప్రకరారవంబు లు ద్విజవరాశీర్వచోవ్రజముగాగ। మందానిలవిలోలసుందర లతికావి। తతులెన్నదగునటీతతులుగాగ। తే॥ గీ॥ ననలపొద రిల్లు కాయవాసంబుగాగ। విరులపానుపు పరిణయవేది గాగ। నించువిల్తుడు పురోహితుడుగాగ। నబలగాంధర్వమున పెం డ్లియాడుదమ్ము.*

వ్యా॥ వాయు పూరితవృక్షకోటరధ్వనుల నెడు శంఖ ధ్వనులును। పరభృతావళి కృతపంచమస్వరంబుల నెడు తూ ర్యధ్వనులును। మందానిలవిలోల సుందరలతికావితతుల నెడున టీతతులును। శుకశారికాద్విజ ప్రకరారవంబుల నెడు ద్విజవ శీర్వాదములు। పొదరిల్లనెడు పందిలియు। విరులపాన్పనెడు వి

వాహ వేదికయు, మన్మథుఁడనెడుపురోహితుండును। వివాహ
మునకు నన్నియు సమకూడియుండెగావున గాంధర్వమ్మున వి
వాహంబాడరమ్మా ముద్దులగుమ్మా-*

సంధి॥ ఇటులబలుకుచు తన్నుంబట్టి కౌగిటఁజేర్పదమ
కింపబోవు టెరింగి యక్కుటిలాలక మెల్లనహస్తంబులు వద
లించితన మందిరంబునకుంబోయెనంత నక్కడ నుద్యానవనం
బున సుభద్రంగానక విజయుండు విరహాతురుండైయున్న క్రి
మంబెట్టిదనిన-*

—()—

ఆనందభైరవి, రాగము. త్రిపుటతాళము

విజయుఁడుస్మరశర। వివశుఁడైయీగతి। గజగమనసుమ
ది। కలువరింపుచునుండె॥ విజయుఁడు॥ రజతాద్రికీర్తి శ్రీవరం
గరాయు నేలు। గజరాడ్వరదా, యీ నా కార్యమెట్లవునని॥ విజ॥
పదికుఱచడిమైన। నింతియనుచు జూచి। కాదనివలవల। కన్నీరు
నించుచు॥ పామకొనినలతల। బడతిగ కౌగిట। నామకొనుచును।
స్వాదమునొందుచు॥ విజ॥ మలయపవనకిశోర। ములుసోకసో
లుచు। నలచందురుని వేడి। కళలకునోడుచు। నళిపంక్తిగని చెలి
జట। యనిభ్రాంతిపడుచును। చిలుకపలుకులువిని। చెలిబలెకా
నుచు॥ విజ॥ బొట్టుతా బెట్టెడు। పట్టైడెననుగాని। ముట్టెడన్న
ముతన। మోవియువాడంగ। నిట్టూర్పునిగుడించి। నెలతాయి
టులనను। రట్టుబెట్టకనిక చే। పట్టుమటంచును॥ విజయుఁడు.*

సంధి।ఇట్లు విరహాతురుండై వధూసాన్నిధ్యంబు గల్పించు
కొనియేమనుచున్నాఁడు.*

———

ముఖారీ, రాగము ఆది.

వలచివలయ లేని। వాడ వైతిగదా। వల రేనిబారికి। వశ మైతిగదా।చెలగుచు నెలతినా। చెంతజే రెనుగదా। యలికుల వేణిని నే। నయ్యో విడచితిగదా। వలచి॥ నే నేయర్జునుడన ని నే రక దెల్పితిగదా। పూనిగాంధర్వమున। పొందుమంటిని గదా॥ వ్ర ని నిసి కేల్బట్టి। మరలవిడచితిగదా। కానబేల వైతినిక। కాంతునో కననోగదా॥ వలచి॥ ముద్దుగుమ్మనె మ్మోము। ము ద్దాడ నైతిగదా। దిద్దితిలకమునోసట। దీర్చలేనై తిగదా॥ తద్ద యుపాలింప్లు। తగబట్ట నైతిగదా। యొద్దజేరినపుడె నా। యూ హదీర్చుకొన్ననైతిగదా॥ వలచి॥ చక్కెరబొమ్మ మోవి।నొక్క నైతినిగదా। గ్రక్కున కౌగిటబట్టి। కలయనైతినిగదా। చక్క నిపాయమునకు।సాఫల్యమదియేకదా। పక్క నుజేర్చిమనసు। భ్రమదీర్చుకోనై తిగదా వలచి॥ అంగజకృతబాధ। యధిక మాయెగదా। అంగనవచ్చియెన్ను। డాదరించునోకదా॥రంగ రాట్ప్రభు నేలు। నంగజజనకుడుపాస। గంగజేసిన మేలు। గా నైతిగదా॥ వలచి.*

శా॥ ఆ రేమంచు సుతించగా దగునహాహాయా ఖుం తిపాదక్కుల। య్యారేతమ్ములగేరు నాతివదనంబజ్జారి నేపోలు వా। హా రేచక్కనిగుబ్బదోయి విరిమెల్బంతుల్ నడల్ హంసి యానా రెయా చెలిజూచు టెన్నడొగదా యానందమ ప్నం డ నై **

సంధి॥ ఇట్లు విరహభరంబుననర్జునుండు ద్వ్యైవవనం బుననుండె నంత రుక్మిణీసత్యభామాది పట్టమహిషీ జనంబు

లు శ్రీకృష్ణునిసన్నిధికి వచ్చువారాగమంబెట్టిదనిన *

యాలలు, కాంభోజీ, రాగము చాపు.

వనజాయ తనయనలు। వరుసగానరుదెంచిరి। ఘనభూష ణముల ధరియించి। నైకలదొడగి। కనకదుకూలముల వెలయించి॥వన॥ కరకనకకంకణములు। ఘల్లుఘల్లుఘల్లుమనగ। చరణ మంజీరారవంబులు। చెవులకానంద। మిరవుగనుజేయుచుండ గా॥ వనజాయత॥ శ్రీరుక్మిణి సత్యభద్ర। చెలిలక్షణమిత్ర విందు। నారీమణియైన కాళిందీ। యానాగ్నజిత్తి। ధీరజాంబవ యననెనమండ్రు। వనజాయత॥శ్రీరంగరాయవసుధా। సీమం తినీవల్లభునకు। కోరికలొసంగుబొబ్బిలి। గోపాలబాలు।కోరివ రియించిమించిన- వనజాయత.*

సంధి॥ ఇట్లువచ్చిన నిజభార్యలమన్నించి యందరిపట్టపు హిషియగు రుక్మిణీదేవింగాంచి శ్రీకృష్ణుండేమనుచున్నాడు.

వసంత, ఆది.

వినుము రుక్మిణీరమణీ। వీనులలర॥ వినుము॥ వనపు ష్పవనినున్న। మునిమునిగాడర్జునుడు॥ వినుము॥ మనసుభద్ర కైయిన్ని। దనములిచటనుండె॥ మనమాతనికి పెండ్లిమానక సే యవలె॥ వినుము। బలరామునకొకింత। దెలియకుండగ జేయ। వలెదెలసిననొప్ప। డలివేణినిజమిది॥ వినుము॥ వరరంగరాయ విభు। గరుణింపుచున్నాము। వరమిత్రుడైన పార్థుని। వాంఛి తమొనగూర్తుమ॥ వినుము.*

కృ॥ ఓప్రాణనాయకీ॥ రుక్మిణి॥ ఏమిప్రాణనాథా.**

తే॥ గీ॥ ఇన్నిదినములు పరిచర్య లెలమి జేసి। వనితమునిగా నునీభావనన్ తెలిసి సిగ్గునసుభద్రమన యిల్లు జేరెగాన।తరుణిభోజనమిడబొమ్మునరునకిపుడే. *

వరా॥ ఇన్నిదినములన్నరునకు పరిచర్యలన్నియుంజేసియు కన్నెరో మునినిగాను। నీకైయిటుల వేషము ధరించితినే నర్జునుండనని సిగ్గునన్నగజగామినిమనయిల్లు జేరెగాననీ వరిగినరునకు భోజనమిడుచుండుము పడతీ.*

సంధి- ఇట్లురుక్మిణీదేవి తనమనోనాథుండగు కృష్ణునాజ్ఞగైకొని।దినదినంబర్జునునకుభోజనమిడుచుండె। నంతయంతఃపురంబున। దురంతకంతు వేదనచే సుభద్రయుండుక్రమం బెట్టిదనిన. *

—(*)—

ఎదుకులకాంభోజీ రాగము, త్రిపుట.

ఏలమోసబోతినిక నేమిసేతునే। నికనెట్లుతాళుదును।పాలితరంగ భూ। పాలుడౌబొబ్బిలి। శ్రీలలనాధిపు। చిన్నిమరదిని విడచి॥ యేల॥ చనుమొనలంటనా। చక్కనిదొరకౌగి। టనుజికిరియుండక। ఘనమగులజ్జన్। పనిగిచేవిడిపించి। కొనివచ్చియిచ్చుట। ననవిల్తుబాణానల। మునకోర్వలేనైతి- నేల - కమలలో దనబిగికౌగలిచ్చి నన్ను- సుమబాణుకేళిలోజొక్కించు మనినా- తమిదీరగను నేనా- తనియధరసుధార- సముగ్రోలి వేడ్కహతా- పముదీర్చుకొనైతి- నేల - భామరోరంమని- పాణితలముబట్టి- కోమలసుమశయ్య- కును చేరదియ్య-కామసుందరుడైన- నామనోహరుతోడ- వేమారు నెనయక-వెంగలినైతి

ని॥ యేలా మోసబోతి॥*

సంధి॥ ఇట్లు విరహాతురయైయున్న సుభద్రంజూచి రుక్మిణీదేవి సత్యభామ మొదలగు భద్రేభగమన లేమనుచున్నారు.

గౌళీపంతు, ఆది.

౧. మచ్చికగా నిన్నాళ్లవలెను నీవు- మాటాడవదేమీ- వేగమే మచ్చకంటి నిన్నేవరేమనిరో మాతో తెల్పగదే-*

౨. చెలియా బంగరు జిగిగలనీమెయి పులకరించెనేమీ। మదిలో- దలచుకొనినదేమో విశదంబుగ దాచక దెల్పగదే. *

౩. కలికీయున్నా- ళ్లలమును చెంగట- చెలగి సేవజేసి- యిపుడు- కలువకంటి తొంగికనుంగొనవది- యిలనపకీర్తిగదే.*

౪. ఎవ్వనినైనవెూ- హించితివో సీ- వెలుగ బలుకగదవే చకోరగ- పుష్పబోణిరో హంసలకాటలు- ఫూని నేర్పవేమీ*

౫. రంగరాయ విభు రక్షకుడగు శ్రీ రమణుని చెలియలవై। యుండి యంగనరో యిటు చింతలగుంమట- లయ్యోయిది యేమే.*

సంధి॥ ఇట్లు రుక్మిణీ దేవి మొదలగు పద్మవదనలు సుభద్రను పరిహాసంబులు సల్పుచుండ- కోకిలరుతంబులకును- మెల్లన వీచుమలయమారుతంబులకును- నెలగాచు వెన్నెలవేడిమికిని కిలకిలమని పలికెడు చిలుకలనుడికికి కలిమిపడతి కొడుకేయు బాణంబులవడికిని- మదాళిహాళాహాళికి నులికిపడి- మిగులవిరహంబునొందుచుండ గొందరించుముఖులించుముఖుల నిందించుక్రమంబెట్టిదనిన.*

చెలికత్తెలు॥ సీ॥ వడిమందపవన యీాపడచుప్పై బడు చును- బాధింతువేలనిన్ బాముగరువ- నేలపూబాణంబులిం తిపైయ్యేసెదు పంచాస్త్రనీవిల్లు- బట్టివిరువ- నేలకోయనిగూ తుమెలనాగదుఃఖింప- కోకిలంబాసిన్ను కాకిదన్న- నెలమేల కన్నెవెన్నెలకాకనోండింతు- వలదయ్యామలుసీదుకళలుగ్రమిం గ- చెవిములికియయ్యేసీపలుక- చెలికిచిలుక- చానసోంప్కునిను చెరలోనుబెట్ట- మధుపఝంకృతి వజానుము మగువయెదుట- చంపకారణ్యమునకు నిన్ సాగనంప- *

సంధి—ఇట్లు చంద్రాదులదూరుచు విరహార్తయగు సు భద్రనిందుముఖులెల్ల గూడుచు- చందనంబలది పన్నీరుజిలికి- విరిపాన్పుననుంచి- శిశిరోపచార విధులాచరించుచుండ- కొం దరైన సుందరులవలననే తద్వృత్తాంతం బెఱింగి యవ్వేడ దేవకీదేవి వచ్చువమార్గంబెటువలెను.*

యమునా, కళ్యాణి, ఆది.

వచ్చెను దేవకీవనజాక్షి యప్పుడు- వచ్చెను- హెచ్చుగా భూషణములనింపుగాదాలిచి- వచ్చెను- చెలులువెనువెంటద నుజేరిఫరాకని- చెలగిహెచ్చరించగా చీనాంబరములు గట్టి వచ్చెను- సరస వేంకటశ్వేతాచలపతిరంగవిభుని- కరుణిం చు శ్రీబొబ్బిలీ- హరిగన్నతల్లి వేడుక-.*

సంధి—ఇట్లు వచ్చిన దేవకీదేవింగాంచి రుక్మిణీసత్యభా మలు మొదలగువారేమనుచున్నారు- *

కందార్ధము.

అత్తుచు నిన్నాళ్లలముని సత్తముసకు సేవజేసి సదన
మునను దా- మెత్తని విరిపాన్పునబడె నత్తరుణీమణి సుభద్రి
యత్తరొవినువరా- యిదేకూతు నిత్తరిగనువరా- బొత్తిగా ని
ద్దురబోదు కొప్పెడసు- చిత్తమొకరీతి చెలికి లేదేమంచు-
మత్తరో.*

సంధి—ఇట్లు దేవకీదేవితో రుక్మిణీదేవీ మొదలగువారు
సుభద్రా వృత్తాంబుజెప్పి చనిరి తదనంతరంబున నా దేవకీదే
వికడకు శ్రీకృష్ణుండువచ్చి యేమనుచున్నాడు.*

కృ—ఓతల్లి * దేవకీ—ఏమిరాకుమారా-*

—*(కృ—ద్విపద.)*—

వినుము వేడుకమీర విశదంబుగాను- మనసుభద్రిసమం
చినుగడు కిరీటి- ముని వేషమూనుచు ముదితకై పుష్ప వనిలో
ముదంబున వసియించియుండె- మారోధనునకు సీతొయ్యాలిని
య్యా- నార్యుడౌబలభద్రుడభిలా[illegible]ె- గానక్రీడికొసం
గగా బలుంవొల్ల- దేనా[illegible] పరిణయం
బొనరింప వలెనతండేను- వరగిరీశమహోత్సవంబుజూడం
గ- నరుగుట జూచి మీరపుడసేయుండు- పరిణయము చ సుభ
ద్రార్జునులకు *

సంధి—ఇటులుపలికి- శ్రీకృష్ణుండు బలరాముండేవోచ్యా-
ని శివమహోత్సవంబునకింబోయె- తదనంతరంబ- రుక్మిణీ
సత్యభామాద్యనేక పుణ్యాంగనాపలసితయును -మౌక్తికరం
గవల్లికావిరచితయును సముదపవలయ హల్లకకల్హార [illegible]

రారవిందతోరణ బృందవిరాజమానకాయ మానాచ్ఛాదితో పరిభాగయును- నీలారుణసితపీతహరిద్వర్ణమయకాచఘటీ కలితలలిత ప్రదీపనిర్మలకాంతి వెల్లితదశదిగ్భాగయును- నారదశాండిల్యవసిష్ఠవామదేవజాబాలికశ్యపాత్రేయచ్యవనమతంగకణ్వగాలవగార్గేయ భృగుభరద్వాజవ్యాస పరాశర శ్రీశుకముఖమునినికరకర విసరసంసజ్యమాన పరిణయ పరికరామోదాపాదికయగు వివాహవేదికయందు, మంగళస్నానవిధులందీర్చి, సాలంకృతులైయున్న సుభద్రార్జునులందోడి తెచ్చి। కనకాసనంబులంగూర్చుండబెట్టి। వారకామినీజనంబులాడ। భేరీకాహళమృదంగ శంఖపటహఢక్కా మడ్డుడిండిమాద్యనేక వాద్యరవంబులు భూనభోంతరంబులునిండ। నానాదేశాగత భూదేవస్తోమ స్వస్తివాక్యంబులు చెలంగ। నప్పుడు వసుదేవుండు తనధర్మపత్నియగు దేవకీదేవి। తనకరంబుల బంగరుపూర్ణకుంభంబుననున్న జలంబులువోయన ర్జునుని పదంబులుపసిడి పళ్లెరంబున నిడికడిగి సాలంకార యుభద్రగుణో దారయునగు సుభద్రనతనికి ధారగాదార వోసెనాసమయంబునకొందఱు పుణ్యాంగనలుమంగళార్థంబుగా నారతిపాటలంబాడి క్రమంబెట్టిదనినా- *

బిలహరీ రాగము, ఆది.

మంగళమనియారతు లెత్తరె రంగుగ బంగరుసామికినిౕరంగదంతరంగునకు। మంగళాంగులార మీరంగజునిగన్నహరికి। మంగ॥ కంధరసుందరాంగునకు। కరధృతరథాంగునకు। నందిత

సారంగునకు। మందరాద్రిధీరునకు। మానిచిత్తచోరునకు॥ మం॥ కంజదళనేత్రునకు। ఖలలతాలవిత్రునకు। రంజితాఖిలమిత్రునకు। కంజభవనుతునకు। కళ్యాణచరితునకు॥ మంగ॥ సామగానలోలునకు। సన్మునిరకపోలునకు। భీమదనుజవిఫాలునకు। క్షేమషీవిహారునకు। సేవకమందారునకు॥మంగ॥ గోకులవిహారునకు గోపీజనజారునకు। లోకభరణవిచారునకు। శ్రీకాంతామణీసునకు। విస్మయపత్రశాయునకు॥మంగ॥ రంగరాయవరానసాబ్జ।భృంగునకు। ఖగతురంగునకు। మంగళగుణోత్తుంగునకు। సంగీతాభిలాషునకు। సరససల్లాపభాషునకు॥ మంగ॥*

సంధి—తదనంతరంబ నాగవల్లీ మహోత్సవదివసంబున కొందరు సుందరులు కొట్నములు దంచుకొనుచుంబెట్టినదరువు.

సువ్విపాట

౧. సువ్విగోపాలబాల। సువ్విహేమవర్ణచేల। సువ్విరంగరాయపాల। సువ్విసువ్వాలలే.*

౨. ఇంతిరావె మరునిపూ। బంతిరావె హేమరుచిర। కాంతిరావె రత్నాల। దొంతిరావె.*

౩. కలికిరావె మరునియలరు। ములికిరావె బంగారు। గిలకరావె। చిలుకల కొలికిరావె.*

౪. చిలుకరావె కప్పురంపు। పలుకరావె వజ్రంపు। తళుకరావె సుందరీ। తిలకరావె.*

౫. రామరావె వదనవిజిత। సోమరావె తారుణ్య।సీమరావె యొయ్యారి। భామరావె.*

౬. చానరావె పన్నీటి। సోనరావె హాసవిజిత। సూనరావె

పికసమాన। గానరావె.*

౭. కన్నెరావె కన్నెపొన్న। గున్నరావె యన్నులమిన్న
రావె సుగుణ। సంపన్నరావె.*

౮. బాలరావె పూలవిల్తు। కోలరావెయర్ధచంద్ర। ఫాల
రావె నీలదినుర। జాలరావె.*

౯. ఈరీతినందరును పేరపేరబిలచుకొనుచు। సారసాక్షు
లొకచోట। జేరినిలచుచు *

౧౦. బంగారుతీగియలును బవిరణీలుకార్తికలును। రంగు
మీరినట్టిమంచి। రత్నరాసులు.*

౧౧, మొదలుగాగలుగునట్టి।ముదమొసంగుధాన్యములను
పదిలంబుగ రోటబోసి। పాటబాడుచు.*

౧౨. కనకరత్నకంకణములు ఘల్లుఘల్లుఘల్లుమనగ। ఘన
కుచాద్రిభరముచేత కౌనులాడగ.*

౧౩. కులుకు పయ్యెదలుజార। కుటిలకుంతలములు గదల।
చెలిగి చెలులు పెళ్లికొల్ల। ములను దంపిరి.*

సంధి—పిమ్మటనంతరంబున దేవకీదేవి మొదలగువారు
సుభద్రనర్జునున కొప్పగించి యతనితో నేమనుచున్నారు.*

భైరవి రాగము, ఏకతాళము.

౧. బాలికామణినిచ్చితిమి పార్థివోత్తమా।యీ।బాల
మిగులగోలనీదె భారమువినుమా॥ బాలికామణి॥ ఎండెరుంగ
దు కిరీటి। యీతలోదరి। నీ। యండజేరియుండుగాననాదరిం
చుమా॥ బాలికామణి॥ ఎన్నడైననీమమాట। కెపరుబల్క డు।

చిన్ని। కన్నె నేరమున్న సైచికరుణజూడ మా॥ బాలికామణి॥ కోమలియు సుశీలనీల। కుటిలకుంతల। యీ। భామనీకుతగినభామ। పాండునందనా ॥ బాలికామణి ॥ రంగరాయ విభునేలు శ్రీ। రమణునను మతిన్। సా। రంగలోచనను నీకొసంగి నారము॥ బాలికామణి॥*

సంధి—అని యిటులనకుటిలాలకనునకిరీటి కొప్పగించియత్తవారింటికి బంపునపుడు చిన్నబోయియున్నతన చిన్నికూతుంగని దేవకీదేవి యేమనుచున్నది.*

ఆనందభైరవి రాగము, ఆది.

చిన్నబోయియుండనేలనే। నీవునామాట। లన్నియువినుచాలు చాలునే। పన్నగరేచర్లగోత్రభవుడగుశ్రీరంగవిభుని క్రిన్నన నేలెడు బొబ్బిలి। వెన్నునిమరదికినీకును। కన్నెరో జోడుగనున్నది॥ చిన్నబోయి॥ కన్నులనీరొలుకనేలనే। యోతల్లినీవిటు। లున్న నిముసమైన తాళనే। మన్ననగను నీమ బావమఱదులు చూచెదరుగాని। యెన్నడైన నొకమాటన। రన్నరు పెండిలియాడుట। కన్నెరోనీవున్నెముగదె॥ చిన్నబోయి ॥ ఒకరికొకరు మీరుమీలోన। వరియించలేదె। వికచాంబుజపత్రలోచనా। సకల విభవములపదనిసి। సకియ నీనాయకునిగలసి। యొకమారిటమమ్ముజూడ। వికచరవినిందితమధుకర। నికరారాగలవువేగ॥ చిన్నబోయి॥*

సంధి—ఇట్లుబుజ్జగించి పంపిననమ్మించుబోణిని రథంబుననిడికదలితనపురంబునకుంబోవుమార్గంబున పోలికాపరులగుయదువీరు లజ్జునునకడ్డపడు క్రమంబెట్టిదనిన. *

బేగడ, రాగము, ఆది.

వెడలిరి యదుయూథపుల్ వడివడిననికి॥ వెడలిరి॥ తడయక సర్వాయుధ। ధరులయి యొకరొకరొప్పడి॥ వెడలిరి॥ పుడమియెల్లగడ। గడయననడుగులు। నిడుచును చిడిముడి। పడుచునపుడు కవ్వడివడి నెత్తురు। వెడలబోడుతుమని। నుడువుచుసందడి। పడుచును బడిబడి॥ వెడలిరి॥ చతురతజూపుచు। యతినినుచును ద్వార। వతికరుదెంచియదు। సుతనుకుంతీసతి।సుతుడుగొనుచుజనె। పతియగు శౌరే। వతి మగడెటిగిన। క్షితిపునలనుదాబ్రతుకనిచ్చునెయని॥ వెడలిరి॥ సంగరముననయ్యంగనదెచ్చితిమేని। రంగాబాయన్నృప। పుంగవు కరుణింం। చంగబొబ్బలిని జె। లంగమునున్ననార। ధాంగియన్నకరు। ణంగనుగొనునని॥ వెడలిరి॥*

సంధి—ఇట్లు వెడలిన భటులకోలాహలధ్వని వినిసుభద్ర తనప్రియునింగనియేమనుచున్నది. *

చ॥ ఇటులగునన్న సంగతి నొకింతయుగానక కృష్ణుతో మహా। నటునిమహోత్సవంబుగని నైజపురంబున కేగుదెంచియం। తటనిటులౌట వీనులకు తట్టిననా బలరామ ఫల్గుని। చ్చటికరుదెంచుటల్లభట సంఘునినాదముదెల్పుచుండెడిన్॥*

మాట॥ ముకుందుండు సేయుకపటంబుగన లేకయ మందానందంబున నిందుధరుని గనంబోయి పిమ్మట నిజమందిరంబుప్రవేశించి కొందరివలననే తద్వృంతాంతంబంతయు విని హాలినీతోనని సేయ వచ్చుచున్నాడుగాబోలు భటులకోలాహలధ్వనులు వినబడుచున్నవి ప్రాణనాథా.*

అ॥మా॥ అటులైన నీభావంబేమి ప్రాణనాయికీ ॥*

—*కందార్థము.*—

ఓనాథరథముగడపుట। నానాశరసంప్రయోగనైపుణి యుకృపా। దీనమానసుఁడగుచును। మానక నాయన్న దెలిపె మారశుభాంగా। యతిజవసత్వ। సుహితతురంగా॥ ధీరత్వము నమావ। దనమున్న నరకాసు। రారాతగెల్చెనో। వీరాగ్రేసరవినుము। మారశుభాంగా ॥*

మాట॥ విలువిద్యయు రథము గడుపుటయు మాయన్నయైన వెన్నుండు దెల్పె। కన్నులీ చెన్నున సమరంబొనర్ప గూడు నాయని నీమనంబున నెన్నకుము। మున్ను మావదినయగు సత్యభామ। నరకాసురునోడబుచ్చె గాన। జెచ్చెరథను వొసంగుము లేకున్న సారథ్యంబునకు సెలవొసంగుము ప్రాణనాథా॥ *

అర్జునుడు, కందార్థము.

అలివేణిరో నన్నెవనిగ। దలచితివో నీవు బూన దగినంత యములే। దల యుక వైరులశిరముల। ఫలములక్రియ దుల్తునిపుడు వనితరో వినుమా॥ త్వరయిక నేలక్షణ మోర్చి కనుమా॥ పసిబూనినీ వేడుఁ।వలదనగా నేల। కొనుమీ పగ్గములను వొగలెనుఁ ము।*

సంధి॥ అనుచు కుంతీతనయుండు తన చేతనున్న హరులపగ్గముల నగ్గజగామిని చేతికిచ్చి తాను యుద్ధసన్నద్ధుండై యుండ నుత్తరిపృథుశ్రీపుండాదిగాగల దండనాథులు వచ్చి యాఖండలాత్మజునిం గాంచి యేమనుచున్నారు *

యోధులు మత్తకోకిల॥

పడబోయినబోవనిత్తుమె- యెందుబోయెదు నిల్వువఁరా చే
డె దొంగతనంబునంగొన- జెల్లునే యిదివిన్నవఁరా రేడు సీరిని
నున్ హతుంబ చరించుక్రీడినటంన్నబో- నీడుకోడెతనంబు జూ
పక నేడు కాంతనుడించిపో॥*

—*అర్జునుడు మత్తకోకిల-*—

చాలమీరిటులాడ నేలను శౌర్యమేలను చాలుమీ- తాలకే
తనుడైన తాకినతా కెదన్ చెలినియ్యనో- పోవ్రిలి కాపరులా
ర వేగమెపొండు చావకనిల్లకా- శూలిముఖ్యులకైన నన్నని జూ
డశక్యమెధీరతన్।*

—*యోధులు మత్తకోకిల*—

సామజంబులు ఘోటకంబులు సర్వముప హరివానుబో.
రాము చెల్లెలిగొంచుచు నేగగరాదు మాయలుబన్నుచున్।
భీమువిక్రముడాతడంచును భీతిలేకిటుచేసితా భూమినిట్లతి
సాహసంబునబోటి నెవ్వడు దొంగలెన్॥*

—*సంధి సీసపద్యము.*—

అనుచునయ్యాధపులందరు పైబడి। శరపరంపరలను గురి
యుచుండ। చాపంబు ధరియించి సజ్యంబుజేయుచు శంఖం
బుపూరించి సభ్రమించి। శరలాఘవముజూప చరణంబులా
డక కరముల శస్త్రముల్ ధరణివైచి॥ మొక్కమారందరు
నక్కరీటికి మ్రొక్క। ద్వారకాపురికి వేజేరనరిగి। రంతభోరు
నసకలవాద్యములు మ్రోయ। ధర్మరాజాది నిజసహోదరులెల్ల రొక్క। నంగకుంతియు మోదమందంగదనదు। పురిప్ర
వేశించె క్రీడితా తరుణిగూడి॥*

సంధి॥ ఇట్లుపురందర నందనుండు నిజసుందరింగూడి ప

రంబుఁ బ్రవేశించినపిమ్మట నంతనకూడ ద్వారకాపట్టణంబున బలరాముండు త్రిపురాంతకోత్సవంబు జూచివచ్చిదండ నాగు లవలన నాఖండలాత్మజుండు తనచెలియలగు సుభద్రనుగొం పోవుటెరింగి రోషారుణితలోచనుండై తనపరివారముంజూచి యకమలలోచనాగ్రజుండేమనుచున్నాడు॥*

శ్రీరాగము, చాపు తాళము.

మీరెల్ల విన్నారుగా। సౌనా। సీరినేడొనరించు కార్యము కోరి వైరము దెచ్చుకొనెనిది॥ మీరెల్ల॥ యతిననుచును వేష మూని। తాను మతిలోనెంతయు భీతిమాని। యతివమాయను మతివరించక। యమబలంబుల దరిమికొనుచును। కుతుకమున జేకొనుచు జనెనట। కుంతికొమరుడు క్రూరుడనుచును॥మీరె॥ పురిమేము లేకుండజూచి। వాడు। తరుణికై తలిగాచిగాచి। యరమరలు మానుచునుగొనిచనె। నర్జునుండట మర్జనుడ గా। కిరవుగను ధరజనులు మెత్తురె। యిదియతీరాపీరమాళికి॥ మీరెల్ల॥ అంగనవంచనజేసి। కోపి। హలధరుడను మాటవాసి। పొంగుచునుగొని చనియె నాతడు। పోగలండెటుజూచెడి శ్రీ। రంగరాడ్విభు నేలుబొబ్బిలి। రమణు నెచ్చెలియైన విడనిక॥మీ*

సంధి॥ ఇట్లు కోపోద్దీపిత మానసుండై పలుకుచున్న యన్నంగని వెన్నుండు వినయంబున నేమనుచున్నాడు॥ *

కమాచు రాగము, చాపు.

హలినీమది నీచలమేటికినీ। యిలనెవ్వరు నీకెదు రెయ్యమా

త్త్రంస॥ హాలి॥ జంజారికులనాథ చంద్రుడౌ నరుని। గోడల
నైరణదగు కలహంబుగూడదు॥హాలి॥మేనత్తకొమరుడు మీనా
క్షి సుభద్ర। మానసమునకిష్టు। డైనటులవింటిని॥ హాలి॥మును
పాయంత్రమత్స్య। మును గొట్టి యాద్రౌప। దినిగొనె పరులె
ల్ల। దశలకుబారంగ॥ హాలి॥ సామాన్యుడె ద్రోణా। చార్యునిశి
ష్యుండామహేశుండైన। ననినతని కోర్చునే॥ హాలి॥ శ్రీమద్రం
గారాయ భూమీంద్రునేలుచు। ప్రేమబొబ్బిలినున్న నామర
ది గుణనిధి॥ హాలి॥*

కృ॥ మాట ॥ మున్నేనామనమున సంకోచముదోచి కన్నె
ను నేనకను పుటదగదని యుంటినైన నిప్పుడేమిమిగిలేమన మే
నత్తకుమారుండును పాండవోత్తముండును మహాబల సంప
న్నుండును సుందరుండును సరసుండునగు నీయర్జుననికన్న
మన సుభద్రకుమంచి వరుండెవ్వడివ్వసుంధరలోగాననా మ
నవిని విని కోపంబుమాని శాంత విగ్రహుండవు గమ్ముబలభ
ద్రా యదుకుల పట్టభద్రా॥*

బల॥నీయభీష్ట ప్రకారమేయొనరింపుచున్నానుకనకాంబరా*

సంధి॥ తదనంతరంబ యనేక పరివారసమేతులై బల
రామ కృష్ణు లింద్ర ప్రస్థపట్టణంబునకు బయలుదేరు క్రమం
బెట్టిదనిన-* —(*)—

సావేరీ రాగము, ఆది.

వేగవెడలిరి జోడుగ। నింద్రప్రస్థమునకు॥ వేగ॥ రాగమొ
ప్పరంగరాయ భూమీ। రమణు నేలు శ్రీ। రమణుడు బలుడును॥
వేగ॥ కరుల్ మహారథ। హరుల్ సబలపద। చరుల్ పురోహి

త। వరుల్ తల్లులుకొ। మరుల్ తంత్రులను - చురుల్ పరిచర
ణ। కరుల్ ఛత్రచామర। ధరులు చరులు వెంట। వచ్చుచుండ
నొంట। వరమకుటాంగద సురుచిరకౌస్తుభ। కరకంకణాదిఘ
నభూషలనిడి॥ వేగ॥ మురాసురదమన - వరానుపమగుణ - న
రాభీష్టదధృత - ధరాధరదరకం - ధరాసురార్చిత - ధరాసు
రప్రియ - పరాత్పరాసుం - దరా మేరుధీర - దవళకీర్తి - సారా-
పరాకుస్వామి హెచ్చరికయనుచు వేత్ర - ధరులునుడువ బిర
బిరరధమెక్కుచు॥ వేగ॥ హరీమధురవాగ్ఝరీ శకటహరసరీశ
భవాబ్ధితరీ సురక్షిత కరీరవరాసుందరీ రమణకిన్నరీగానయో
గ్యనమ్రదోష భోగ్య। పరమపురుష మాతరమె మిముబొగడ
వరదాయనుచును వందిజనులురా॥ వేగవెడలిరి॥*

సంధి॥ ఇట్లుబయిలుదేరి యనేక దేశంబులు గడచితత్త
ద్దేశాధీశ్వరులగు మహారాజులొసంగు కానుకలం గొనుచు
వారల మన్నింపుచు కొన్నిదినంబుల కింద్రపస్థపట్టణంబునకు
సమీపంబుగనున్న పురోపవనంబు నడిగి శ్రీకృష్ణుండన్నతో
సముచితసల్లాపంబులాడుచుండనే తద్వృత్తాంతంబంతయు
నవ్వనపాలకులవలన విని ధర్మజుండు సోదరయుక్తంబుగ నె
దురొనుమార్గంబెటువలెను॥*

ధన్యాసి రాగము, ఆది

బిరబిర వెడలెయు ధిష్టిరు డప్పుడు। సురనాధుడనంగ।కరుణ
ణరాపురం।గారాయమహి।పరునేలుహరికిబల। భద్రనికెదు
రుగ॥ బిరబిర॥ సచివపురోహితనిచయముసామం। తచయబు

ద్యోగిచరులుగొల్వఁగ। విచలద్ఘంటా పరివేణీభూషిత। ఖచర దంతినిభ। గజవర మెక్కిచు॥ బిర॥ ఉరువాద్యవిశే। పరవంబు లిలాం। బరాంతరంబులు చొరబారినిండ। కరిరథపటుభట। తురగగతిరజము। తరణిమండలమం। తయునుగప్పగా॥ బిరబి॥ అలభీమనరన। కులసహదేవులు। నలుగురనేకభ। టులుబలసి కొలువ। చలితకింకిణీ। కలితములౌరథ। ముల నెక్కిచునతి। మోదముతోరా॥ బిరబిర॥ కనకోజ్వలభూష। ణములుపట్టవ। సన ములుకదళీ। పనసాదిఫలము। లనుజలకృష్ణులకును కానుకలుగా గొనుచును తనమనమున ముదముచెనగ॥ బిరబిర॥*

సంధి॥ ఇట్లెదురొక్కని బలరామకృష్ణుల నపరిమితానం దంబున కౌగిట గుర్చియొత్తిభద్రి దంతావళంబున నెక్కిం చికొనియుత్సవసహితంబుగా నిజమందిరంబునకు దోడ్కొని చని। రామకృష్ణుల నవరత్నస్థగితకనకసింహాసనంబుల నుండ విన్నవించితానొక సింహాసనంబుననుప విష్ణుండైయుధిష్టిరుం డు శ్రీకృష్ణాగ్రజుంగని యేమనుచున్నాడు.

తే॥ గీ॥ ధ॥ చనువునను బలిమితోడుతవనిత గొనుచు। వచ్చిపెండిలియాటకు హెచ్చుగాస్వ। తంత్రత నొసంగితిరి మాకు ధరణిలోన। నిట్టియనుకూలబంధువు లెందుగలరు॥*

ధర్మ॥ వ్రాట॥ బలిమిని చెలిగొనుచువచ్చి పెండిలియాటకు స్వతంత్రతనొసంగిన భవాదృశబంధువులీవసుంధర నెందైన గలరా॥బలరావ్రా॥ధర్మ॥ఓరౌహిణేయా॥ ఏమికాం తేయా॥*

తే॥ గీ॥ పరమపదనాథుడగురమా పతియయీాము। రాం తనుడు శేషుడవునీవె చింత సేయ। నిట్టిమీతోడబంధుత్వమెస్ర గనూకు। నేమిపుణ్యంబుజేసితిమో మహాత్మ॥*

సంధి॥ ఇట్లు ధర్మజుండు శ్రీరామ కృష్ణులతో సముచి

త స్సల్లాపంబులాడుచుండ నంతయంతఃపురంబున సుభద్రను కేళికాగృహంబునకుం బంపనుద్యోగించికొందరు ప్రౌఢాం గనలాముగ్ధాంగనంగనుంగొని యేమనుచున్నారు-*

సీ॥ ప్రౌఢలు॥ మోముమోమునజేర్చి ముద్దిడ గమకింప వదన మోరగను ద్రిప్పెదవుసుమ్ము। ఘనమోహముననిన్ను కౌ గలింపదలంప సిగ్గునచెయి విదల్చెదవుసుమ్మ। చక్కనినీ గబ్బి చనుమొనలంటరా చేవోయితోడ మూసెదవుసుమ్మ। వినగో రునీపలుక్క వినగోరునప్పుడు బెదరుచు బల్కకుండెదవు సుమ్మ। చతురతరగతు లొప్పగ క్షితితలమున। గేస్తులకునొప్పు సుమబాణు కేళిలోన। మనసు రంజింపజేయుము మగనిగూడి। లలితరుచి సీమాసకలబాలాలలామ॥*

సంధి॥ ద్విపద॥ అనుచు ప్రౌఢాంగనలా సుభద్రికను। ఘనముగా బుద్దులు గరపిపన్నీట। జలకంబులాడించి చక్కని వైరెక। గులుకుగుబ్బల నంటికొనదొడగించి। నిరుపమాద్భుత ర మణీయభూషలను- వరమాల్య సౌవర్ణవస్త్రగంధములు।కోరు గా దాల్పించి తిలకంబుదిద్ది। బారులుగట్టుచు పడతులాచెలి ని। చక్కనిమేడపై చతురంగములును। పెక్కుచిత్రముల నిం పెక్కుగోడలును। వాచీల్ తివాచీలు వాలుకుర్చీలక్క। వాచీ లు బొమ్మలు పన్నీరు బుడ్లు। నిల్వుటద్దంబులు నెమ్మిపీవనలు। చె ల్వుమీరిన యట్టిజిల్గుపెట్టియలు। పాందాన్ కలందాను ప టుమృదంగములు। చందువాపెట్టియల్ఛాదినీ ల్పేష్లు। తంబు రల్వీణె యత్తపీపిల్లుల్ చామ। రంబులు లష్టల్ రాజిలుకీ లు। బొమ్మలు బరిణలు పూలబంతులును। ఘుమ్మనివాసించు క ర్పూరదీప। ములునత్తరవు బుడ్లు మొదలయినవస్తు। వులనొప్పు

చును నేత్రపూర్ణోత్సవకర। మగునొక కేళీ గృహంబునందుం చి। పగడంపు నికరంపు పట్టెయల్మి మిగుల। తళతళను నెడు దంతపుకోళ్ల వెలయు। బలుకెంపు వర్ణంపుపట్టుపట్టెయును। దిలుకలదు వ్వాల్వ చేమించుపరపు। వలపు చెంగల్వపూ పాన్పు పైనం ట। బరచుట మిక్కిలి వాసనగాంచు। సురుచిర చేలంబు సొం పైనదిండ్లు। తెలివన్నెగలదోమ తెరయుబంగారు। పలకలది మ్మల బాగుగానొప్పు। పట్టెమంచంబున బరగు దేవేంద్రు। ప ట్టి చెంగటనా సుభద్రను జేర్చి। కడువేడ్కనతని కా...నే నాను। మడపులనిప్పించి సుందిగంధంబు। నొ...యుంచి యూహించి యొంచి। పడతులందరునువి ప...లన। స్తు తిలయ రాగముల్సొంపుమీరంగ। నతివేడ్క శోభనమని పా డి రపుడు॥*

—(*)—

రేగుప్తి రాగము, ఆది.

శోభనమే శోభనమే శుభశోభనశోభనమే। శోభనమురం గేంద్రుబోధ్రచు పద్మ। నాభునిసోదరికినిధ। నంజయునకు॥శోభ నమే॥ చోరాపహృత ధేనువై వచ్చుభూసురు। వేరినొందార్చు చు శీఘ్రగతిన్।చోరులగొట్టిద్విజునకు గో...। ...కి వానివెలది సుభద్రకు॥శోభ॥ గంగలో...దయు లూది। ప్రాంగణమునను వెసంగొనిపోయి। సంగమమునగో ర। సతిగూడియపుడేసు। తుంగనినకుంతీసుతునకు సుభద్రకు॥శో భ॥ సురలబ్బురము జెంది। చూడయంత్రముత్స్య। మ్మురనిముసలో నధరగూల్చి। ధరణీశుడౌ ద్రుపదు। వరతనుజనుగొనిన। నరునకు సుభద్రాతరుణీ శిరోమణికి। శోభ॥ శ్రీరంగాదిదివ్య। క్షేత్రము

లనుజూచి। కోరిచిత్రాంగద గూడుచునా। నారియంవొకసన్యాసి
మారుదేనిగనినట్టి। స్వారాట్సుతునకు సుభద్రావధూటికి॥శోభ॥
పురమునుదిరిగి మాయ జడదారివైమహాలి। సడిలేనిసమయమునప్పుడు
రాగనే। మడలినిరథమును నిడుకొనిదెచ్చుక। వ్వాడికతనకైకొన్న
సడలిసుభద్రకు॥శోభనమే॥

సంధి॥ ఇట్లుపాటలుపాడుచు పాటలాధరులు కవాటంబులుమూసి [illegible] యుండా రాత్రి [illegible] సుఖించి యటుపైనే దినదినంబును [illegible] సకలవైభవంబులను దనియుచు కొన్నిదినంబులకు [illegible] ధర్మరాజాదులు [illegible] సమస్త [illegible] సుఖంబుగనుండె పుండరీకాక్షుండు [illegible] నిజనివాసంబగు ద్వారకాపురంబున సుఖంబున వెలయుచుండెను॥

గ్రంథాంతం ద్విపద.

శ్రీరుక్మిణీశుడా శ్రీకృష్ణుపేర। నారాయణునకు [illegible] నళినాక్షుపేర। కమలనాభునిపేర ఘనదేహుపేర। కమల [illegible] నగణావంద్యుపేర। నగజనుతునిపేర నరహరిపేర॥పతితపావను పేర పరమాత్మపేర। శ్రీరావుకులవార్థి [illegible] శ్రీరంగరాయ [illegible] సర్వశుభంబులు [illegible] సర్వజ్ఞుడైన శ్రీజగదీశుపేర॥ కరివరదునిపేర కరుణాబ్ధిపేర విరచించినట్టి యీవిజయవిలాస। నాటకంబును [illegible] మేటిదియంజూచి [illegible] గుణులపేరిదను। [illegible]

ద్రిచి ప్రముండు। పరమతారక మంత్రోపదేశకులు [illegible] సింహా
ద్రిదృష్టాచార్యసుతుండు నానయగారి [illegible] సాంబవశాస్త్రులు। కృ
ష్ణదేశమందు కేవలాంధ్రకవిత్వ [illegible] శ్రీవైష్ణవ [illegible]
పరబో [illegible] వాసు [illegible] నన్నుద్ధరన వేంకటరామానుజాచార్య
[illegible] యట్టి యీ నాటకంబు- ధారుణీనాథ [illegible]
నాటకంబుగను వెలయును గావుతదని విన్నవించిలకు- [illegible]
[illegible] లింగమగాత॥*॥ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్లో॥ మంగళం [illegible] మహాత్మనే॥
శ్రీరుక్మిణీసనాథాయ శ్రీగోపాలాయ మంగళం॥
[illegible] వర్తి [illegible]
[illegible] పల్లబాయ గోపాలాయ మంగళం॥ మంగళం
రం రామేంద్రభక్తాభీష్టప్రదాయినే [illegible]
[illegible] శ్రీగోపాలాయ మంగళం॥*

విజయవిలాస నాటకము సంపూర్ణము॥*॥

—(* * * * * * * * * *)—

[illegible] రాయ [illegible] ముద్రాక్షరశాలయందు
[illegible] ముద్రింపబడెను [illegible]

సమాప్తము.